సంఖ్య ఎక్కువ చేయవలసియుంటుంది. మందులు కూడ తక్కువగా ఉన్నవి. నేను మంత్రిగారికి ప్రశ్న రూపకంగా పంపాను, ఇంకా జవాబు రాలేదు మందులు తక్కువగా ఇస్తున్నారు ఏ patient పోయినా మందులు లేవని చెప్పడం లేక చీటిప్రాసి ఇచ్చి నెల్లూరుకుపోయి ఇంజెక్షన్స్ తెచ్చుకోమని చెబుతున్నారు. కనుక ఈ విషయాలన్నీ ఆలోచించి, గూడూరు పెద్ద తాలూకా కాబట్టి, అక్కడ హాస్పిటల్‌ను అభివృద్ధిచేసి తగిన వసతులు కలుగజేయాలని మంత్రిగారిని పదే పదే ప్రార్థిస్తున్నాను.

ప్రైమరీ హెల్త్ సెంటర్సు సమితికి ఒకటి ఉన్నది దానికి సబ్-సెంటర్సు మూడు తెక్కనపెట్టియున్నారు. సబ్ సెంటరులో కేవలం ఒక్క auxihary nurse మాత్రం ఉంటుంది. మందులు ఉండవు. అప్పుడప్పుడు వారం వారం డాక్టరువచ్చిచూసి సలహా ఇస్తారని అనుకుంటారుగాని సక్రమంగారావడంలేదు. రూరల్ ఏరియాస్‌లో సక్రమంగా వైద్య సహాయం అందజేయుటకు ఒక హెల్త్ సెంటరు క్రింద అధనపుభం రి సబ్-సెంటర్సు అయినా పెట్టవలయునని కోరుతున్నాను. Block లో పదిమంది V.L Ws. ఉన్నప్పుడు ఆ గ్రామాలు 10 గ్రూపుచేసి ఒక్కొక్క గ్రూపుకు ఒక రూరల్ డిస్పెన్సనరీ ఓపెన్ చేయాలి.

నెల్లూరు జిల్లాలో సమితి ఎలెక్షన్సు నిలిచిపోయి—స్టే-ఆర్డర్సు ఉన్నందు వల్ల— సమితి ప్రెసిడెంట్సు లేకుండ సమితులు అమలులోలేనందున సకాలములో రూరల్ డిస్పెన్సరీస్‌కు ప్రపోజల్సు పంపడంలో ఆలస్యం అయినది. ఆ కారణం చేత ఇండియన్ మెడిసెన్ వారు ఆ ప్రపోజల్సు సకాలంలో రాలేదు కాబట్టి శాంక్షన్ చేయడానికి వీలులేదంటున్నారు. ఆలస్యమైనందుకు రావేమోనని భయం వెలిబుచ్చుతున్నారు. మా జిల్లానుంచి ప్రపోజల్సు ఎందుకుకాలేదో ఆ కారణం మంత్రిగారికి తెలుసు కాబట్టి టెక్నికల్ గ్రౌండ్సుమీద వాపసు చేయకుండా ఆ ప్రపోజల్సును శాంక్షన్‌చేసి పంపిస్తారని పదే పదే కోరుకుంటున్నాను.

హెడ్ క్వార్టర్స్ హాస్పటల్స్, ఎల్. ఎఫ్. హాస్పటల్స్ గవర్నమెంట్ టేకోవర్ చేసుకొనే విషయం చాలా కొరతగా ఉంది. మంత్రిగారి ఉపన్యాసంలో మూడు హాస్పటల్స్ మాత్రమే గవర్నమెంట్ తీసుకొన్నట్లుచెప్పారు. వెంకటగిరి లో ఎం. ఎల్. ఎఫ్. దవఖానా చిరకాలమునుండి యీ హాస్పటల్‌లో, మా సూళ్లూరుపేట్ నియోజకవర్గంలో ఉన్నటువంటి నాయుడుపేట హాస్పటల్‌ను గవర్నమెంట్ తీసుకోవాలని కోరుకొంటున్నాను నాయుడుపేట పెద్ద బిజినెస్ సెంటర్ 20 మైళ్ల జనాభా ఉన్న ప్రాంతం ఇది. ఇంతకుముందు సమితి హెడ్ క్వార్టర్స్‌గా ఉండినది. అక్కడి హాస్పటల్ బిల్డింగ్ లేక, బెడ్స్‌లేక చాలా అధ్వాన్నస్థితిలో ఉంది. ఈ సంవత్సరం దానిని ప్రభుత్వం తీసుకొంటుంతని ఆశ్చర్యం వ్యక్తంచేసాము. కాని మంత్రిగారు ఇచ్చిన మెమోరాండంలో అది కనుపించలేదు. ఈ నిర్ణయము రమైనా, మంత్రిగారు ఆలోచించి దానిని తప్పనిసరిగా గవర్నమెంట్‌లో కలుపుకొంటారని ఆశిస్తున్నాను.

నెల్లూరులో ఆయహాస్పటల్ ఉంది. మన రాష్ట్రంలో ఉన్న ఆయహాస్పటల్స్ అన్నిటిలో బెడ్స్ జాస్తి చేసినట్లు మంత్రిగారు చెప్పారు. కాని, మా నెల్లూరు ఆయహాస్పటల్‌లో 80 బెడ్స్ మాత్రమే పెంచినట్లు ఉన్నది అక్కడ పేషంట్స్‌ను చేర్చుకొనే విషయంలో అక్కడఉన్న సూపరింటెండెంట్ గారు ఒక పద్ధతిచెబుతున్నారు. కేవలం, ఒక నెల రెండు నెలలు ప్రిలిమనరీ స్టేజ్‌లో ఉన్న పేషంట్‌ను మాత్రమే చేర్చుకొంటామని ఒకటి రెండు సంవత్సరాల నుండి జబ్బు ఉన్నవారిని చేర్చుకోమని, వారిని చేర్చుకొంటే ఒకటి రెండు సంవత్సరాలు హాస్పటల్‌లో ఉంచి మెయిన్‌టెయిన్ చేయవలసి ఉంటుందికాబట్టి, బెడ్స్‌చాలవని, అందుచేత ఒకటి రెండు నెలలు జబ్బు ఉన్నవారిని మాత్రమే చేర్చుకొంటామని చెబుతున్నారు ఇది చాలా అన్యాయమని అనుకొంటున్నాను ఒకటి రెండు నెలలు ప్రిలిమినరీ స్టేజిలో ఉండేవారు ఏ డాక్టర్ దగ్గరకుపోయినా, ఏ.పి ఎ.ఎస్, ఎసినిక్స్‌పిల్స్, ఏ ఇంజక్షనో ఇచ్చినట్లయితే, వారు సక్రమంగా ఆహారం తీసుకొని రెస్ట్‌తీసుకొంటే బాగుఅవుతున్నారు. అటువంటివారిని కాదు ప్రభుత్వం పోషించవలసినది ఒకటి రెండు సంవత్సరాలనుండి బాధపడుతూ, ఏ దిక్కులేక ఉన్నవారిని ప్రభుత్వం హాస్పటల్‌లో ఎడ్మిట్‌చేసుకోకుండా, వారిని బయటనే ఉంచి, వారి బిడ్డలు భార్యలకు యీ వ్యాధి అంటుకొనేటట్లుచేస్తూ, వారిని ఎడ్మిట్ చేసుకోకుండా ఉండటం ఆక్రమం కాబట్టి, గవర్నమెంట్, డి.ఎం.ఎస్. తిరిగి ఆలోచించి, యీ పద్ధతిమార్చి ఎక్కువ వ్యాధిఉన్న రోగులనుకూడ హాస్పటల్‌లో చేర్చుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఫామిలీప్లానింగ్ విషయం-ఇది చాలా ఘోరంగాఉంది. పాపులేషన్ పెరుగుదలచూస్తే, ఇటీవల సుశీలనయ్యర్ చెప్పిన లెక్కలప్రకారం ఇది అట్టర్ ఫెయిల్యూర్ అయినది 10 సంవత్సరాల ఫలితం చూస్తే-ఇది సక్రమంగా జరగలేదని తేలిపోతుంది .4 పర్సెంట్ మాత్రమే బర్త్‌రేట్ తగ్గించుకోగలిగామని లెక్కలవల్ల తేలుతున్నది. ఏ మంత్రులు ఉన్నా, ఏ ప్రాజెక్టు కట్టినా, యీ ఆహారసమస్యను మనం తట్టుకోవాలంటే, యీ ఫామిలీ ప్లానింగ్ బర్త్‌కంట్రోలు తీసుకువస్తేతప్ప, లేకపోతేవేరే గత్యంతరం లేదు. ఇప్పుడు 10 వేల వేసక్టమిస్ చేశామని అంటున్నారు కాని ఇదంతా జరుగుతున్నది టౌన్స్‌లో, సిటీస్‌లో మాత్రమే. పల్లెలలోని గ్రామీణ ప్రజలకు బర్త్ కంట్రోలుఅంటే, ఫామిలీప్లానింగ్ అంటే ఏమిటో తెలుసునా ? ప్రభుత్వం ఏమేమి కార్యక్రమాలు ఇందు గురించి చేస్తున్నారో వారికి తెలుసునా? ఎందుకు బర్త్ కంట్రోలు చేసుకోవాలనేది వారికి తెలుసునా ? అని అడుగుతున్నాను. దేశం అపాయస్థితిలోఉంది ; కాబట్టి మనం ఇది చేసుకోవాలి అన్నది వారికి తెలియ లేదు. కాబట్టి ప్రభుత్వం ఫామిలీప్లానింగ్, బర్త్‌కంట్రోలు గురించి ఎక్కువ ప్రచారంచేసి, గ్రామీణ ప్రజలకు, సామాన్య ప్రజలకు వ్యాపించేటట్లు చేయక పోతే ఇది సక్రమంగా జరగదు ఫామిలీప్లానింగ్ విషయంలో కొంత డబ్బు ఇస్తున్నట్లు చెప్తున్నారు. కేవలం డబ్బు ఇచ్చినంతమాత్రాన వీరవారు [illegible]. అది చాలా మనసులలో నాటుకొనేటట్లు బాగా ప్రచారం చేయ [illegible] గ్రామాలలో విలేజ్ లెవెల్ వర్కర్స్‌కు, సమితి సిబ్బందికి స్పెషల్‌గా ట్రయినింగ్ ఇచ్చి, వారిని గ్రామాలకు పంపించి వారిచేత యీ పని చేయించటం

అవసరము లోకల్ ఏజన్సీస్ కూడ దీనికి పూనుకొని ఇది చేయకపోతే సక్రమంగా జరగదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వి. రామచంద్రరావు (మేడ్చల్) :—అధ్యక్షా, పార్లమెంటరీ సైస్ ఆఫ్ గవర్నమెంట్స్ ఎక్కడెక్కడైతే ఉంటాయో, అక్కడ బురోక్రసీ అన్నది అతి ప్రధానమైన పాత్ర నిర్వహిస్తున్నది. ప్రభుత్వాలు మారినా, బురోక్రసీ తన కర్తవ్యనిర్వహణయందు ఏ విచక్షణ లేకుండా, ఫలానా పార్టీ ఏమి అంటున్నదో అనేవిచారము, సంకోచము లేకుండా, 'నేను ఏమి సాంప్రదాయానికి చెందిన వాడిని, ఏ కులానికి ఏ మతానికి చెందినవాడిని' అనే విచక్షణ లేకుండా నిష్పక్షపాతంగా తనకర్తవ్యాన్ని నిర్వహించటము బురోక్రసీయొక్క కర్తవ్యము. అట్లా ప్రభుత్వ ఉద్యోగులు తమకర్తవ్యాన్ని నిర్వహించక పోయినట్లయితే అక్కడ ఉండటానికి వారు అనర్హులు అని చెప్పటానికి నేను సంకోచించను. నిస్సందేహంగా అటువంటివారు అనర్హులు, అటువంటివారు ప్రభుత్వ బురోక్రసీలో ఉండరాదు అనే మాట సుస్పష్టం చేయదలచాను నేను ఇట్లా అన్నప్పుడు—వ్యక్తిగతంగా, ఎవరికి వ్యతిరేకంగా ఏ విషయం చెప్పదలచలేదు. ఇది ఒక జనరల్ ప్రిన్సిపుల్. పార్లమెంటరీ డెమాక్రసీకి ఆదర్శప్రాయంగా ఉండే బ్రిటన్‌లోకూడ బురోక్రసీలు ఉన్నవి. ఆ బ్యూరోక్రసీని మనం కూడ ఆదర్శప్రాయంగా తీసుకొని అట్లాగే నడవాలనేటటువంటి సాంప్రదాయాన్ని ఏర్పాటుచేసుకోవాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను కాని వ్యక్తిగతంగా ఎవరికి వ్యతిరేకంగా నేను చెప్పటంలేదని సుస్పష్టం చేస్తున్నాను ఈ డిమాండ్‌కు సంబంధించి ఇద్దరు డిపార్ట్‌మెంటల్ హెడ్స్ ఉన్నారు. మంచిదే వారు అనుభవంవల్ల, వారి సర్వీసునుబట్టి, క్వాలిఫికేషన్ బట్టి యీ డిపార్టుమెంటల్ హెడ్స్‌గా అయినారు, చాలామంచిది; సంతోషము అయితే వారు సక్రమంగా తమ పదవులు, తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారా, లేదా, అన్నది మనం ఆలోచించాలి ఒక వ్యక్తి తన అనుభవంబట్టి, సర్వీసుబట్టి క్వాలిఫికేషన్ బట్టి ఒక అధికారానికి వచ్చినట్లయితే, ఆ అధికారంలో ఉన్న తర్వాత, దాని బాధ్యత గుర్తించి, తన కర్తవ్యాన్ని నిర్వహించాలి ఆలా గుర్తించకుండా, ఏవో కొన్ని కన్‌సిడిరేషన్స్‌బట్టి, తన కర్తవ్య నిర్వహణను సక్రమంగా చేయలేకపోతే ఆయనకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వం సంకోచించకూడదు అనే విషయాన్ని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇప్పుడు మన డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ గారు ఉన్నారు వారు వచ్చిన తర్వాత, హైదరాబాద్ సిటీలో బయటప్రాంతాలనుండి,—ఆంధ్ర ప్రాంతంనుండి తెలంగాణా ప్రాంతంనుండి అయినా సరే,—సిటీలో పోస్టింగ్స్ ఎంతమందికి జరిగినవి? ఒకసారి ఆ స్టేటస్టిక్స్ తెప్పించి చూచినట్లయితే, ఆ డిపార్ట్‌మెంటల్ హెడ్‌యొక్క మనోవృత్తి ఎట్లాంటిదో బాగా తేటపడుతుంది. నేను మంత్రిగారితో మనవిచేస్తున్నాను. ఈ విషయంలో మీరు జాప్యం చేయకూడదు. ఈ విషయంలో మీరుఅజాగ్రత్త పడకూడదు మనం వ్యక్తులను తప్పకుండా గౌరవించాలి, సన్మానించాలి, వారికి ఏమైనా ప్రమోషన్స్ ఇస్తే ఇవ్వండి, మానిటరీ బెనిఫిట్స్ కలిగిస్తే నిరభ్యంతరంగా కలుగజేయవచ్చునని చెబుతున్నాను. కాని, సర్వీసెస్‌లో

డిమోరలైజేషన్ పనులు చేసినట్లయితే, కఠినమైన చర్యలు తీసుకోవాలని మంత్రి గారికి మనవిచేస్తున్నాను. ఇంతకుముందు ఉన్న ముఖ్యమంత్రి గారి వద్దకు ఇలాంటి రిప్రజెంటేషన్స్ జరిగినవి. వారుకూడ ఒక చర్యతీసుకోదలచినట్లు తెలిసింది కాని, ఆయన తీసుకోదలచిన చర్య ఇంతవరకు అమలులోకి రాలేదు అనే మాట మాకు తెలుస్తున్నది. మంత్రిగారు యీ విషయంలో, తగు జాగ్రత్తతో ఆలోచించి, కఠినమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. నేను ఏదో పెద్ద ఉపన్యాసంచేయటానికి నిలబడలేదు. కొన్ని సూచనలు మాత్రం మనవిచేయదలచాను మనం రీజనల్ ఇంబాలెన్స్ ఉండ కూడదు, అది ఏ ఫీల్డ్ ఆఫ్ యాక్టివిటీకి సంబధించినాసరే—అని అంటున్నాము. వర్కింగ్ పేపర్ ఆన్ పోర్త్ ఫైవ్ యియర్ ప్లాన్—ప్లానింగ్ డిపార్ట్‌మెంట్, ఆంధ్ర ప్రదేశ్ ద్వారా పబ్లిష్ అయినది—ప్రభుత్వం మాకు సప్లయిచేసిన పుస్తకం లోంచి నేను కొన్ని ఫిగర్స్ చదివి వినిపిస్తాను. దానిని బట్టి రీజనల్ ఇంబాలెన్స్ ఉన్నదా, లేదా, అన్నది మంత్రిగారు స్వయంగా తెలుసుకోవచ్చును

This pertains to the number of beds available for lakh of population in 1951-61.

	per lakh population	
	1951.	1961.
Coastal Andhra (North) ..	23.5	79.8
Coastal Andhra (South) .	17.3	51.6
Rayalaseema .	13 3	44.0
Telangana excluding Hyderabad .	1 3	18.6

ఈ figures they speak for themselves. నేను విశేషించి వీటిని గురించి చెప్పవలసిన అవసరంలేదు. కొంతమంది అనవచ్చు మన రాజధానిలో beds సంఖ్య పెరిగిందిగదా వాటిని ఎందుకు చదివి వినిపించలేదు అనవచ్చు. అదికూడ చదువుతాను.

	1951	1961
Hyderabad ..	198 6	211

తెలంగాణా ఆంధ్ర రెండూ కలిసి ఆంధ్ర ప్రదేశ్‌గా మారింది. Emotional integration కావాలి అంటున్నాము. కాని యిలాంటి regional imbalances ఉంటే Emotional integration ఎట్లా జరుగుతుందని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ regional imbalances దూరం కావాలి దూరం కాకుండా ఉన్నట్లయితే emotional integration కాదు అని మంత్రిగారికి నేను మనవి చేసుకుంటున్నాను. మూడవది డాక్టర్లు గురించి మంత్రిగారి ఉపన్యాసంలో medical officers ను గురించి చెప్పబడింది The Government are aware of the general feeling, shared by the Hononrable Members, that Government Medical Officers should be debarred from private practice. They have, therefore, under their active consideration, a proposal to debar certain Medical Officers, to begin with, from private practice, so that they may concentrate on their administrative and academic functions.

దీని అర్థం ఏమిటి? కాస్త సుస్పష్టంగా చెపితే బాగా ఉంటుంది, Certain అంటే దానిలో ఏమైనా descrimination జరిగినట్లా లేక medical officers అంటే various hospitals, dispensaries లో పనిచేసే వాళ్ళనా? Teaching profession కు కూడ వీరు అనేమాట వర్తిస్తుందా? ఈ విషయం యిక్కడ సుస్పష్టం చేయబడలేదు Teaching profession కు యిది ఏమైనా effect అవుతుందా లేదా అనే విషయం తెలియ చేయాలి. Discrimination మాత్రం ఉండకూడదు. ఈ పద్ధతి medical officers కు అనువర్తించవలచినట్లయితే అది ప్రతి వారికికూడ అనువర్తించాలి. Academic Staff కుకూడ అనువర్తించాలి. లేకపోతే తీసివేయదలచుకున్నట్లయితే యిది ఎవరికి ఉండకూడదు. ఏదో ఒక పద్ధతి దానిలో discrimination లేకుండా అందరికీ వర్తించేటట్లు మనం అమలు లోకి తీసుకురావాలి. కాని discrimination ఉండకూడదని నేను మంత్రి గారితో మనవి చేసుకుంటున్నాను, నేను ఏమి ఉపన్యాసం యివ్వదలంచలేదు. విశేషంగా ఏమి సూచించలేదు. ఈ మూడు సూచనలు చేయదలంచితిని, నాకు యిచ్చిన అవకాశం యింకా చాల ఉండవచ్చు, అది యింకెవరికైనా యిస్తే బాగా ఉంటుంది. నేను ఈ మూడు సూచనలు చేసి నా ఉపన్యాసం ముగిస్తున్నాను.

శ్రీ ఎ సంజీవరెడ్డి (ఆత్మకూర్).—అధ్యక్షా, పూజ్యులైన మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ demand ను బలపరుస్తూ, ప్రత్యేకంగా నెల్లూరు జిల్లా head quarters hospital విషయంలో వారు, వారి department చూపించిన శ్రద్ధకు అభినందనలు సమర్పిస్తున్నాను ముఖ్యంగా యివాళ planning విషయంలో కొద్దిగా మాట్లాడదలిచాను. మనకు death rate తగ్గిపోతున్నది. Birth rate జాస్తి అవుతున్నదని సభ్యులు, పెద్దలు అయినవారందరు సూచించి నారు Death rate మరీ తగ్గిస్తున్నారు ఇంత ముసలి ముతక చావకుండా ఉన్నందువల్ల ఈ old age pensions కూడ మన ప్రభుత్వం 25 లక్షలనుంచి 40 లక్షల వరకు జాస్తి చేసినది. అందుకు చాలా ధన్యవాదాలు. ఇప్పుడు ఈ family planning యొక్క importance ప్రభుత్వం అంత care చేసినదో లేదో సెంట్రల్ గవర్నమెంటు మాత్రం దీనికి ఒక momentum యిస్తున్నది. State Government దినికంత ప్రాధాన్యత ఇవ్వడంలేదేమోనని అనుమానం వస్తున్నది. దీనికి ప్రత్యేక శ్రద్ధ మన రాష్ట్ర ప్రభుత్వం చూపించాలని నా అభిప్రాయం. మద్రాసు ప్రభుత్వం ఈ vasectomy operation చేసుకున్న వాళ్లందరికి 25 రూపాయలు subsidy యిస్తున్నారు అందువల్ల ప్రత్యేకంగా నెల్లూరు జిల్లానుంచి కొన్ని పల్లెలనుంచి అదే పనిగా మద్రాసు పోవడం మద్రాసు చూసినట్లు ఉంటుంది 25 రూపాయలు తీసుకున్నట్లు ఉంటుందని అందరుపోవడం జరుగుతున్నది. దీనికి ప్రత్యేకంగా కొంతమంది social workers కూడ తయారై వాళ్ళనంతా తీసుకొని పోయి Vesectomy operations చేసి తీసుకరావడం కూడ జరుగుతోంది మొన్న Family Planning Seminar లో కూడ దానికి సూచన జరిగింది. గుంటూరు జిల్లా వరకు యిదిపెడుతున్నాము

అని అక్కడ చెప్పడం జరిగింది. మంత్రిగారు యిచ్చిన demand లో అది కూడ లేదు. దానికి కొంత ధనం కేటాయించి కలెక్టర్ల వద్ద పెట్టి దానిని విస్తృతంగా extend చేయాలి. డా. చలపతిరావుగారు సూచించారు మొన్న Family Planning Seminar లో కూడ దానికి సూచన జరిగింది. గుంటూరు జిల్లా వరకు యిది పెడుతున్నాము అని అక్కడ చెప్పడం జరిగింది. మంత్రిగారు యిచ్చిన demand లో అది కూడ లేదు. దానిని కలెక్టర్ల వల్ల విస్తృతంగా extend చేయాలని కొంత ధనం కేటాయించాలి, డాక్టర్ చలపతిరావుగారు ప్రతి ప్రైవేటు డాక్టరుకు operate చేస్తే వారికి ఏదైన remuneration, patient ని remuneration యివ్వడం జరగాలని దానికి M. L. A. Certificate ఉంటే అటువంటి వారికి యవ్వడం బాగా ఉంటుందని సూచించారు ఆ సూచన బలపరుస్తున్నాను. తరువాత mobile surgical units 5 జిల్లాలలో ఉన్నాయి. అవి ప్రతి జిల్లాకు extend చేస్తూ, మారుమూల పల్లె ప్రాంతాలలో social workers 20 మంది 30 మంది ఈ దినం operation చేసుకుంటారని ఆ unit వారికి చెప్పినప్పుడు అక్కడికి పోయి operation చేసి రావడం బాగా ఉంటుంది. ఈ 5 జిల్లాలు గాకుండా తక్కిన 15 జిల్లాలు కూడ extend చేయాలని నేను మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. Private Doctors కు Vasectomy operation చేస్తే 10 రూపాయలు యిస్తున్నారు. అది 100 రూపాయలు maximum చేసినారు. బుచ్చిరెడ్డి పాలెంలో 39 operations చేసినారు. డాక్టరు సీతారామారావు అనే ఆయన దానికి యింతవరకు వారికి డబ్బు ఎక్కడ నుంచి రావాలో అర్థం కాలేదు. అన్ని departments కు తిరుగుతూ ఉన్నట్లు ఉన్నది. ఎవరైనా zeal తో చేయ దలచుకున్నప్పుడు అటువంటివి కొంచెం encouragement యిస్తే బాగా ఉంటుం దని నా సలహా. Rural family clinics మద్రాసులో, ఒరిస్సా రాష్ట్రాలలో పెట్టుకుంటే ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు అయిన తరువాత operation equipment surgical equipment అంతా free గా subsidy గా ఆ ప్రభుత్వం యిస్తున్నట్లు ఉన్నది. ఒక health visitor ను కూడ వారికి provide చేస్తున్నది. ఒక Lady doctor ను కూడ 100 రూపాయలు honororium యిచ్చి దానికి attach చేస్తున్నారు అటువంటిది మన ప్రభుత్వంచేస్తే బాగాఉంటుంది డా సుశీలనయ్యర్ గారు మొన్న ఢిల్లీలో ఒక orientation camp ఏదో inaugurate చేస్తూ abortion legalise చేయవలెనా లేదా అనేది యింకా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పారు. Legalise చేస్తే బాగా ఉంటుంబేమో ? కొంత అనారోగ్యం ఉంటుం దేమో గాని మనకు ఎక్కువ మేలు జరుగుతుంది. ఇప్పుడు un official గా చాల abortions దేశంలో జరుగుతున్నాయి. అటువంటిది legalise చేసినందువల్ల మనకు ఏమి ప్రమాదం లేదేమో ! ఈ Vasectomy operation వీటన్నిటి వల్ల కొంత అనారోగ్యం ఉంటే ఉండవచ్చు. కాని మన దేశానికి కలిగే మేలులో జనాభా తగ్గుదల వల్ల కలిగే మేలులో అదంత పెద్ద అవకారంగా ఉండనని నా అభిప్రాయం District Health Extension Officers ను appoint చేస్తున్నారు వాళ్ళకు gazetted rank యిచ్చి zeep యిచ్చి వాళ్ళను complete గా family planning మీదనే పెట్టి—D. H. O. వాళ్ళకు అంతా ఉన్నది అనుకోండి

అయితే వాళ్ళకు కలరావచ్చినా small pox వచ్చినా, తిరునాళ్ళు దగ్గరకు, అక్కడకు అంతా పరుగెత్త వలసి ఉంటుంది దీనిపైన జాస్తి concentration చేస్తే దానికి అవకాశం లేదు. కాబట్టి District Health Extension, Education Officers ను ప్రత్యేకంగా దీనికోసం వినియోగించి వారిక్రింద Health Visitors ను అంతా పెడితే బాగా ఉంటుందని నా సూచన Rural Ayurvedic Dispensaries విషయంలో నెల్లూరు జిల్లా పరిషత్ దాదాపు 80 క్రొత్త Dispensaries open చేయమని సూచన వచ్చినది. మన ప్రభుత్వం మన Department పంచాయతి సమితి resolutions లేవు అని తిరగ గొట్టడం జరిగింది మా జిల్లాలో సమితి elections కేసులు కోర్టులు తిరుగుతూ తగాదాలు పడుతూ చాలా ఆలస్యం జరుగుతున్నాయి. వాళ్ళ resolutions మొన్ననే వచ్చినాయి. అయితే intime రాలేదని తిరస్కరించడం అంతసబబుగా లేదేమో ! ఆ సమితి అధ్యక్షులు, వారు చెప్పిన మీదటనే యిదంతా కూడ admit చేయడం జరిగింది. జిల్లా పరిషత్తునుంచి ఏవైతే సూచనలు వచ్చినవో ఆ సూచనలన్నీ delay అయినవని కాకుండా కొంత exemption యిచ్చి ఆ సూచనలన్నీ—carry out చేయాలని నా మనవి. తరువాత, ఆయుర్వేద డిస్పెన్సరీస్ ప్రతిసమితిలోను అయిదారు వుంటున్నాయి. మందులకు మాత్రం జనరల్ ఫండ్సు చాలడంలేదు. జిల్లా పరిషత్తులు, ఎక్కడయితే అప్పులు వుంటున్నాయో అక్కడ మందులు యివ్వడంలేదు. అప్పులు జాస్తీ అయిపోతున్నవి. ఈ రూరల్ డిస్పెన్సరీస్ జిల్లా పరిషత్తు కంట్రోలు క్రింద పెడితే బాగుంటుంది మొన్న రాష్ట్ర సమితి అధ్యక్షుల సమావేశంలో వారి సూచన చేశారు. ఆ సలహాను మన్నిస్తే బాగుంటుందని మనవిజేస్తున్నాను. L. F. డిస్పెన్సరీస్‌కు సమితులు మెయిన్‌టెయిన్ చేయడం జరగనిపని. మంత్రిగారి డిమాండ్లలో యిటువంటివి నెలకింటిని మొత్తమే తీసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి అన్నారు వీటిని ప్రభుత్వమే మెయిన్‌టెయిన్ చేస్తే బాగుంటుందేమో ఇప్పుడు జిల్లా పరిషత్తులుగాని, సమితులుగాని వాటిని మెయిన్‌టెయిన్ చేసే స్థితిలోలేవు. అందువలన ప్రభుత్వమే నేరుగా తీసుకుని మెయిన్‌టెయిన్ చేస్తే బాగుంటుందని మనవిజేస్తున్నాను

ఇంక, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ విషయమున్నది. నెల్లూరు జిల్లా పొదిలి, దర్శి కనిగిరి ప్రాంతాలలోని వాటర్‌లో chlorine content వుంటున్నది. ముఖ్యంగా దర్శి ప్రాంతంలోని పది పల్లెలలోని వాటర్‌లో యీ content ఎక్కువగా వున్నది మనుషులు గనుక ఆనీళ్లు తాగితే వొళ్లంతా పొంగిపోయి వికారస్వరూపులుగా తయారవుతున్నారు. పశువులైతే ఒక సంవత్సరంలో ఎందుకు పనికిరాకుండా పోతున్నాయి. ఆ స్థలాన్ని మారిస్తే తిరిగి బాగువడుతున్నవి. ఈ విషయంలో శ్రద్ధ వహించవలసి వున్నది. Public Health Department యీ శ్రద్ధ తీసుకోవాలి. జిల్లా పరిషత్తు ఏ స్కీమును అయితే ప్రారంభించి వుంటుందో దానిని తీసుకుంటాము అన్నారు. కనిగిరి ప్రాంతంలో కనిగిరి విషయాలు తాకి 8 లక్షల స్కీము వుంది దాదాపు 78 మైళ్ల వరకు

యీ chlorine content వ్యాపించి వుంది కాబట్టి దీని కొరకు full grant యిస్తేనే గాని వారు భరించలేరు. Health Department యీ విషయంలో శ్రద్ధ వహించాలని మనవిచేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఇ. బసప్ప (మడూరు) —అధ్యక్షా, ఈ నాడు మనముందు వున్న మెడికల్ అండ్ హెల్తు డిమాండును నేను బలపరుస్తూ కొన్ని సూచనలు మాత్రం మీ ద్వారా ప్రభుత్వానికి చేయవలయుననుకుంటున్నాను. ప్రభుత్వం యొక్క యితర డిపార్టుమెంటుల యొక్క సేవకంటే మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంటు చేసే సేవ చాలా ప్రముఖమైనదని నేను అనుకుంటున్నాను. ఇతర డిపార్టుమెంట్సు మనిషి బ్రతికి వుంటే అప్పుడు అతనికి సహాయపడేవి. మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంటు మరణమా, ప్రాణమా అనేది నిర్ణయిస్తుంది. ఇందులో ప్రత్యేకంగా నిపుణులైన వారు డాక్టర్సు ప్రజానీకానికి సేవ జేసే విషయం యిది. అప్పుడు మరణమో, ప్రాణమా అనేదానిలో విజయం సాధించడానికి అవకాశం కలుగుతుంది. ఈ సందర్భంలో నేనొక విషయాన్ని యిక్కడ చెప్పవలయుననుకుంటున్నాను. ఈ డిపార్టుమెంటులోనే డైరెక్టర్‌గావున్న డాక్టర్ ఖాద్రి 1954 వ సంవత్సరంలో రష్యా దేశం చేసివచ్చారు. అది ప్రభుత్వానికి కూడా తెలుసు. ఈ సభ యొక్క అనుగ్రహంవల్లను. ప్రజల యొక్క దయవల్లను నేను 62 సంవత్సరం నుండి సభ్యుడుగా వుంటున్నాను.—ఖాద్రిగారు దేశం చేసి వచ్చిన తరువాత, అక్కడ మీ అనుభవాలు ఏమిటి, ఆరోగ్య వ్యవహారాలకు సంబంధించి అక్కడి వ్యవస్థ, యిక్కడి వ్యవస్థలోవున్న తేడాలు ఏమిటి చెప్పవలసిందిగా వారిని సభ్యులు కోరడం జరిగింది సభ్యులందరువున్న సమావేశాన్ని వారు అడ్రెస్ చేస్తూ, వారు చెప్పిన విషయాలలో కొన్ని తిరిగి ప్రభుత్వం యొక్క జ్ఞాపకార్థం చెప్పదలచుకున్నాను రష్యా ప్రభుత్వం ప్రతి 25 వేల జనాభాకు ఒక కేంద్రాన్ని ఏర్పాటుచేసినదట అక్కడ డాక్టర్సు, యితర సిబ్బంది వుంటారు. ఆ 25 వేల జనాభాకు సంబంధించిన ప్రాంతంలో ఏ గృహంలోనైనాసరే 'మా యింట్లో ఫలానావారు అస్వస్థులుగా వున్నారు' అని డాక్టర్సుకు సూచించినంతమాత్రాన వారు తిరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసే బాధ్యత వారిపై వుంటుంది. అది అక్కడ జరుగుతున్నది. ముందుగా ప్రజలమ ఆరోగ్యవంతులుగా చేయకపోతే మనము వ్యవసాయం, పరిశ్రమలు మొదలైన ఏ రంగములోను అభివృద్ధి సాధించలేము. ఇది డాక్టర్స్‌పై వున్నది. వారు యీ విషయాన్ని గ్రహించాలి. వారికి కావలసిన మందులు, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయకపోతే క్షేమంలేదు. కూలినాలి చేసుకునే బీదవారు, డాక్టర్సుకు ఫీజు యిచ్చుకోలేని

వారు గవర్నమెంటు హాస్పిటల్‌కు వెడుతూవుంటారు. వెళ్ళవలసి వస్తుంది. కారణం, వారికి ఔతరత్రా డబ్బు యిచ్చి మందులు పుచ్చుకునే శక్తిలేదు. ప్రభుత్వం యిటువంటివారి విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించి సహాయం చేస్తేగాని లాభంలేదు అదేవిధంగా, మనకు యినాడు డాక్టర్సు కొరతవున్నది. ఈ విషయంలో ప్రభుత్వానికి నేనొక సలహా యిస్తున్నాను డాక్టర్సు కొరత తీరవలయునంటే ఈ విధంగాచేయాలి మెడికల్ కాలేజీలో చేరుతామన్నవారిని తప్పకుండా కోర్సు పూర్తి అయిన తర్వాత 10 సంవత్సరాలు ప్రభుత్వ సర్వీసులో వుండాలనే నిబంధనపెడితే యీ కొరత తీరడానికి అవకాశం వుంటుందని నేను భావిస్తున్నాను

కాలేజీలలో చేరడానికి డొనేషను యిచ్చినవారికి, ఫస్ట్‌క్లాసులో, సెకండ్ క్లాసులలో పాస్ అయినవారికి లేకపోతే మంచి రికమెండేషను వున్నవారికి మాత్రమే అవకాశం దొరుకుతోంది. ఇట్లావుంటే దేశంలో డాక్టరులకొరతను ప్రభుత్వం ఎట్లా తీర్చగలుగుతుందో నాకు అర్థంకావడంలేదు డాక్టరులకొరత తీర్చుకోలేనంతకాలం రోగాల్ని ఆరోగ్యంగా చేసుకోడానికి అవకాశం లేదు. ప్రభుత్వం ఈ శాఖను విజయవంతంగా చేయలేకపోతున్నదని నేను భావిస్తున్నాను. ఈ శాఖకు సంబంధించిన మంత్రివర్యులు రెండు పేర్లుకలిసిన పేరుతో వున్నారు శివరామప్రసాద్ పేరుచూస్తే ఆనందంగా కనుపిస్తుంది. వారు తమ హయాములో యీ పని చేయగలుగుతారని ఆశిస్తున్నాను శివుడు భక్తులకు, సేవచేసేవారికి కావలసిన వరం యిచ్చేవాడు భక్తులు సరిగా ప్రవర్తించకపోతే రామావతారంలో వారిని సంహరించేవాడు రాముడు అదేవిధంగా శివరామ ప్రసాదుగారు తమ హయాములో తమ డిపార్టుమెంటుకు సంబంధించిన అధికారులను తమ బాధ్యత గ్రహించి ప్రజల సేవ నిష్కామంగా చేసేవారుగా చేయాలి. భక్తిచేసేవారికి— డాక్టరులకు వేతనాలు తక్కువగా వుంటే ఎక్కువచేసి, ప్రమోషన్స్, ఇతర సౌకర్యాలు గలుగజేసి వారికి ఆశీర్వాదం యివ్వాలని కోరుతున్నాను సరిగా సేవచేయనివారిని రామావతారం వలె కావలసిన శిక్ష యివ్వాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలర్పిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి — అధ్యక్షా, ఈ వైద్య పద్దుమీద నిన్నటి నుంచి చర్చసాగుతోంది. ఈ పద్దులో మెడికల్ డిమాండు 8కోట్ల రూపాయలకు పబ్లిక్ హెల్త్ డిమాండు 4 కోట్ల చిల్లరకు— మొత్తం 12-13 కోట్ల రూపాయలు వున్నవి ఆ డబ్బుతో ఎక్కువభాగం పట్టణాలకు మాత్రమే ఉపయోగపడుతుందని తెలుతోంది, వేతనాలకు, భవనాల నిర్మాణాలకు, హాస్పిటల్సులో ఎక్విప్‌మెంటుకొరకు చాలా ఎక్కువ ఖర్చు అవుతోంది, మందులకు 25-30 శాతం మాత్రమే ఖర్చు అవుతోంది. గ్రామీణ ప్రాంతాలలో కలరా, మశూచికము, కుష్ఠు, ఉయ మున్నగు వ్యాధులు ప్రతిసంవత్సరం వస్తున్నవి. వాటివల్ల వేలాదిమంది చనిపోతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 70 శాతం ప్రజలు నివసిస్తున్నారు. ప్రభుత్వం వారి ఆరోగ్యం గురించి బాధ్యత పక్రమంగా

నిర్వహించడంలేదు. గ్రామీణప్రాంతంలో నివసించే ప్రజానీకం నిర్లక్ష్యంచేయబడు తున్నారనికూడా చెప్పకతప్పదు ఇదివరకు 450 బ్లాక్‌లువుండేవి ప్రతిబ్లాక్‌లోను హెల్త్ సెంటరు నిర్మించాలని ప్రభుత్వం ఉద్దేశించింది ప్రభుత్వం లెక్కలద్వారానే 299 మాత్రమే నిర్మించగలిగారు. ఇంకా 149 బ్లాక్‌లలో నిర్మించవలసి యున్నది. ఈ నిర్మించిన హెల్త్ సెంటర్సులోకూడ 21 చోట్లలో డాక్టరులులేక కాళీగా వున్నాయని స్పష్టం చేశారు ఈ హెల్త్ సెంటర్సులోకూడ సంవత్స రానికి మందులకు యిచ్చే డబ్బు వేయిరూపాయలకు మించడంలేదు. తాలూకా సెంటర్సులోవున్న హాస్పిటల్సులో సంవత్సరానికి 3 వేల రూపాయలు ఇస్తామని చెప్పారు. ఒక బ్లాకులో 40 వేలమంది వుండవచ్చు, మరొక బ్లాకులో 50 వేల మంది వుండవచ్చు. ఈ బ్లాకుల పునర్విభజన జరిగినప్పుడు 75 వేల ప్రజలతో ఒక బ్లాకు ఏర్పాటు చేశారు 75 వేలమంది ప్రజలకు ఒక హెల్తు సెంటరు ఉంటున్నప్పుడు ప్రభుత్వం సంవత్సరానికి వేయిలేక 1500 రూపాయలు మాత్రమే యిస్తామన్నప్పుడు,— తాలూకా కేంద్రంలోవున్న హాస్పిటల్సుకు సంవత్సరానికి 3 వేల రూపాయలు మందులకు యిస్తామంటే — మనిషికి ఎంత పడుతుందో అంచనా వేసుకోవాలి. మందులకోసం ఖర్చుచేసేది చాలతక్కువ. చాలమంది రోగులు హాస్పిటల్సుకు వెళ్ళి అసంతృప్తితో తిరిగివెళ్ళడం జరుగుతోంది మందుల కోసం 50 శాతం డబ్బు అయినా ఖర్చుచేసి రోగులకు సౌకర్యాలు కలిగించాలని కోరుతున్నాను. మొబైల్ వాన్స్, హెల్త్ ఇన్‌స్పెక్టర్సు తిరుగుతూ వుంటారు. ప్రభుత్వ చర్యలవల్ల ప్రజానీకానికి వస్తున్న జబ్బులను ఆపలేకపోతున్నారు. 62లో మనరాష్ట్రంలో కలరావల్ల 2572 మంది చనిపోయారు. 63 లో ఈ పరిస్థితి కొంత మెరుగుగా వుంది 1492 మంది మాత్రమే చనిపోయారు. మిగతా జబ్బులవలన చనిపోయినవారి సంఖ్య డబుల్ అయింది. స్మాల్‌పాక్స్‌వల్ల 62 లో 2,370 మంది చనిపోతే 63లో 4773 మంది మలేరియావల్ల 62లో 3,269 మంది చనిపోతే 63లో 4977 మంది చనిపోయారు. ఇతర జ్వరాలవల్ల 62 లో 80,621 మంది చనిపోతే 63 లో 82,915 మంది చనిపోయారు ఈ జబ్బులవల్ల చనిపోయేవారి సంఖ్య దినదినం పెచ్చుతోందికాని, ప్రభుత్వం తీసుకునే చర్యలవల్ల, తగ్గడంలేదు. గ్రామీణ ప్రాంతంలో యీ జబ్బులవల్ల చనిపోతున్నవారి సంఖ్య ఎక్కువవుతోంది కాబట్టి ప్రభుత్వం అటువైపు దృష్టి కేంద్రీకరించడం అవసరం. జిల్లాకు ఒకటిరెండు మొబైల్ వాన్స్ పెట్టి గ్రామీణ ప్రాంతాలలో జబ్బులు రావడానికి కారణాలు— ఫిలిం ద్వారా ప్రచారం చేయడం కూడ చాల అవసరం. అట్లాచేస్తే ప్రజానీకం ముందుజాగ్రత్తలు తీసుకోడానికి అవకాశం కలుగుతుంది. ప్రతి బ్లాకులోకూడ అటువంటి ఆరోగ్య ఫిలిం ప్రదర్శన చేయాలని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో కుష్ఠువ్యాధి తీవ్రంగా వుందని ప్రభుత్వం నివేదికలోనే చెప్పారు ప్రతి వేయిమందిలోను ముగ్గురికి యీ వ్యాధి వున్నట్లుచెప్పారు కాని, దాని నివారణకు తీసుకుంటున్న చర్యలుమాత్రం తక్కువగా వున్నాయి. కొన్ని జిల్లాలలో వేయికి 8 మంది కంటె ఎక్కువ కుష్ఠురోగులున్నట్లుకూడ చెప్పారు' ప్లానింగ్ కమిషన్‌వారి హెల్త్ సర్వేవారు సిఫార్సుచేశారు. తాలూకా కేంద్రంలో 80 బెడ్స్‌నుంచి

50 బెడ్స్‌వరకు పెంచాలని, జిల్లా కేంద్రంలో 250 బెడ్స్‌నుంచి 500 బెడ్స్‌వరకు పెంచాలని సిఫార్సుచేస్తే మన ప్రభుత్వం అది సాధ్యంకాదని నివేదికలోచెప్పారు. మా జిల్లాలో జనాభా 14 లక్షలకు పైగావుంది. కనీసం వంద, రెండువందలు మంచాలు లేకపోతే ఇక ప్రజానీకానికి ఏ విధంగా సౌకర్యం కలుగజేస్తామనేది చూడాలి వారు సూచించిన ప్లాను అమలుచేయాలని కోరుతున్నాను, డాక్టరులు గ్రామీణ ప్రాంతాలకువస్తే సౌకర్యాలు సహజంగా తక్కువగావుండి, ఇబ్బందులు వుంటాయి. ఆ డాక్టరులకు ఎక్కువ వేతనాలు, సౌకర్యాలు అయినా ఇచ్చి వారు గ్రామీణ ప్రాంతాలలో పనిచేటట్లు చేయాలని మనవిచేస్తున్నాను. ఉస్మానియా హాస్పటలువంటి పెద్ద హాస్పటల్సు ఉన్నాయి. అక్కడ diet కు medicine కు చాల తక్కువ డబ్బు కేటాయించారు. Diet కు 410 వేలు, మెడిసిన్‌కు 11 లక్షలు కేటాయించారు. ఉస్మానియా హాస్పటల్ ఆంధ్ర ప్రదేశ్ రాజధానిలోని పెద్ద హాస్పటల్. ఇతర జిల్లాలలోని పెద్ద హాస్పటల్సుతో పోల్చి చూస్తే దానికి చాలా తక్కువ కేటాయించారు, గుంటూరు హాస్పటలుకు diet కు 4 లక్షలు, మెడిసిన్‌కు 16 లక్షల 24 వేలు కేటాయించారు. కర్నూలు హాస్పటలుకు మెడిసిన్‌కు 12 లక్షలు, diet కు 3 లక్షల 55 వేలు కేటాయించారు. కాకినాడ హాస్పటలుకు diet కు రెండు లక్షలు, మెడిసిన్‌కు 11 లక్షల 10 వేలు కేటాయించారు. విశాఖపట్నం హాస్పటలుకు 20 లక్షలు మెడిసిన్‌కు కేటాయించారు. ఆ హాస్పటల్సుకంటె ఉస్మానియా హాస్పటలుకు తక్కువ ఎందుకు కేటాయించారు? ఇక్కడకంటె అక్కడ ఎక్కువ beds ఉన్నాయా? ఎక్కువ జనాభా వస్తుందా? ఈ విచక్షణ ఎందుకు? ఉస్మానియా హాస్పటలుకు ఎక్కువ డబ్బు కేటాయించాలి. ఇక్కడ రోగులను చేర్చుకోడానికి beds చాలకుండా ఉంటున్నాయని మేము వింటున్నాము ఎంతోమంది క్రిందనే పడివుంటారు. అవసరమయితే భవన నిర్మాణానికి పెచ్చు కేటాయించిఅయినా ఇక్కడ ఎక్కువ సౌకర్యాలు కలుగజేయాలి. రాష్ట్రంలో వివిధ మూలలనుండి ఇక్కడకు వస్తారు. వారికి సౌకర్యం కలిగించడానికి పూనుకోవాలని కోరుతున్నాను డాక్టర్లు 21 మంది కాళీలు ఉంటున్నాయి. పట్టణాలలోకంటె P H. Cs లో డాక్టర్ల కాళీలు ఎక్కువగా ఎందుకు ఉంటున్నాయి, P. H. Cs కు ఎక్కువగా ఎందుకు వంపకూడదు? ఆ విధంగా చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రములో రెండు సివిల్ సర్జన్ పోస్టులు కాళీగా ఉంటున్నాయి. మొమ్మిది నెలలనుంచి కాళీగా ఉన్నాయట. ఆ పోస్టులలో వేయడానికి ఇద్దరు ఎవరూ దొరకక్కపోయారా? ఎవరో ప్యానై రావాలిట. అందుకై అట్లాగే ఉంచినట్లు తెలుస్తోంది, ఆవిధంగా చేయడం సరియైనది కాదు. ఆ రెండు సివిల్ సర్జన్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి హెచ్. నాగభూషణరావు (వరంగల్):—అధ్యక్షా, ఇప్పటికివఱకు మాట్లాడినవారందరు జనరల్‌గా మెడిసిన్‌మీద మాట్లాడారు. అందరు వదలిపెట్టిన ఒక విషయంమీద నేను మాట్లాడదలచుకున్నాను. దేశం అంతటా E S.I. దవాఖానాలున్నాయి. కార్మికులకోసం వాటిని ఏర్పాటు చేశారు. వాటికై కార్మికులందరు ప్రభుత్వానికి డబ్బు చెల్లించాలి. ఇతర దవాఖానాలలో ప్రజలు

గవర్న్‌మెంటుకు డబ్బు చెల్లించరు. ప్రతి కార్మికుడు రెండురూపాయలు నుంచి అయిదు రూపాయిలువరకు ప్రభుత్వానికి మందుకోసము డబ్బు చెల్లిస్తుంటాడు. పౌరుడిగా మందు తీసుకునే హక్కు ఉన్నది. డబ్బు చెల్లించినందుకు ప్రత్యేకమైన శ్రద్ధ పొందడానికి హక్కు ఉన్నది, ఈరకంగా రెండు హక్కులున్నప్పటికి E S.I. కార్మికులకు ఇచ్చే మందుల సౌకర్యం చూస్తే సవతితల్లి ప్రేమగా ఉన్నదేకాని ఏమాత్రం శ్రద్ధ కన్పించడంలేదు. వరంగల్ విషయం చెబుతాను. అజాంజాహీ మిల్లు కార్మికులు 500 మంది దెబ్బలు తగిలిఉంటే మందులు ఇచ్చి బాగుచేసే శ్రద్ధ ప్రభుత్వానికి లేకపోయింది. మా ప్రభుత్వం, మా నేజిమెంటు కలిసి వారిపై చర్య తీసుకుని 115 మందిని పనిలోనికి రాలేదు కాబట్టి డిస్మిస్ చేశాము అన్నారు. తప్పు కార్మికులదా, ప్రభుత్వానిదా, మా నేజిమెంటువారిదా అనేది డిపార్టుమెంటువారు తెలుసుకోవాలి. అక్కడ పదివేల కార్మికులున్నారు, అక్కడ E. S. I. హాస్పటల్ కడతామని అయిదు సంవత్సరాలుగా అంటున్నారు. కాని హాస్పటల్ లేదు, మూడు డిస్పెన్సరీలున్నాయి. అక్కడ డాక్టర్లు ఉండరు. మూడు సంవత్సరాలుగా నేను రిప్రజెంటేషన్ చేస్తున్నాను. లేడీ డాక్టరు ఉండరు. డాక్టరు రి నెలలుంటే మరొక ఆరు నెలలుండరు. డాక్టరమ్మ మూడునెలలుంటే తరువాత ఉండదు. మిగతా చోట్ల లేడీడాక్టర్లు ఎప్పుడు ఉండనే ఉండరు. స్పెషలిస్టులుండరు వారి దగ్గరకు పోతే పది రూపాయిలు ఇవ్వనిదే చేయిముట్టరు Bed ఇవ్వరు. E S I. కార్మికులైనా పదిరూపాయలిస్తేనే bed దొరుకుతుంది. వారి దగ్గరనుంచి డబ్బు తీసుకుంటూకూడా పరిస్థితులు ఈ విధంగా ఉంటున్నాయి. అక్కడ ఉన్న MGM హాస్పటల్‌లో ఏమాత్రం సీట్లు దొరుకవు. లోకల్ కమిటీలను ఏర్పాటుచేయడానికి ఇప్పటికే మూడు నాలుగు సంవత్సరాలు పట్టింది. లేబర్ మంత్రిగారి దయవల్ల లోకల్ కమిటీలను ఏర్పాటుచేసారు అనుకున్నాము, సర్క్యులర్ వచ్చి ఆరు నెలలైనది. ఒక్క మీటింగ్ కూడా పిలవరు. దెబ్బ తగిలినవారికి కాంపెన్సేషన్ ఇవ్వడానికి appeal bodies ఉన్నాయి. అటువంటివి ఇంతవరకు statewide గా ఏర్పాటు చేయలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు appeal body లేదు. దెబ్బలు తిన్నవారు కొద్ది మొత్తంతో ఉండవలసి వస్తోంది. లేబరు మంత్రిగారు, హెల్తు మినిష్టర్ గారు కలిసి ఆ body ని ఏర్పాటుచేయాలి అంటున్నారు. వారిద్దరు కలియకనో ఏకాభిప్రాయం లేకనో అప్పీలు బాడీ ఏర్పాటుచేయలేదని డిపార్టుమెంటువారు అంటూంటారు. వెంటనే వాటిని ఏర్పాటుచేయాలని లోకల్ కమిటీలు సక్రమంగా పనిచేసేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం వెంబడే వరంగల్లులో E S I. హాస్పటల్ కట్టించాలని లేడీ డాక్టర్లను స్పెషలిస్టులను ఏర్పాటుచేసి సరియైన మందులు ఇప్పించాలని కోరుతున్నాను. ఇక ఆయుర్వేదం విషయం ఉన్నది. తెన్నేటి విశ్వనాధంగారు మాట్లాడారు. నేను వేరే మాట్లాడవలసిన అవసరం లేదు. మూడు నెలలలుగా వారు strike మీద ఉన్నారు. పారశాలను వదలిపెట్టి తమ డిమాండ్సుకొరకు పోట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారి ఇంటిముందు 15, 20 రోజులుపాటు సత్యాగ్రహం చేసారు. వారితో ముఖ్యమంత్రిగారు మాట్లాడారుటకూడా.

D M.S. కోర్సు పెట్టిస్తామన్నారుట. ఆ assurance కాకపోవడంవల్లనే వారు strike మానుకోవడం లేదు. అదేరీతిగా continue చేస్తున్నారు. ఇంతమంది యువకులు strike చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవడం సమంజసమా? తామే assurance ఇచ్చికాని వారి ప్రిన్సిపాలు ద్వారా కాని చెప్పినట్లయితే strike మానుకుని వెడతారు మద్రాసు రాష్ట్రంలో ఉన్నట్లు చేస్తామనవచ్చును. ఒక వింత కనబడుతోంది. ఉర్దూలో ఒక సామెత ఉంది–నఖల్ నవీజ్ అఖల్ న బాషద్ అని. ఆంధ్రులకు ఒరిజినాలిటీ ఉందా, లేదా? మద్రాసును ఎందుకు కాపీ చేయాలి? మనవద్ద 450 మంది స్టూడెంట్సు చదువుతూ ఆయుర్వేదం అభివృద్ధికావాలనుకుంటూంటే ప్రతిదానికి మద్రాసు అంటూండడం చాలా విచారకరమైన విషయం. మంత్రిగారు ఆయుర్వేదం మీద అభిమానం గలిగిన వారు. ఆయుర్వేదం మందులలో స్వంతంగా రిసెర్చి చేయిస్తున్నవారు. అటువంటి మంత్రిగారు ఉన్నప్పటికి ఆయుర్వేదం మీద శీత కన్ను ఎందుకో తెలియదు D M.S. course వెంబడే చర్చలేకుండా మంచి standard లో start చేయండి. వారికి intermediate standard లేదు అనుకుంటే పెట్టబోయే కోర్సు పెద్దస్కేలులో పెట్టండి. అంతేకాని intermediate పాస్ కాలేదు కాబట్టి వారికి ఈ కోర్సు ఇవ్వడానికి వీలులేదని ఆటంకపరచడం మంచిదికాదు. ఆరు నెలలు కాకపోతే ఒక సంవత్సరం పెట్టి equalization చేయాలనిచూడండి అక్కడ మంచి పర్మిషన్ వచ్చినతరువాత చెబుతామనడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. తరువాత డాక్టర్సు ప్రయివేటు ప్రాక్టీసు అధికంగా అయినది. ఈ మధ్య సూపర్ యింటెండెంట్సుకి 200–300 ఎక్కువ యిచ్చి private practice మానిపించాలని ప్రొపోజలు పెట్టినట్లు తెలుస్తున్నది. సూపరింటెండెంట్సుతోనే కాదు స్పెషలిస్టులతో కూడా పెద్ద బాధవచ్చింది. నేను M.G.M. వరంగల్లులో కనబడింది. ఒక్కొక్క స్పెషలిస్టు రోజుకి 20 మందికి చెయ్యి చూస్తాడు. ఒక్కొక్కరు ఏది రూపాయలు చొప్పున ఇరవై పదులు రెండువందలు వస్తుంది ఒక స్పెషలిస్టు ఉదయం రెండు గంటలు సాయంకాలం రెండుగంటలు కన్సల్టేషను ప్రాక్టీసు పెట్టుకుని రోజుకు రెండువందల రూపాయలు సంపాదిస్తుంటే అతడు ప్రభుత్వ హాస్పిటలులో పని చేస్తే ప్రజల యొక్క ఆరోగ్యం ఏమి బాగుచేస్తారో తెలియదు. ఎట్లా అయితే సూపరింటెండెంటుకి అలవెన్సు యిస్తున్నారో స్పెషలిస్టుకి కూడా అలవెన్సు ఏర్పాటు చేసి private practice ఆపుచేస్తే చాలా బాగుంటుందని మనవి చేస్తున్నాను. పబ్లిక్ హెల్లు విషయంలో ఒక పాయింటు చెప్పవలసి ఉన్నది. చాల మంది పది సంవత్సరాలు, 15 సంవత్సరాలు అంటిపెట్టుకుని ఉంటున్నారు. నిజామాబాదులో ఒక సూపరింటెండెంటు గురించి కంప్లయింటు వచ్చింది. రెండుసార్లు transfer అయినది. మళ్లా influence చేసి అక్కడనే ఉండటట్లు ఏర్పాటు చేసుకొన్నారు. Corruption charges ఉన్నాయి. ఎన్ని రకాలుగా ఉన్నప్పటికి మళ్లా అక్కడ ఉండేటట్లుగా చేసుకోవడం చాలా విచారకరమైన విషయం. దాని విషయంలో విచారణచేసి ఆ సూపరింటెండెంటును కదిలిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. N.G.O. clinics ఏర్పాటు చేస్తామని చెప్పారు. చాలా సంతోషకరమైన విషయం. కాని E S. I. clinics లాగ

తయారుకాకూడదు వారిదగ్గర డబ్బు తీసుకుంటున్నారు. బాధపడుతున్నారు. N.G.Os కూడా బాధపడుతున్నాగు. వారు clinics పెట్టదలచుకుంటే responsibility పెట్టాలి అక్కరకువచ్చేటట్లు పెట్టాలి. కాని పదో N.G.Os కి సహాయం చేశామనే పద్ధతి మీద పెడితే కార్పొరేషన్లు బాధపడినట్లు వారు కూడా బాధపడతారు. హాస్పిటల్ కమిటీస్ ఫంక్షన్స్ లెక్కలలో M.L.As కి తగిన representation లేనందువల్ల అక్కడ కూర్చుని యిబ్బందులు చెప్పుకోవడానికి అవకాశం లేకుండా influence ఉన్న వారిని businessman గా లేకపోతే వారిని తెలిసిన వారినే వేసుకుంటున్నారు కాని శాసన సభ్యులకు representation యివ్వడంలేదు కాబట్టి మంత్రి వర్యులు ఆలోచించి వాస్పిటల్ కమిటీస్‌లో శాసన సభ్యులను వేసి అక్కడ జరిగే యిబ్బందులు ప్లానింగ్ యిబ్బందులను వారి డిపార్టుమెంటుకి మంత్రి వర్యులు అప్పటికప్పుడు తెలిసేటట్లుగా అవకాశం కలుగ జేయాలని కోరుతున్నాను. లెప్రసీ గురించి ఒక ప్రణాళిక తయారుచేయదలచుకున్నాను వరంగల్లులోనేకాదు హైదరాబాదులోనేకాదు, లెప్రసీ పట్టిన వారిని హోటల్సు లోకి పోనీయడం, బజార్లో భిక్షం ఎత్తుకొనివ్వడం, బస్సుస్టాండుల దగ్గర మత ప్రచారానికి ఉపయోగించడం, నా information లో అని అంటే రుజువు చేస్తాను. ఒక gang గా ఏర్పాటు చేసి క్రైస్తవ మిషనులు లెప్రసీ వచ్చిన వారిని బజార్లో, ఇంటింటికి భిక్షం ఎత్తుకొనిపోయి మత ప్రచారం చేస్తున్నట్లుగా లోగడ రెండు సంవత్సరాల క్రితం అసెంబ్లీలో ఈ విషయం తెచ్చాను. శిక్షణ రాజధానిలో హాస్పిటలు ముందు కూర్చుని ప్రచారం చేస్తున్నారనే విషయం చెప్పాను అది తరువాత బందు అయినది పోయి డిపార్టుమెంటు వారు శ్రద్ధ తీసుకున్నారా లేదా అని చూశాను అక్కడ మార్పు బందుచేశారు. కాని వరంగల్లులోగాని, హైదరాబాదులో లెప్రసీ ఆఫీసుముందు అక్కడ ఒంటిగంటకుపోయి చూస్తే 20 మంది లెప్రసీ వచ్చిన వారు కూర్చుని ఉంటారు. అక్కడ మస్టీదు వారి అడ్డ బజార్లో తిరగకుండా లెప్రసీషను గాని లేకపోతే సాంఘిక వర్గుక్రింద amount ఏర్పాటు చేసి కార్నర్సులో ఉండే వారిని ఏర్పాటు చేస్తే లెప్రసీ తక్కువ అవుతుంది. ఆంధ్రదేశంలో లెప్రసీ అధికంగా ఉన్నట్లుగా ఆరోగ్యమంత్రిగారు యిచ్చిన రిపోర్టులోఉంది దానిని తగ్గించాలి. బజార్లో, రోడ్లలో తిరగనీయకుండా ఆపుచేయాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె అప్పారావు (కైకలూరు):— అధ్యక్షా, వైద్యం, ఆరోగ్యం పద్దును బలపరుస్తూ కొన్ని మాటలు చెప్పదలచుకున్నాను. 1965-66 సంవత్సరంలో వైద్యంక్రింద 1 22 కోట్లు, ఆరోగ్యంక్రింద 1 25 కోట్లు అదనంగా ఖర్చు పెడుతున్నాం అని ప్రభుత్వంవారు ప్రకటించినందులకు ధన్యవాదాలు. వైద్య కళాశాలలు చాలా పెంచుకున్నాం, ఒక క్రొత్త కళాశాల కూడా నిజామాబాదులో కొన్నాళ్లలో స్థాపించుకోబోతున్నాం. పోస్టుగ్రాడ్యుయేటు మెడికల్ ఎడ్యుకేషను రెండుచోట్ల ప్రతి పంచవర్ష ప్రణాళికలో పెట్టుకోవడం జరుగుతున్నది. నిర్వతోముఖమైన అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వముచాతు,

ముఖ్యంగా ఆరోగ్యశాఖామాత్యులు యివన్నీ సమకూరుస్తున్నందులకు వారిని నేను అభినందిస్తున్నాను విజయవాడ హాస్పిటలు విషయం నిన్ననే డాక్టరు చలపతిరావుగారు సుదీర్ఘమైన ఉపన్యాసము చేశారు వారు చెప్పినటువంటి ప్రతి వాక్యాన్ని కూడా నేను బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో కీర్తిశేషులు పెద్దలు పూజ్యులు శ్రీ కాశేశ్వరరావుపంతులుగారు సమాపేశపరచడం నాకు జ్ఞాపకంవస్తుంది ఎందువల్లనంటే కీర్తిశేషులు కళావెంకట్రావుగారు వేసిన శంఖుస్థాపన అలాగే ఉండిపోయింది అయితే ఈ హాస్పిటలు విషయం ఔదాసీన్యంతో ప్రభుత్వం ఉందని నేను అనను. ఉన్న బిల్డింగును అభివృద్ధి చేశారు. Bed-strength కూడా 200 వరకు పెంచిందని, అంతే కాకుండా మరొక 200 bed-strength అభివృద్ధి చేయడానికి ప్లాన్సు ఎస్టిమేట్సు ప్రభుత్వం వారికి వచ్చినాయని నివేదికలో చెప్పబడినది. Token grant 50వేలు యిచ్చి ఉన్నాం అన్నారు, ప్రజలు సమకూర్చినటువంటి విరాళం ఉందన్నారు, ఇంకా కొంత విరాళాలు తేగలం అని చలపతిగారుగారు చెబుతున్నారు ఈ పరిస్థితులలో ప్రభుత్వంవారు కేవలం 50 వేల రూపాయలు token grant ఉంచడం సమంజసం కాదు గుణదలలో 90 ఎకరాల నేల ఉంది. అయితే యిప్పుడున్నటువంటి విస్తీర్ణం సరిపోదా. హాస్పిటలు ప్రాంగణంలోని భవనాలను ఎందుకు అభివృద్ధి చేయకూడదు అనే విషయంగా డిపార్టుమెంటు చెబుతున్నప్పుడు వారికి నేను ఒకటి మనవిచేస్తున్నాను బందరులో హాస్పిటలుంది. హాస్పిటలుకు చుట్టుప్రక్కల విస్తీర్ణమైన నేల ఉన్నప్పుడు అది అనేక రకాలుగా ఉపయోగపడుతున్నది. పోడా, కిల్లీ, బీడి, మిఠాయి వర్తకులు బహ్మాండమైన ఒక భవనాన్ని ఈ వైద్య సదుపాయంకోసం వచ్చిన కుటుంబాలు ఉండడంకోసం ఏర్పాటు చేశారు. అలాగే అనేకమంది ధర్మాత్ములు అనేక భవనాలను బందరులో కట్టడం జరిగింది విశాలమైన ప్రాంతం గుణదలలో ఉన్నప్పుడు బెజవాడ వరకు కాకుండా ఆ వైశాల్యంలో అక్కడున్న వదాన్యులు ఎన్నో భవనాలుకట్టి చుట్టుప్రక్కల గ్రామాలనుంచి వచ్చిన ప్రజానీకానికి సకల హంగులు సమకూర్చేవిధముగా వారు సత్రాలు కట్టడానికి వీలవుతుంది. అందుచేత యిప్పుడున్న హాస్పిటలు నిన్న చలపతిరావుగారు సజెస్టు చేసినట్లు E. S. I వారు అభివృద్ధి చేస్తున్నారు. వారికి hand over చేసి యికముందు పెట్టబోయే యావత్తు పెట్టుబడిని గుణదలలో పెడితే గ్రామీణ ప్రజానీకానికి, అర్బన్ ప్రజానీకానికి ఉపయోగంగా ఉంటుంది. కాబట్టి నేను మరొకసారి దీనిగురించి ప్రభుత్వంవారికి విన్నవిస్తున్నాను. బందరులో హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్ చాలా జీర్ణావస్థలో ఉంది. నా చిన్నతనం నాడు కళాశాలలో చదువుకొనేటప్పుడు చూచిన భవనం సర్జరీవార్డు ఉంది. అది యీనాడు అభ్యుదయ పంథాలో దేశాన్ని పురోగమింప చేసుకొని ఎన్నో కళాశాలలు ఎన్నో వనరులు క్రొత్త పోకడలు పోయే రోజులలో ఆ భవనం చాల అర్థరహితముగా ఉంది. దానిని పునర్నిర్మాణం చేయడానికి కానీయండి, యితర కార్యాలకు కానీయండి రెండు లక్షలు అక్కడ వెచ్చింప బోతున్నామని మంత్రిగారు ప్రసంగంలో చెప్పినందుకు ప్రత్యేకించి వారిని అభినందిస్తున్నాను. ఈ విషయంలో శ్రద్ధతీసుకున్న ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. జిల్లా

ప్రజాసీకంయొక్క కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నాను. అయితే అధ్యక్షా యివన్నీ ఒక ఎత్తు తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సు గురించి చెప్పాలి. ఏదో పెండ్లికుమారుడిని అరుంధతి నక్షత్రాన్ని చూడమంటే నాకు అరుంధతి కనిపించలేదుగాని 600 రూపాయిలు అప్పు కనిపిస్తున్నది అన్నాడు" అని ఒక లోకోక్తి ఉంది. తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సు చాలా శోచనీయమైనస్థితిలో ఉన్నాయి. అది యిదివరకు రూరల్ డిస్పెన్సరీస్ జిల్లా బోర్డుచేత నిర్వహించబడుతున్న తరువాత చేపట్టడం జరిగింది. ఉదాహరణ చెబుతున్నారు. ఒక్క ఊరు హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సు విషయం, 1964-65 సంవత్సరంలో మొన్న ఫిబ్రవరిలో నేను తీసుకున్న లెక్కలు, అధ్యక్షా, 600 రూపాయిలు గత సంవత్సరం మందులకోసం వెచ్చించారు మామూలు ప్రతి సంవత్సరం రెండువేల రూపాయిలు యిస్తున్నారని నాకు తెలిసినది. అయితే మధ్యలో కొంత కోత చేయడం జరిగింది. Emergency లో అని చెప్పినారు. ఆ కారణంచేతనో ఏ కారణంచేతనో తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులో మామూలుగా రెండువేల రూపాయిలు చాలదని బాధపడుతున్న సందర్భంలో 600 రూపాయిలు మాత్రమే మంజూరు గురించి గత సంవత్సరం ఖర్చుపెట్టడం చాలా వ్యాదయవిదారకమైన విషయం, అధ్యక్షా ఒక సెకండ్ గ్రేడ్ ఆఫీసరు ఉన్నాడు అయనకు యిరవైనలుగురు పంటి రెండునెలల జీతం క్రింద ఖర్చుపెట్టేటంత కూడా మందులకోసం ఎచ్చించడంలేదు. 8 బెడ్స్ ఉన్నాయి పోనీ patients ఏమైనా తక్కువా అంటే రోగాలకు మాకేమీ కొరత లేదు. అధ్యక్షా సగటున ప్రతిరోజు 100 మంది వస్తున్నారు. సంవత్సరముమీద 70 వేల మంది రోగులు అవుతున్నారు. 70 వేల మందికి 2 వేల రూపాయలు తక్కువ అనుకోటూవుంటే 600 రూపాయిలు—ఫిబ్రవరిలో తీసుకొన్న లెక్కలు అధ్యక్షా హెల్తు సెంటర్సుకాని, ఇటువంటి హాస్పిటల్సులో కొంత అభివృద్ధి చేస్తున్నాము అంటున్నారు. తాలూకా నడిబొడ్డులో వున్నది. 8 beds వున్నవి. ఇది 1959 లో తీసుకొన్నారు 8 beds, 600 వేల రూపాయిల మందులు, ఇటువంటి శోచనీయమైన స్థితినుంచి వీటిని తప్పించి, బిల్డింగ్సు అభివృద్ధిపరచడము కాకుండా,—కలరా ప్రతి సంవత్సరముకూడ వస్తోంది. పంటల కాలములో అనేకమంది ఇతరప్రాంతాలనుంచి కూలి నాలి కోసము వస్తూవుంటారు. ఆటువంటి చోట్ల కలరా వస్తోంది. పంచాయితీబోర్డువారు ఏదో దయా ధర్మముగా sheds వేస్తూవుంటే వరదలకో, అధిక వర్షాలకో పడిపోతూవుంటాయి. ఆరోగ్యశాఖా మంత్రిగారు ఆ హాస్పిటల్‌కి వచ్చి ఆ కలరా రోగులను చూసివెళ్ళారు అందువల్ల వారికి నా కృతజ్ఞత తెలుపుకొంటున్నాను. Health Survey and Planning Committee వారు ఇటువంటి హాస్పిటల్సులో కనీసము 30 నుంచి 50 వరకు beds వుండాలని సూచన యిచ్చారు. అంతవరకు కాకపోయినా వున్న పరిస్థితులలో రెట్టింపు అయినాచేసి, మెరుగుపరచవలసినదిగా మనవి చేస్తున్నాను. T. B. విషయములో ప్రత్యేక శ్రద్ధచూపి, కొన్ని అభివృద్ధికరమైన సూచనలు చేసినందుకు అభినందిస్తూ, ఈ అవకాశము నాకు యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

(శ్రీ) బి. రాములు (చొప్పదండి):— అధ్యక్షా, ఆరోగ్యశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. మెడికల్ కాలేజీ నిజామాబాదులో నెలకొల్పుతున్నందుకు, ముఖ్యమంత్రిగారికి, ఆరోగ్యశాఖామంత్రిగారికి నా కృతజ్ఞత తెలియపరచుచున్నాను Blocks reorganise జరిగిన తదుపరి ఒక లక్ష జనాభాకు ఒక హెల్తు సెంటరు మాత్రమే వున్నది అట్టి హెల్తు సెంటర్సుకు డాక్టర్సును ఎవరినైతే నియమిస్తున్నారో వారు అక్కడవుండి పని చేయడములేదు సిటీస్‌లోను, టౌన్సులోను వుండాలనే మనస్తత్వము డాక్టర్సుకు వుంది ఏ ఆరోగ్య కేంద్రానికి వెళ్ళినా ఎంతోమంది రోగులు బాధలుపడి వస్తున్నారు గ్రామాలలోవున్న హెల్తు సెంటర్సులో డాక్టర్సు వుండడములేదు. ఇది చాల శోచనీయమైన విషయం. మంత్రిగారు తగు చర్య తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

కరీంనగర్ 16 లక్షల జనాభా కలిగిన జిల్లా. అక్కడున్న సివిల్ హాస్పిటల్‌ను మంత్రిగారు 2సార్లు వచ్చి visit చేశారు చాలమంచి భావాలతో ఇక్కడకు వచ్చారు దాని అభివృద్ధికి ఎంతయినా తోడ్పాటు ఇస్తాము అని హామీ యిచ్చారు. రోజుకు 1000 మంది రోగులు వస్తూవుంటారు. 16 లక్షల జనాభావున్న జిల్లా హెడ్ క్వార్టరు హాస్పిటల్‌కి మందుల కొరకు 70 వేల రూపాయలు మాత్రమే allot చేశారు రోజూ 1000 మంది రోగుల వరకు మందుల కొరకు వస్తూవుంటారు. ఏదో ఎర్రనీరు యిస్తూవుంటారు. అని ఎంతోమంది complaint చేస్తూవుంటారు బిల్డింగ్సు నిర్మాణము కొరకయితేనేమి, ఉద్యోగుల వేతనాలకయితేనేమి మొత్తము 8 కోట్ల రూపాయలు, 8 కోట్లు ప్రజారోగ్యము గురించి ఖర్చు పెడుతున్నట్లు మంత్రిగారిచ్చిన నివేదికలో వున్నది కరీంనగర్ జిల్లా పెద్ద జిల్లా. అందువల్ల జనాభాను దృష్టిలో పెట్టుకొని జనాభా నిష్పత్తిలో డబ్బును మందుల కొరకు కేటాయించాలని కోరుతున్నాను. చాల జిల్లాలలో beds రెండింతలు చేసినట్లుగా మంత్రిగారి నివేదికలోవుంది. మా జిల్లాలో beds పెంచినట్లుగాలేదు. ఇక్కడ కూడ beds పెంచుతారని ఆశిస్తున్నాను కరీంనగర్ టౌన్ మధ్యలో ఒక టి. బి ఆసుపత్రివుంది. ప్రజలు ఆ ఆసుపత్రికి దగ్గరగా పోవలసివస్తున్నది. హైదరాబాదులో టి బి. హాస్పిటల్ సిటీకి దూరముగా ఎర్రగడ్డలోవుంది. అలాగే అక్కడ కూడ గ్రామము బయట పెట్టే లాగానికి మంత్రిగారు చర్యతీసుకోవాలని ప్రార్థిస్తున్నాను. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్సులో 50 beds నుంచి 500 వరకు పెట్టాలని, తాలూకా కేంద్రాలలో 30 నుంచి 50 beds వరకు పెట్టాలని ప్లానింగు కమిటీ వారు నివేదిక యిచ్చినట్లుగా మంత్రిగారు తమ note లో వేర్కొన్నారు. ఒక పాలసీ ప్రకారము ప్రభుత్వము నడవాలి. కరీంనగర్ జిల్లాలో మెట్‌పల్లి తాలూకావుంది. ఇంతవరకు అక్కడ హాస్పిటల్ లేకపోవడము చాల ఆశ్చర్యముగావుంది. 4వ ప్రణాళికలో 700 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నపుడు ఈ ప్రణాళికలో అయినా మెట్‌పల్లి తాలూకా హెడ్ క్వార్టర్సులో హాస్పిటల్‌ను పెట్టడానికి చర్యతీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ అవకాశము యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెల్పుతూ విరమిస్తున్నాను.

శ్రీ బి. లక్ష్మీకాంతరావు(ఇందుర్తి)—అధ్యక్షా, ఆరోగ్య శాఖా మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండును బలపరుస్తూ 1, 2 సూచనలు చేయదలచుకొన్నాను. G C I.M students గురించి, House surgeons గురించి విశ్వనాధంగారు విపులముగా శలవిచ్చారు. గత బడ్జెటు సమావేశములో కూడ విద్యార్థులు ఇక్కడకు వచ్చి, వారి కోర్కెలు తెలియచేసి మంత్రిగారికి, ముఖ్య మంత్రిగారికి చెప్పుకొనడము జరిగింది కాని ఇంతవరకు దాన్ని గురించి విచారణ జరగనట్లు, వారికి తగిన సదుపాయాలు కలిగించనట్లు తోస్తున్నది ఇ సుందు అయినా ప్రభుత్వము చర్యతీసుకొంటుందని ఆశిస్తున్నాను. Ho sc surgeons కి ప్రస్తుతము 120 రూ॥ లు మాత్రమే అలవెన్సు ఇస్తున్నారని, ఇంకా కొంత ఎక్కువచేయాలని ఆందోళన జరుపుతున్నారు. మన పరిసర రాష్ట్రమైన బొంబాయిలోను, ఢిల్లీలోను 150, 200 రూ. ల వరకు ఇస్తున్నట్లు తెలుస్తున్నది. అందువల్ల మనకు దగ్గరగా వున్న బొంబాయిలో వున్న పద్ధతినే మన దగ్గర అమలు పరచాలని మనవిచేస్తున్నాను.

ఆయుర్వేదము గురించి ఎన్నోసార్లు చెప్పడము జరుగుతోంది. దానిని ప్రోత్సహించాలని పదే పదే చెబుతున్నాము. వరంగల్లులో వున్న ఆయుర్వేద కాలేజీ గురించి, హైదరాబాదులో వున్న ఆయుర్వేద కాలేజీ గురించి, వాటి బిల్డింగ్సు గురించి కాని ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నట్లు కన్పించడములేదు, తగిన శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

తరువాత, ఈ బ్లాకులలో ప్రైమరి హెల్త్ సెంటర్స్ పెట్టారు, గ్రామీణప్రజలకు వైద్య సదుపాయాలు కలుగచేయాలని కాని ఇక్కడ పరీక్షలో పాస్ అయిన విద్యార్థులను వెంటనే గ్రామాలకు పంపుతున్నారు. వారి ఎడ్మినిస్ట్రేషన్ అనుభవం లేకపోవటంవల్ల— హైదరాబాదులో చదువుకొని వెంటనే గ్రామాలకు వెళ్ళి పనిచేయాలంటే ఇబ్బందిగా వుంది కాబట్టి నా సూచన ఏమిటంటే కనీసం మూడు సంవత్సరాలైనా వారు జిల్లా హాస్పిటల్స్‌లో పనిచేసి పర్వాటు చేసి సీనియర్ డాక్టర్స్‌ను ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో పనిచేసేటట్లు పంపితే వారు బాగా నడపగల్లుతారు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో లేడి మెడికల్ డాక్టర్ వుండటం అవసరం ఇప్పుడు ఒకరే డాక్టర్ వుంటున్నారు. ప్రొద్దున క్యూరిటి సైడ్, సాయంత్రం ప్రివెన్టివ్ సైడ్ పనిచేస్తూ వుంటాడు. ఇక ప్రతి చిన్న విషయానికి జిల్లా హాస్పిటల్‌కు పంపటం జరుగుతున్నది. ఏ మైక్రోస్కోపు, కాని లేబొరేటరికాని లేకపోవటంవల్ల ఏ పరీక్ష కావాలన్నా జిల్లా హాస్పిటల్‌కు పోవలసిన పరిస్థితి వుంది. ఈ పరిస్థితిని తొందరలో తుదముట్టించటం మంచిది. హాస్పిటల్స్‌లో ఓవర్ క్రౌడింగ్ వుంటున్నదని గౌరవ సభ్యులు చాలామంది మనవి చేశారు. అది నిజమే. ఎంప్లాయ్‌మెంటు సర్వీస్ ఇన్స్యూరెన్స్ స్కీము వుంది. కార్మికులవద్ద కొంతడబ్బు తీసుకొని వారికి ప్రత్యేకంగా వైద్య సదుపాయం కలుగచేయాలని ఆ స్కీము పెట్టారు ఇతర దేశాలలో ఒక పద్ధతి వుంది. కార్పొరేషన్‌వారు బీదలకు స్కాలర్‌షిప్స్ ఇచ్చి ప్రత్యేకమైన డాక్టర్స్‌ను పర్వాటు చేసి, వారికి ప్రత్యేకమైన వైద్య సదుపాయాలు కలుగచేస్తున్నారు. కార్పొరే

షన్ వారు డిసర్వింగ్ పర్ సన్ అయిన డాక్టరును చేస్తారు అలాగే— వారిద్వారా ఈ స్కీముక్రింద వైద్య సదుపాయం కలుగచేసి స్పెషల్ కేసెస్ వుంటే పెద్దపెద్ద హాస్పిటల్స్‌లోని స్పెషలిస్ట్స్‌ను రిఫర్ చేసే ఏర్పాటు కలుగచేస్తే పెద్ద హాస్పిటల్స్ లో కొంత రద్దీ తగ్గుతుంది కనుక దీనిగురించి ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. మన దేశీయ వైద్యాన్ని ప్రోత్సహించటానికి Indian Board of Medicine వుంది. దానికి కొంత కేటాయింపు జరుగుతున్నది. బ్లాకులకు, జిల్లాలకు కొద్దిగా జరుగుతున్నది. ఈ కార్యక్రమాన్ని విరివిగా కొనసాగించటానికి ఆయుర్వేదంలో అనుభవం సంపాదించినవారిని కనీసం కొన్ని group of villages కు ఒక్కొక్కరినైనా ఏర్పాటు చేయగల్గితే వారికి వైద్య సదుపాయం కల్గించిన వారవుతారు ప్రైవేటు ప్రాక్టీసు గురించి చాలామంది గౌరవసభ్యులు చెప్పారు. సూపరింటెండెంట్స్, పెద్ద పెద్ద డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు చేయకుండా వారికి ఏదైనా ఎలవెన్స్ ఇచ్చి ఆపుచేయిస్తే బాగుంటుంది. సివిల్ సర్జన్స్, స్పెషలిస్ట్స్ ప్రైవేటు ప్రాక్టీసు చేయకుండా చేయటం చాలామంచిది, కనీసం కన్‌సల్టేషన్ చేసే పద్ధతికి కూడా స్వస్తి చెప్పినప్పుడే దానిని తుదముట్టించినట్లు భావించటానికి వీలుంటుంది కాబట్టి ఈ విషయాలన్నీ ఆలోచించాలని మనవి చేస్తూ సెలవు తీసి కొంటున్నాను.

డాక్టర్ కె నాగన్న (అచ్చంపేట) —అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన Health & Medical demand ను బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచాను. మనదేశంలో ఆరోగ్యం వైద్యం అన్నవి చాలా ముఖ్యమైనవి. మన రాష్ట్రంలో వైద్య విధానం 10 సంవత్సరాలనుండి దినదినాభివృద్ధి చెందుతున్నందకు ఈ ప్రభుత్వాన్ని కొనియాడక తప్పదు ప్రతి సంవత్సరం ఎక్కువ కాలేజీలు ఏర్పాటు చేయటం, ఎక్కువమంది డాక్టర్లు తయారు కావటం చాలా శుభదాయకం. ఇందుకు మన ఆరోగ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. డాక్టర్లు కాలేజీలు ఎక్కువ అవుతున్నా మారుమూల గ్రామాలకు వైద్య సదుపాయం లభించటంలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో అచ్చంపేట తాలుకాలో 3 హాస్పిటల్స్ వున్నాయి. అచ్చంపేట ప్రాపర్‌లో ఒకటి, అమ్రాబాద్‌లో ఒకటి లింగాలలో ఒకటి వున్నాయి. కాని అక్కడ డాక్టర్లు లేరు. లింగాలలో ఈ సంవత్సరమే వేశారు. అమ్రాబాద్ కొండప్రాంతం. చుట్టూ 16 మైళ్ళవరకు వెంచులు, లంబాడీలు వుండే ఏజన్సీ ప్రాంతం. అక్కడ డాక్టర్ లేకపోవటం చాలా శోచనీయం— సంవత్సరం క్రితం ఆక్కడ ప్రజల తరఫున మహజరు మంత్రిగారికి అందచేశాము. మంత్రిగారు తప్పక చర్య తీసికొంటామని సెలవిచ్చారు. 3 నెలల వరకు చూసి తరువాత Director of Medical Services ఆఫీసులో ఎప్పాయింట్‌మెంట్ సెక్షన్‌లో విచారించాము. మేము చేసేది ఏమీ లేదు, జిల్లా మెడికల్ ఆఫీసరుకు కోటా allot చేస్తాము, వారే చేయాలని చెప్పారు అక్కడ విచారించాము. అదిగో, ఇదిగో అంటూ రెండు హాస్పిటల్స్‌లోనూ డాక్టర్‌ను వేయకుండా వున్నారు డాక్టర్లు అభివృద్ధి అవుతున్నా, సమయానికి హాస్పిటల్స్‌లో డాక్టర్లు లేకపోవటం ప్రజల ఆరోగ్యానికి భంగకరం అని మనవి చేస్తున్నాను. కొంతకాలం రిటైర్డ్ డాక్టర్ ఒకరు పనిచేసి వెళ్ళిపో

యారు. వారు రెండు హాస్పిటల్స్ చూసుకోవలసివచ్చేది. డాక్టర్ల కొరత వుండటానికి కారణం ఏమిటో తెలియకుండా వుంది భారతీయ వైద్య విధానాలు, ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, ప్రకృతి వైద్యాలను ప్రోత్సహిస్తారని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఆయుర్వేదంలో ప్రవీణత పొందిన వారు. రిజిష్టరు అయిన డాక్టర్లకు పంచాయితీలలో ఎప్పాయింట్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతారని ఆశిస్తున్నాను. ముఖ్యంగా M.B.B.S. డాక్టర్లు పల్లెటూర్లకు వెళ్ళి పనిచేయురు. వారికి కార్లు కావాలి ఎన్నో సౌకర్యాలు కావాలి. హెల్త్ సెంటర్స్‌లో పనిచేసే డాక్టర్లు మూడునెలలకోసారు మారుతారు. అందువల్ల ప్రభుత్వం మానినదే మందు, వుండినదే వూరు అన్న మాదిరిగా ప్రజల ఆరోగ్యాన్ని బాగుచేయటానికి అన్ని వైద్యాలను ప్రోత్సహించాలి. అంశె, ముఖ్యంగా ఇప్పుడు చూడండి. మన Indian Medicine Department మన ప్రభుత్వ దృష్టిలో ఉన్నది. వడుస్తున్నది అక్కడ గదో వైద్యులు, ఓ ర్డర్లు లైనవారు అనుభవజ్ఞులు registration పొందుతున్నారు అటువంటి వైద్యులను Rural Dispensaries కు, ప్రతి Village కు, పంచాయతీలకు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం గురించి ఒక వైద్యశాల, ఒక school, ఇవి అవసరం. ఇప్పుడు ఈ Indian Medicine ద్వారా Joint Rural Dispensaries పెట్టారు. కాని వారికి తగినంత వేతనాలు లేవు. వాళ్లు పని చేసేతే నిచాలేదు, అందులో 10 రూపాయలు, 20 రూపాయలు మందులకు కేటాయించడం, దీనివల్ల ఏపని ప్రయోజనం లేకపోవడం జరుగుచున్నది. ఆ విధంగా కాకుండా, వాటిని బాగా అభివృద్ధిచేసి, వాళ్లకుకూడా తగు ప్రోత్సాహం ఇస్తారని ముఖ్యంగా కోరుతున్నాను

Dr. N. Satyanarayanarao (Ramachandrapuram) :—Mr. Speaker, Sir, and fellow-brothers, in the very small time—

Mr Deputy Speaker —You may only address the Chair; no fellow-brothers

Dr. N. Satyanarayanarao.—Excuse me, Sir I do not know Respected Speaker, Sir, as the time at my disposal is very short, I cannot set out my views definitely and expressly I shall therefore only briefly touch upon them.

Medical subject is a very important subject, as we all know, but the money allotted every time, in my opinion, is very small The Health Minister will do well to fight for more money on each and every occasion Of course, there is expansion in the matter of development of colleges and allotment of more seats to students and nursing classes, etc., etc, but the benefits have not reached the villagers. At one time, Dr Radhakrishnan, our worthy Vice-President, said that it is essential that adequate medical facilities are made available to rural areas; if it is not done the condition of the country as a whole will. So, the improvement of the health of the nation is a very

important subject Primarily, if you take only one point into consideration, that will satisfy most of the needs, that is, the men in the farthest-most villages do not know the value of the elementary principle of balanced diet If the services of the social workers are put into use and they are deputed to all the villages to teach what a balanced diet is, much of these diseases will be prevented At least the housewives must be well educated as to what food they have to select with the money they can provide for their family. So, I would suggest that a proper machinery must be set up by way of social workers or any other organisation to go to the villages and teach what a balanced diet is Balanced diet will go a long way in the prevention of most of the diseases that are now prevalent

Secondly, the doctors that are now coming out must be made compulsorily to work in the rural areas for some time at least. For that purpose, some elementary things are necessary, by way of a comfortable living, by way of facilities for the education of their children and then easy approach to these places

Nextly, I wish to state that for establishing a Welfare State, proper health-care covering every citizen is a natural and essential factor in achieving the goal It is a big problem and it must be done either by a national scheme or by a voluntary prepared health insurance scheme. In this matter, the service of a general medical practitioner is very important and he has a great part to play. Because of his very intimate knowledge of the family, he knows their economic condition and other conditions and he can give proper advice, he is the only man in whose power it lies to deliver the goods and provided his services are properly utilised with a degree of imagination by paying him adequate amount he could ensure adequate medical care for large number of people This could be done by starting a scheme of voluntary prepared health insurance.

Coming to the question of medical education, the same language question crops up here also which is now burning the whole country. In all the medical institutions, only one language and one set of terms must be used or else there will be great difficulty in scientific progress and national integration Another thing which I want to submit is that the period of internship for all these graduates is not purposeful in my opinion because it is not well-planned In order to provide a responsible character for an internee, all non-teaching hospitals should be made use of, that means, elective courses in medicine, surgery, gynecology, obstetrics, etc, must be run for the internees, wherever it is possible

Coming to the particular diseases, of course, by way of some of these organisations, we are able to control malaria, filaria, tuberculosis and leprosy to a great extent but the one thing that is now confronting the whole nation especially in South India is cancer and that too cancer of the throat and mouth An early diagnosis will facilitate and prevent many of the deaths, for want of early diagnosis is the cause of many of the deaths According to the latest development, an electronic microscope will enable diagnosis of early cases of cancer. So, I would request the Government to purchase an electronic microscope, and instal it at least in Hyderabad.

Then, Sir, the subject of anaesthesia is not well-developed in this country Of course, we are not going into the pre-anaesthetic stage when fortitude, force and fainting came to the rescue of the patient who came under the knife of the surgeon. So, anaesthesia must be given careful attention in our hospitals Another important thing is dental care Lack of dental attention is the cause for many of the diseases, as we all know The dental college students must be given admission to these condensed courses of MBPS so that they will have an all-round knowledge of the other physiological conditions

Coming lastly to family planning, the main factor is family planning either falls or succeeds at the village level· people do not know what family planning is So, they must be first well educated as to what family planning is by these social welfare organisers. Then tubectomy and vasactomy are being done but the results are not encouraging Of course, in Japan, by legalising abortion, they have reduced the birth rate to a certain extent, but in India it is a problem Government have to carefully analyse the whole subject and introduce it. It seems to me that the introduction of cheap contraceptives will go a long way in reducing the population. For this propose, a factory to prepare cheap contraceptives and distribute them to all the villages is a very important factor. Another thing is by a general survey it has been found that people like oral contreceptives rather than undergoing operation for which so many religious things come in the way. So, manufacture of cheap oral contraceptives by establishing suitable factories is a matter which calls for urgent consideration

Thank you, Sir, for the opportunity given to me

(శ్రీ పి. గున్నయ్య — అధ్యక్షా,—ఈ డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తూ తమద్వారా కొన్ని విషయాలు విన్నవించుకొంటున్నాను. ఆరోగ్యమే మహా భాగ్యం అని ఎన్నో శతాబ్దాలనుంచి పెద్దలు చెబుతున్నారు. అటువంటి ఆరోగ్యానికి సంబంధించినటువంటి ఇలాంటి డిమాండుకు చాలతక్కువ కేటాయింపు చేశారు దీనికి పూజ్యులు ముఖ్యమంత్రిగారు ఇంకా ఒక కోటి రూపాయలైనా హెచ్చు చేయాలని ప్రార్థిస్తున్నాను. కోట్లకొలది రూపాయలు ప్రజలనుంచి తెచ్చి వైద్య విద్యకు ఖర్చు చేసి విద్యార్థులను తయారుచేస్తున్నారు. వారు వైద్య విద్యను చదువుకొన్న తరువాత ఏ విధంగా డబ్బు సంపాదించుకోవాలనే ఉద్దేశముతోనే ఆ వృత్తిలో ఉంటున్నారు ప్రతి డాక్టరుకూ కనీసం రూ. 25 నుంచి రూ. 100 లు ఇచ్చినవారికే హాస్పిటలులో చేర్పు ఉన్నది లేనివారికి లేదు. డాక్టర్సు జిల్లాలెవేల్‌లోగాని, రాష్ట్ర లెవెల్‌లోగాని చాలమంది ఆఫీసర్లుఉన్నారు ప్రమోషన్సు విషయంలో అక్కడ తీసుకొని ఇక్కడ ఇచ్చిన వారికి ప్రమోషన్సు వస్తున్నవి. హాస్పిటల్సులో చిటీలు డబ్బుగల వారికి దొరుకుతున్నవి, బీదవారికి లేవు. ఇంకా శానిటరీ ఇన్స్ పెక్టర్సు ఎంతో విపరీతమైన అవినీతి చేస్తున్నారు. చాలమందికి ప్రమోషన్సు వస్తున్నవి. ఎవరైతే హెచ్చులంచం తీసుకుంటున్నారో వారికి ప్రమోషన్సు వస్తున్నవి. ఈ శీతాకాలంలో ఈ అరాచకాన్ని తొలగించి దేశాభ్యున్నతికి తోడ్పడతారని ప్రార్థిస్తున్నాను.

దేశంలో పిల్లలు ఇట్లా పుట్టగానే అట్లా జబ్బులు వస్తున్నవి పిల్లల హాస్పిటల్సు ఎక్కువ నిర్మాణం చేయాలి. కనీసం 1 వెయ్యి మంది పిల్లలను చేర్చుకొనుటకు వీలుగా స్వల్ప ఖరీదుతో నిర్మాణం చేయించాలి డైరెక్టర్సు, ఉన్నత అధికారులు ఏమి చేస్తున్నారంటే 1 లక్ష రూపాయలు ఇస్తే ఒక రూమే సిమెంటు మీద సిమెంటు, రేకులమీద రేకులు వేసి కట్టిస్తున్నారు. 1 లక్ష రూపాయలు ఇస్తే 500 మంచాలు కలిగిన హాస్పిటల్ స్వల్ప ఖరీదుతో వెడ్సు వేయించాలి. రోగులుకూడ ఎక్కువ అవుతున్నారు. డాక్టర్సు శ్రద్ధగా చూచుట లేదు నా ఉద్దేశం డాక్టర్సు అంతా ఈ విధంగా డబ్బుకు ఆశ పడుతున్నారు కాబట్టి ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్స్ హాస్పిటలులోనూ లేడీ డాక్టర్సుకే ఎక్కువ ప్రిఫరెన్సు ఇచ్చి నియమించాలి. స్త్రీలకే డాక్టర్సుగా ప్రమోషన్సు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. వైద్య విద్యార్థులు కూడ 10 ఏళ్ల వరకు ప్రజా సేవచేయటానికి గ్రామ లెవెల్‌లో ఉద్యోగం చేయడానికి వప్పుకుంటేనే మెడికల్ సీటు ఇస్తామనే కండిషన్ పెట్టాలి. లేకపోతే ఏ కండిషన్సు లేకుండ స్త్రీలకు సీట్సు ఇచ్చి వైద్య విద్య అభివృద్ధి చేస్తే ఏవిధంగా నయితే తల్లులు పిల్లలను పెంచుతారో ఆవిధంగా ప్రజాసేవ చేస్తారు. బ్రహ్మానందరెడ్డి గారు పరిపాలనలో స్త్రీలు ఎంతో ముందుకు వస్తున్నారు మన పరిపాలనలో స్త్రీలు పిల్లలు ఎంతో సంతోషంగా ఉన్నారు ఎందుకంటే మంచిలు కొనుక్కోలేక పోతున్నారు మేము ఇక్కడ ఇంజెక్షన్ కొంటే రూ 5 లు, 5 పైసల ఇంజక్షన్ కూడ ఉన్నది. రూ 25 ల లంచం తీసుకొన్న డాక్టరు 5 పైసల ఇంజెక్షన్సు ఇస్తున్నారు దేశం ఎలా బాగుపడుతుంది? ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి మందులమీద టాక్సు రద్దుచేసి దేశాభ్యుదయానికి తోడ్పడండి ఇది ప్రజల తాలూకు డబ్బు. నూటికి 70 మంది ఎవరైతే వేదవారున్నారో అలాంటి వారికి మంచి మందులు ఇచ్చి వారి ఆరోగ్యాన్ని కాపాడి ఈ దేశాన్ని బాగు పరుస్తారని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

ప్రతి గ్రామంలో పల్లెలో గౌ. మంత్రులు, మనం, ఓట్లు తీసుకున్నాము. గ్రామాలలో స్త్రీల సంక్షేమం మనం ఎక్కువ శ్రద్ధతో చూడాలి. గ్రామాలకు లేడీ డాక్టరు గాని, మంత్రసానిగాని ఎవరూ వెళ్లరు. ఎక్కడైనా పెద్ద పెద్ద పట్టణాలలో ఉంటున్నారు రాష్ట్రంలో ఉన్న 7 లక్షల గ్రామాలకు వేలాది డాక్టర్సు కావాలి స్త్రీలలో ఈ విద్యను ఎక్కువగా అభివృద్ధి చేసి ప్రతి గ్రామంలో డాక్టరు ఉండేట్లు చేస్తారని ప్రార్థిస్తున్నాను.

పోస్టు గ్రాడ్యుయేట్ హాస్పిటల్సు తక్కువ ఉన్నవి విశాఖపట్టణం, గుంటూరు మొదలైన చోట్ల నాలుగయిదు పెట్టండి. పాత పట్టణం తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటలు గవర్నమెంటు తీసుకున్నారు. అక్కడ మూడున్నర లక్షల జనాభా కలిగిన ప్రాంతానికి తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటలు కొసన ఉన్నాము వేజన్సీ ప్రాంతం కనీసం అక్కడ 100 మంచాలైనా వేయించాలి హిరమండలం అలాంటిదే గుమ్మలక్ష్మీపురం అట్లాంటిదే. అక్కడ హాస్పిటల్సు, మంచాలు ఎక్కువచేసి, డాక్టర్సు లేని చోట్ల డాక్టర్సును వేసి వెనుక పడిన ప్రాంతాలవారికి వైద్య సదుపాయం కలుగజేయాలని కోరుతున్నాము.

లంచాలు తీసుకోనటువంటి డాక్టర్సు కూడ ఉన్నారు. శాసన సభ్యుల హాస్టలలో డాక్టరు ఖాన్‌గారు, మూడేళ్ల నుంచి 300, 400 మంది సభ్యులకు ఎంతో సేవ చేస్తున్నారు. అలాగే విశాఖపట్టణంలో రఘునాధం అనే సూపరిం టెండెంట్ ఇప్పుడు ప్రిన్స్‌పాల్ అయినారు. వారిలో కరప్షన్ లేదు. అటువంటి డాక్టర్సుకు ప్రమోషన్సు ఇవ్వాలిగాని అవతల తీసుకుని ఇవతల ఇచ్చేవారికి ప్రమోషన్ ఇవ్వకూడదని, మా సభ్యుల గౌరవాన్ని, ప్రభుత్వ గౌరవాన్ని కాపాడుతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎ. సర్వేశ్వరరావు — అధ్యక్షా, ఆరోగ్య శాఖా మంత్రిగారు ఒక వివరణ అసెంబ్లీకి సమర్పించారు. ఈ వివరణలో ఏది ఎలా ఉన్నా చక్కటి తెలుగు భాషను మాత్రం ఉపయోగించినందుకు వారిని అభినందించక తప్పదు. ఆ వివరణలో ఏ శాఖాకు ఎంత డబ్బో, మెడికల్ సైడ్ ఎంతో, ప్రజారోగ్యానికి ఎంతో ఈ కోటానుకోట్లు ఏ విధంగా ఖర్చు పెట్టుతున్నారో ఆ వివరాలు చక్కగా ఇచ్చారు ఇటువంటి గ్రంథం అన్ని స్కూల్సులో పాఠ్య గ్రంథంగా పెట్టితే జనానికి బహుళ ప్రచారము జరిగి ఈ గ్రంథం ద్వారా కనీసం మనస్సుకు సంతృప్తి కలగటానికి అవకాశం ఉంటుంది. రోగికి మనస్సుకు సంతృప్తి కలిగిన నాడు సగము రోగము పోవడానికి అవకాశం ఉంటుంది, ఖర్చు తగ్గటానికి అవ కాశం ఉంటుంది ఈ స్టేటుమెంటు బహుళ ప్రచారంలోకి తెస్తే ఒక రకమైన ఉపయోగం ఉంటుంది. కనుక ఇది ప్రచారానికి ఉపయోగించాలని సూచిస్తున్నాము.

ఇక ఇందులో కేటాయింపులు చూచినప్పుడు, ఇదివరకుటికంటె 1.22 కోట్లు వైద్యానికి అధనంగాను, ప్రజారోగ్యానికి 1.25 కోట్లు ఖర్చు పెట్టుతున్నా మని చూపించారు. ఆరోగ్యాన్ని, ఈ వైద్య సమస్యను సంపూర్ణంగా, సమగ్రంగా చూడకుండ, ఈ విధంగా నామమాత్రంగా పెంచుతున్నామని తృప్తి చెందితే ఈ సమస్యా పరిష్కారానికి అవకాశం కనిపించదు.

ఈ దృష్ట్యా మందుల ధరలు పెరగటానికి అవకాశాలు ఉన్నవి. బిల్డింగ్స్ యొక్క కాస్ట్ ఆఫ్ మెటిరియల్ పెరుగుతున్నది. జనాభాకూడ పెరుగుతున్నది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొన్నప్పుడు యీనాడు అధికంగా కేటాయించిన మొత్తము అంత పెద్దగా చెప్పుకోటానికి అవకాశం లేదు. కొన్ని కొన్ని హాస్పటల్స్, వైద్యపరికరాల విషయం వచ్చినపుడు, డబ్బు తక్కువగాఉంది, పెంచు మొత్తం కేటాయించటం చాలా అసంభవంగా ఉంది అని మంత్రిగారు చెబుతూ ఒక రకంగా సంతృప్తి పడుతున్నారు. ఈనాడు మందుల ఖరీదు చాలా పెరుగుతున్నది మందులు పెరగటానికి పూర్తిగా మనమే బాధ్యులమని అనుకోవటానికి వీలులేదు కొంత కేంద్ర ప్రభుత్వం పైనకూడ ఆ బాధ్యత ఉంది. డ్రగ్ పేటెంట్స్‌యాక్టు అని ఒకటి ఉంది. ఈ యాక్టు ఎంతకాలమైతే దేశంలో అమలులో ఉంటుందో అంతకాలం దేశానికి అరిష్టమని చెప్పకతప్పదు. ప్రపంచదేశాలలో పేటెంట్ యాక్టు ఉన్నదో, ఆయా దేశాలలో యీ పేటెంట్ ఉన్నవల్ల ప్రోప్రయిటర్స్ తమ ఇష్టం వచ్చినట్లు మందులు అమ్ముతున్నారు. అమ్మటంవల్ల మందుల ధరలు పెరుగుతున్నవి. మందుల క్వాంటిటీ కూడ చాలా

తగ్గుతున్నది. ఈ యాక్టును సవరించాలనే ఉద్దేశ్యం యీ మధ్య కేంద్ర ప్రభుత్వానికి కలిగింది అందుకు మనంకూడ కొంత ప్రెషర్ తీసుకురావలసి వస్తున్నది. మొట్టమొదట కేంద్ర ప్రభుత్వం అది సదుద్దేశంతోనే చేసింది. సంవత్సరం, సంవత్సరంన్నర క్రితం కేబినెట్ డిసిషన్ తీసుకొంది యీ పేటెంట్ యాక్టు తప్పకుండా బాగా సవరిస్తాము; యీ పేటెంట్ సిస్టమ్‌ను తీసివేస్తాము అని చెప్పటం జరిగింది. కాని, యీ నాడు లేటెస్ట్ ఇన్‌ఫర్మేషన్ ఏమిటంటే— వారు చేయబోయే అమెండ్‌మెంట్స్ చాలా నామమాత్రమైనవని, వాటివల్ల ఏమీ ప్రయోజనం ఉండదని స్పష్టంగా కనబడుతున్నది కాబట్టి మన ప్రభుత్వం కూడ యీ పేటెంట్ యాక్టును పూర్తిగా సవరించవలసిందిగా కేంద్రప్రభుత్వానికి తెలియజేయవలసి ఉన్నది. ఈ పేటెంట్ సిస్టమ్ అన్నది ఇండియాలో ఉండటానికి వీలులేదు. ఈ సిస్టమ్‌వల్ల చాలా దెబ్బ తింటున్నాము మందులకు పెచ్చు ధర మనం ఇవ్వవలసివస్తున్నది. ఉదాహరణకు ఒకటి చెబుతాను లిబ్రియమ్ అనే ఒక మందు ఉంది. యీ మందు స్విస్ కంపెనీవారిది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు దానికి ఉన్న సంబంధంవల్ల యీ పేటెంట్ సిస్టమ్ క్రింద ఒక కె. జి. ఖరీదు 6,500 రు అని నిర్ణయం చేసుకొన్నారు అంతకంటె తగ్గించి వారు అమ్మరు ఈ మందులు విడిగా బజారులో అమ్మితే 25 వేల రు. లు పెట్టి కొనటం జరుగుతుంది. ఇదే మందు ఇటలీనుండి తెప్పించుకొంటే 300 రు లకే తెప్పించుకోవచ్చును. ఈ చట్టం ప్రకారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో కంపెనీకి ఉన్న సంబంధంవల్ల మనం ఇటలీనుండి తెప్పించుకొనే అవకాశం లేకుండాపోతోంది. అందువల్ల యీ పేటెంట్ యాక్టులో రేడికల్ రిఫారమ్స్, ఛేంజెస్ వచ్చినట్లయితే మనకు చాలా చౌకగా మందులు లభ్యమవటమేగాక, మందుల క్వాంటిటీకూడ పెరగటానికి అవకాశం ఉంది. మన మంత్రివర్గంకూడ కేంద్రప్రభుత్వానికి యీ విషయం నచ్చచెప్పాలి. ఆరోగ్యసమస్యను టోటల్‌గా చూడాలి ఆరోగ్యానికి సంబంధించిన, పుష్టికరమైన ఆహారము; మంచినీటి సరుపాయాలు, డ్రయినేజ్ సౌకర్యాల విషయంలో కూడ ప్రభుత్వం పెచ్చుశ్రద్ధ చూపించాలి. రోగం పోకినతర్వాత ఏవిధంగా నివారణ చేయాలన్నది అలోచిస్తున్నాంగాని, అసలు రోగంరాకుండా ముందుగానే రోగ విరోధానికి చేసే ప్రయత్నాలు ఏవీ కనుపించవు. మంజీరా నీటి పథకాన్ని జూన్‌లో పూర్తిచేయబోతున్నామన్నారు రాష్ట్రంలో అన్నిచోట్ల మంచినీటి సరఫరా సమస్య ఉంది. ఆరేడు సంవత్సరాలనుండి యీ స్కీములు నానుతూ ఉన్నవి.

Mr Speaker :—Do you expect the Minister to reply to all these points.

Sri A Sarveswara Rao:—Yes, Sir.

Mr Speaker —But there is nobody noting down the points you are raising.

Sri A. C. Subba Reddy.—I am here, Sir noting down.

Mr Speaker — You are very busy till now talking with Sri Venkata Krishna Reddy. For your satisfaction .

Sri A Saveswara Rao :—Not for my satisfaction, Sir.

Mr Speaker :—He has entrusted the work to PWD Minister who is otherwise busy That is allright Carry on.

కాబట్టి ఆరోగ్యవిషయాన్ని మనం సంపూర్ణంగా, సమగ్రమైన దృష్టితో చూడవలసిన అవసరం ఉంది ప్రభుత్వం ఏ శాఖకు సంబంధించినంతవరకు ఆ శాఖ విషయమే చూసుకొనే ప్రయత్నంచేస్తున్నది కాని, యీ టోటాలిటీ గురించి ఆలోచించటంలేదు. కాబట్టి ప్రజల ఆరోగ్యం కాపాడాలంటే, వారికి పుష్టికరమైన ఆహారం అందించటానికి ప్రయత్నంచేయాలి మనం పుష్టికరమైన ఆహారం దేశానికి అందించనంతవరకు మన రోగాలు పెరగకతప్పదు. అసలు ప్రభుత్వం ఆహారం అందించడానికే సిద్ధంగా లేనపుడు ఇక పరమాన్నం ఎట్లా పెడతామనే సమస్యరావచ్చును. కాని ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే, వారికి పుష్టికరమైన ఆహారము అవసరము. వారు మురికినీరు త్రాగేపరిస్థితి లేకుండా చేయాలి మురికినీరు త్రాగంటవల్లనే రోగాలు ఎక్కువ అవుతున్నాయి. అందునేత ప్రభుత్వం ప్రతిచోటా ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీములు అమలు జరపాలి; డ్రయినేజ్ స్కీములు అమలు జరపాలి కాసు బ్రహ్మానందరెడ్డి రాజ్యంలో కాసులే కరవయినవని, కాసులు లేవనిచెప్పటం ఆశ్చర్యంగా ఉంది. లేదు, లేదు అనేమాట రాకూడదు కాబట్టి ప్రభుత్వం కాంప్రహెన్సివ్ అవుట్‌లుక్‌తో చూడవలసిఉన్నది ఇప్పుడు ఆ అవుట్‌లుక్ గవర్నమెంట్‌కు కొరవడి ఉంది, అని చెప్పకతప్పదు. ప్రభుత్వంయొక్క అవుట్‌లుక్‌లో మార్పు రావాలి జి.సి.ఐ.ఎమ్. వారి సమస్య రావణాసురిని కాష్ఠంవలె తయారవుతున్నది. ఈ సమస్య చాలాకాలంనుండి మనముందు ఉన్నది. ప్రభుత్వం ఇప్పటికీ అది ఇంకా పరిశీలనలోనే ఉన్నదని అంటున్నారు. ఇది నిన్నగాక మొన్నటి విషయమైతే పరిశీలనలో ఉంది అని అంటే అర్థం అవుతుంది. కాని దీనికి చాలా చరిత్ర ఉంది. వారి ఆందోళన పెరిగింది. అది వారి బ్రతుకు సమస్య అయింది. ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే డెసిషన్ తీసుకోవాలి. లేకపోతే వారి భవిష్యత్ అంధకారం అవుతుంది. వారు ఒకరిద్దరుకాదు. వారు ఐదారువందలమంది ఉన్నారు. వారు ఐదారు సంవత్సరాలు చదువుకొన్నారు. వారి ఎప్రంటిస్ అయినది కాని వారు ఎక్కడకు వెళ్ళినా ఉద్యోగం లేదంటున్నారు "మీరు క్వాలిఫైడ్ కాదని" వారిని అంటున్నారు. వారికి విద్య ఇచ్చినవాడు మనం చెప్పాము మద్రాసులో వారికి ఎటువంటి సౌకర్యాలు ఇస్తున్నారో, అటువంటి సౌకర్యాలు మనంకూడ ఇక్కడ ఇస్తామన్నాం. మద్రాసులో ఉన్న సౌకర్యాలు ఏమిటి? ఇక్కడ మీరు ఇస్తున్న సౌకర్యాలు ఏమిటి? పరిశీలిస్తున్నామని చెప్పటంతప్ప ఇస్తున్న సౌకర్యాలేమీ లేవు. వారు ఎం.బి.బి.ఎస్. వారితో సమానమైన హోదా కావాలంటున్నారు. అత్యుత్తమమైన హోదాకాదు. వారు అందుకు శిక్షణ పొందుతామని చెబుతున్నారు కాబట్టి దానికి ఉన్న ఆటంకాలు తొలగించమని కోరుతున్నారు దానికి సంబంధించిన కోర్సు అభ్యసించటానికి వారు సిద్ధంగా ఉన్నారు. డిప్లొమా ఇన్ నర్సింగ్ అండ్ నర్సరీ కోర్సు ప్రవేశపెట్టండి, అది చదువుతాము అంటున్నారు.

ఆ తర్వాత సంవత్సరంన్నరపాటు మరొక ట్రెయినింగ్ ఉన్నది. అది కంజెన్స్‌డ్ కోర్సు అన్నమాట. ఆ నాడు అయినా మమ్మల్ని ఎం. బి. బి ఎస్. తో సమానంగా చూడటానికి అవకాశం ఉంటుంది, ఎం బి బి ఎస్. తో సమానమైన హోదా, జీతం ఇవ్వండి అని కోరుతున్నారు. మద్రాసులో వారు అట్లా చేస్తుంటే, మనకు ఏమి ఇబ్బంది వచ్చింది. ఒక విషయం ప్రభుత్వం ప్రకటించింది. అది ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌ను అడుగుచుందట. ఇక్కడ ఏమీ కోర్సు పెట్టకుండా, విద్య ప్రారంభించకుండా, మెడికల్ కౌన్సిల్ యొక్క ఒపీనియన్‌కు వ్రాస్తే మనం చాలా చిక్కులలో పడతాము వారు ముందుగానే అక్కర లేదంటారు. మద్రాసు ఇలా చేయలేదు. మద్రాసులో ముందు కోర్సులుపెట్టి విద్యార్థులకు ట్రెయినింగ్ ఇచ్చి సర్వం సన్నద్ధం చేసుకొన్న తర్వాత వారిని పిలిపించింది. ఆ నిపుణులు ఆ విద్యార్థులు ఏవిధంగా చదువుతున్నారు, ఏవిధంగా పరీక్షలు పెడుతున్నారు, అవన్నీ చూసినతర్వాత, రిక్‌గ్నైజ్ చేశారు. కాబట్టి మనం వెంటనే ఆ కోర్సులు ప్రారంభించి, ఈ ఐదారువందలమందికి ట్రెయినింగ్ యివ్వాలి. ఇది చెంపరరి ఫేజ్‌గానే ట్రీట్ చేయమని చెబుతున్నాను. ఇది పర్మినెంట్‌గా ఉండాలని నా అభిప్రాయంకాదు కనీసం యీ ఐదొందలు మందికైనా యీ సౌకర్యం కలుగజేయండి. తరువాత యీ సిస్టమ్ మానిపించండి వారికీ క్షేమంగా ఉంటుంది, డాక్టర్స్ కొరతలేకుండా ఉంటుంది. వారు భవిష్యత్‌లో అంధకారంనుండి బయటపడటానికి వీలవుతుంది. అందుకని ఈ విషయంలో శ్రద్ధచేసి ఈ సమావేశంలోనే positive answers చెపుతారనే అభిప్రాయం మాకు ఉన్నది. ఈ మధ్య private practice కు సంబంధించిన విషయాలు వస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో ఉన్న డాక్టరుగాని, సూపరింటెండెంట్లుగాని యితరులుగాని దానికి సంబంధించిన category వారు private practice చేస్తున్నారు. లేకపోతే consultation fees అని ఏదో డబ్బు తీసుకుంటున్నారు దాని మీద ప్రభుత్వం ఆలోచనలో ఉన్నది final గా చెప్పడానికి scope ఉన్నదని ఈ statement లో వ్రాస్తున్నారు. అయితే ఎవరెవరు ఏ విధంగా చేస్తారు అనేది రకరకాలుగా చెపుతున్నారు ఈ మధ్య కాకినాడలో 40వ All India Medical Conference జరిగింది. అక్కడ బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు Medical Colleges లో Teachers గా doctors మాత్రమే private చేసుకోకుండా consultation fees తీసుకోకుండా చేస్తాము అన్నారు. తరువాత జనవరి నెలలో వరంగల్‌లో కాకతీయ మెడికల్ కాలేజీ వార్షికోత్సవం జరిగింది Certain catgories of Doctors, Principals, Superintendent వాళ్ళను మాత్రమే practice చేయకూడదని ఆయన చెపుతున్నారు Non-practice allowance క్రింద 500 రూపాయల దాకా వాళ్ళకు ముట్ట చెపుతాము అని ఆయన అన్నారు. ఇవ్వాళ ఆరోగ్యమంత్రిగారి statement లో చూసినట్లయితే certain categories of Doctors అంటున్నారు. ఇది Superintendents కు వర్తిస్తుందా వర్తించదా ? Principals కు వర్తిస్తుందా, వర్తించదా ? teaching చేసే డాక్టర్స్‌కు వర్తిస్తుందా, వర్తించదా ? ఏ category కి వర్తిస్తుంది అనే స్పష్టత యింత వరకు ప్రభుత్వానికి ఉన్నట్లు కన్పించదు. అది

స్పష్టత చేసి non-practicing allowance ఏమి యిస్తారో అది కూడ నిర్ధారణ చేసినట్లయితే కొంత డైలమా లేకుండా పోతుంది. అదికూడ చేయవలసిన అవసరం ఉన్నది. House surgeons చాల కాలంగా ఆందోళన చేస్తున్నారు. ఈనాడు పైట ఉన్న డాక్టరు ఎలా సంపాదించుకొంటున్నారో ఏమిటో మనకు తెలును. ఈ House surgeons 120 రూపాయలు యిస్తున్నారు. దానిని 200 రూపాయలు చేయాలని అది చాల reasonable అయిన కోరిక వారు కోరారు. ఇది పెద్ద demand కూడ కాదు. అది వెంటనే అంగీకరించవలసి యున్నది దానిలో సబబు, న్యాయం కూడ కన్పిస్తున్నది. తరువాత medical colleges విషయంలో ఒకటి clarify చేయాల్సి ఉన్నది. ఈ మధ్యన వింటూ ఉన్నాము. ఈ సారి medical colleges లో విద్యార్థులను ప్రవేశపెట్టేటప్పుడు entrance examination పెడతాము అంటున్నారు. ఈ entrance examination అనేది ఏ రూపంలో ఎవరు పెడతారు. దానికి select చేసేది ఎవరు ఆ papers యిచ్చేది ఎవరు? దానికి ఏమైనా కమిటి ఉంటుందా? అని మనం ఆలోచించినట్లయితే ఒక కమిటి ఏదో ఉంటుందని వాళ్ళే papers యిస్తారు కొంత మంది ఎవరో దిద్దుతారు అనేది మాత్రం అర్థం అవుతున్నది. కాని పాత దానికి దీనికి ఉన్న వ్యత్యాసం ఏమిటి? పాత దానిలో ఉన్న చెడు ఏమిటి? University వారు యిదివరకు select చేస్తున్నారు. Highest marks ఎవరికి వచ్చినా వారికి seat యిస్తున్నారు ఒక పద్ధతిలో జరుగుతున్నది. ఆ పద్ధతిలో ఏమైన అన్యాయం ఉన్నట్లయితే, defects ఉన్నట్లయితే దానిని rectify చయండి. అలా కాకుండా మరో కమిటి ఏదో పెడతాము. లేకపోతే panel ఏదో పెడతాము. వాళ్ళచేత papers యిస్తాము. వాళ్ళచేత marks వేయిస్తాము, దానిలో pass అయిన వారిని college లో చేర్చుకోవడం, ప్రవేశం యిస్తాము అంటున్నారు. ఇది కూడ స్పష్టం చేయవలసి ఉన్నది. నాకు సంబంధించినంతవరకు యిది యూని వర్శిటి వాళ్ళకు యిచ్చినట్లయితే బాగా ఉంటుందేమో? గాని ఎక్కడైనా కొన్ని కొన్ని పొరపాట్లు ఉన్నట్లయితే దానిని సవరించుకోడానికి పూనుకోవాలి. కనుక ఆ పాత పద్ధతే ఉంటుందనే మాట స్పష్టం చేయవలసి ఉన్నది. పాత పద్ధతే బాగా ఉంటుందని అనుకుంటున్నాను. ఈ సమావేశం ముగిసే లోపుగానే ఆ విషయం చెప్పకపోయినట్లయితే రేపు కాలేజిలలో చేరే విద్యార్థులకు యిబ్బంది వస్తుంది. కర్నూలు హైదరాబాద్ ఉస్మానియాలలో చాలమంది న్యూరోసర్జన్స్ ఉన్నారు. వారుచాల నిపుణులు, శక్తివంతులు కాని వారికి తగిన apparatus గాని, instruments గాని trained staff గాని లేకుండా ఉన్నది. వారిని మనం encourage చేయవలసిఉన్నది. న్యూరో సర్జరీ అనేది ఈనాడు ఎంతో ఉపయోగమో వేరే చెప్పనక్కరలేదు. మనకు doctors ఉన్నప్పుడు, experts ఉన్నప్పుడు trained staff కు కొంత సదుపాయం చూపించి కొన్ని ఏర్పాట్లు చేయాలి. దానికి కావలసిన పరికరాలుకూడ ఈ సందర్భంలోనే ఏర్పాటుచేసుకున్నట్లయితే ఆ నిపుణులను ఉపయోగించుకోడానికి వీలు అవుతుంది. ఈ మధ్యకాలంలో Professors of non-clinical subjects, professors of chorencic medicine అందరికి కూడ private practice పెట్టుకోకూడదని, వారు తమ విద్య ఎడల,

విద్యార్థులయెడల, తాముచేసే పనులయెడలనే శ్రద్ధవహించాలని ఒక తాఖీదు యిచ్చారు ఇచ్చిన తరువాత chorencic medicine వారికి మాత్రమే కొంత allowance యిస్తున్నారు. దగ్గర దగ్గర 200 రూపాయలు యిస్తున్నారు. వీరికి వారికి scales ఒకటే. ఇద్దరికి ఉన్న నిషేధం ఒకటే. అటువంటప్పుడు chorencic medicine వారికి మాత్రం కొంత allowance యిస్తూ ఉంటే, Professors of non-clinical subjects వారికి ఏ allowance లేకుండా చేశారు. అది ఏ ఆధారంమీద చేస్తున్నారో అర్థంకాదు. ఇదే subject teach చేసేవాళ్లను ఇదేస్థితిలో పెట్టినటువంటి మద్రాసు గవర్నమెంటువాళ్ళకు కొంత allowance యిస్తూ ఉన్నది. అది చాల న్యాయంగా ఉంటుంది. అందుచేత chorencic medical people కు ఏ విధంగా allowance యిస్తున్నారో ఆవిధంగానే professors of non-clinical subjects వాళ్ళకు కూడ allowance వెంటనే మంజూరుచేయవలసిన అవసరం ఉన్నది. ఇది యితర జిల్లాలోకూడ జరుగుతూ ఉన్నది కనుక అది కూడ మీదృష్టికి తీసుకువస్తున్నాను. అందుచేత ఈ విషయాలన్నీకూడ దృష్టిలో ఉంచుకుంటారని, ఈ private practices సంగతి House surgeon విషయం యివన్నీ చాలకాలంగా మనమనస్సులో ఉన్నాయి కనుక వాటిని ఎక్కువ ఆలోచన చేయవలసిన అవసరంలేదు, ఈ సమావేశంలోనే వారికి ప్రోత్సాహం కలిగించడానికి కావలసిన జవాబు వారు తప్పకుండా యిస్తారని ఆశిస్తున్నాను ఆరోగ్యసమస్యను total గానే చూడాలి Drainage విషయంలో శ్రద్ధవహించాలి. Water supply లో శ్రద్ధ వహించాలి. ఆహారం విషయంలో శ్రద్ధ వహించిననాడే మనం యీ పని చేయగలుగుతాము. ఈ budget లో కేటాయించినది తల 1కి 4 పైసలుకూడరాదు. కనుక యిది తుణ్ణంగా చూడవలసిన సమస్య అని మరొక సారి విన్నవిస్తున్నాను మరదలి మాయ రోగం డాక్టరుగారి బడాపైద్యంలాగా కాకుండా చాల వేగంగా చూస్తారని, దీనికి new look యిస్తారని నమ్ముతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్ .—అధ్యక్షా, నేను ప్రతిపాదించిన demand పైన 20 మంది గౌరవసభ్యులు చర్చలో పాల్గొన్నారు. గౌరవసభ్యులు అప్పుడప్పుడు కొంత విమర్శనాధోరణిని ప్రదర్శించినప్పటికీ మొత్తంమీద దాదాపు అందరు ప్రయోజనకరమైన సూచనలను సలహాలను యిచ్చినందున వారికి నా కృతజ్ఞత తెలియపరుస్తున్నాను. ఈ పద్దులపై నేను సమర్పించిన Statement ను పరిశీలించినట్లయితే తృతీయ పంచవర్షప్రణాళిక ప్రారంభ సంవత్సరములో యీ పద్దులక్రింద కేటాయించిన సొమ్ము 778 కోట్లుకాగా ప్రణాళిక చివరి సంవత్సరంలో 65-66 సంవత్సరం budget లో ఈ కేటాయింపు రు. 12.87 కోట్లకు పెరిగినట్లు, అనగా 100కి 77 వంతులు పెరిగినట్లు తేలుతుంది. ఈవిధంగా ఈ పద్దులపై ఏటేటా కేటాయింపబడుతున్న సొమ్ము పెరుగుటను, ఈ ప్రణాళికాకాలంలో పట్టణపు పల్లెప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి అమలు జరుపబడుతున్న కార్యక్రమాల ప్రగతిని గుర్తించి ప్రభుత్వాన్ని అభినందించినందుకుకూడ వారికి నా ధన్యవాదములు, ప్రప్రథమంగా గౌరవసభ్యులు

వివరించిన కొన్ని కొన్ని ముఖ్యవిషయాలకు స్థూలంగా సమాధానం యిస్తున్నాను. డా. బి వి. ఎల్. నారాయణగారు యింకా కొందరు గౌరవసభ్యులు family planning programme గురించి ప్రస్తావించారు. శ్రీ నారాయణగారు నానాటికి పెరుగుతున్న వైద్య ఆరోగ్యవసతులమూలంగా మరణాలసంఖ్య తగ్గుతు death rate తగ్గుతూ ఉన్నందున అందుకు అనుగుణంగా విపరీతంగా పెరుగుతూ ఉన్న జనాభాను తగ్గించకపోయినట్లయితే మొత్తం దేశమే ప్రమాదపరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని, అందుచేత దేశవ్యాప్తంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఎక్కువచేయవలసిందిగా హెచ్చరించారు. ఈ విషయంలో గౌరవ సభ్యులు ప్రభుత్వానికి మధ్య ఎట్టి అభిప్రాయ భేదం లేదు. ఈ సంవత్సరం అంతానికి 207 rural clinics నుంచి 65 urban clinics ప్రారంభించాము. అవన్నీ పని చేస్తున్నాయి. ఈ family planning పథకాన్ని పల్లెలలో ఎక్కువగా ప్రచారం చేయడానికి అవసరమైన సిబ్బందికి విశాఖ పట్టణం, గుంటూరు, కర్నూలు, హైదరాబాద్ నగరాలలో hospitals trainingయిస్తున్నారు. గ్రామాలలో 5 mobile surgical units పని చేస్తున్నాయి. వీటిని యింకా ఎక్కువ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ప్రణాళికా అంతానికి అన్ని P.H.C. sub-centres లోను trained workers ను వేయడానికి చర్యలు తీసుకుంటాము. Private doctors ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రభుత్వం కొంత ఉత్సాహం కలుగ జేయడానికి ఒక పద్ధతి ప్రారంభించాము. పురుషులకు operation చేస్తే డాక్టరుకు 10 రూపాయలు యిస్తారు. స్త్రీలకు చేస్తే 20 రూపాయలు యిస్తారు. ఒక డాక్టర్‌కు రోజుకు 100 రూపాయలవరకు యిస్తారు డాక్టర్ వలపతిరావు గారు ఈ amount చాలదు. దీనికి ఎవరూ చేయరు. మగవాళ్ళకు vasectomy operation చేసినందుకు 25 రూపాయలు ఆడవాళ్ళకు టిబెక్టమి ఆపరేషన్ చేసినందుకు 5 రూపాయలు అయినా యిస్తేగాని బాగాడుండదు అని చెప్పారు. అది పెద్ద మొత్తం అవుతుంది. దానిని గురించి పరిశీలిస్తాముఅని చెపుతున్నాను. ఇందాక ఆనం సంజీవరెడ్డిగారు మద్రాసులో 20 రూపాయలు incentive క్రింద యిస్తున్నారు ఇక్కడకూడ అట్లా యిస్తే చాల మంది చేయించుకుంటున్నారు అని చెప్పారు. కాని మద్రాసులోగాని యితర చోట్లగాని incentive గా యిస్తే కొంత దుర్వినియోగం అవుతుంది. మధ్యన brokers ప్రోత్సాహిళ్ళకు రు. 4,5 చేతులలో పెట్టి తతిమ్మాది కమీది కమిషన్ క్రింద తీసుకోవడం జరుగుతుంది. వాళ్ళకు ఫలానా operation అని చెప్పకుండా చిన్న operation అని చేయిస్తే పోతుందని, వాళ్ళకు అసలు ఒకరు యిద్దరు బిడ్డలు ఉన్నారా లేదా అనే విషయం తెలుసుకోకుండా వాళ్ళను తీసుకు వెళ్ళి operation చేయించడం జరుగుతున్నది. అట్లాంటి దుర్వినియోగం జరుగుతోంది అని ఈ పద్ధతి పెట్టుకోలేదు వీద వాళ్ళు రెండు రోజులు మూడు రోజులు దానిలో ఉంచి వాళ్ళకు రోజు కూలిపోయి జీవనానికి యిబ్బందిగా ఉంటుందని అట్లాంటి వాళ్లకు యిటువంటిదిపమైన ఉంచే ఖర్చు [illegible] యివ్వడానికి ఆ విషయం ఆలోచిస్తున్నాము అని మనవిచేస్తున్నాను.

దీనివల్లకూడా family planning కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతున్నది జిల్లా, తాలూకా హాస్పిటల్సు విషయంలోను, గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలు సరిగా లేవని గౌరవ సభ్యులు విమర్శించారు శ్రీ రామచంద్రా రెడ్డిగారు చాలా జిల్లాలలో హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సు నిర్మించడానికి ప్రభుత్వం పూనుకోలేదన్నారు నేను యింతకుముందు దానిని గురించి చెప్పాను నెల్లూరు, శ్రీకాకుళం, రాజమండ్రి, ఖమ్మం, నల్గొండ హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సు యిది వరకే ప్రారంభించామని చెప్పాను. మహబూబ్‌నగర్ హాస్పిటల్ విషయంకూడా కన్సిడరేషన్‌లోవున్నది. బందరు మొదలైనచోట్ల కొన్ని హాస్పిటల్స్ improve చేస్తున్నాం. కావలసినంతగా funds లేకపోవడంవల్ల తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సు improve చేయడానికి వీలు లేకపోయింది అక్కడక్కడ కొన్ని హాస్పిటల్సు improve చేస్తున్నాం. కొన్ని తాలూకా హాస్పిటల్సులో bed strength పెంచాము. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యం పెంచడానికి ప్రత్యేకంగా మందులు కొరకు మొత్తాలను పెంచుతున్నాం. తాలూకా హాస్పిటల్సులో 5 వేల నుండి 6 వేల వరకు, primary health centres లో 4 వేలనుండి 7 వేల వరకు పెంచాము. నాలుగవ ప్రణాళికలో రూరల్ డిస్పెన్సరీస్ బాగా improve చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. హౌస్ సర్జన్స్ స్టైయింఫెండ్స్‌పెట్టే విషయాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి 120 నుండి 150 రూపాయలకు పెంచడానికి నిర్ణయించినది అడ్మిషన్ విషయంలోను, యితర విషయాలలోను డాక్టర్సు డబ్బు పుచ్చుకుంటున్నారని అంటున్నారు. ఈ విషయాన్ని దృష్టిలోవుంచుకుని ప్రైవేటు ప్రాక్టీసు చేయడానికి వీలులేకుండా చేయడానికి, మన ముఖ్యమంత్రి గారు లోగడ చెప్పివట్లుగా, ప్రస్తుతం ఒక ట్రయల్‌గా, కాలేజి ప్రిన్సిపాల్స్, జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్స్, ప్రైవేటు ప్రాక్టీసు చేయకుండా వుండడానికి వుద్దేశిస్తున్నాం వారికి యిందునిమిత్తం అదనపు రెమ్యూనరేషన్ ఎంత యివ్వాలనేది ప్రభుత్వం ఆలోచిస్తున్నది

బి.వి.యల్ నారాయణ గారు family planning గూర్చి చెప్పారు. దీనిని గురించి యింతకుముందు చెప్పాను. G.C.I M students విషయం ఒక పెద్ద సమస్యగా తేలినది. మద్రాసులో పెట్టినమోస్తరుగానే ఇక్కడకూడా short term course పెట్టడానికి ప్రయత్నిస్తున్నాం. Indian Medical council కు apply చేశాము. ఏప్రిల్‌లో వారి ఒప్పుదల వస్తుందని ఆశిస్తున్నాము. వారి నుండి ఒప్పుదలరాకముందే పెట్టవలయునంటే అందులో ఒక danger ఉంది. వీరా ఏర్పాటు చేసిన తరువాత వారి ఒప్పుదల రాకపోతే వీరి పరిస్థితి ఇప్పటికంటే మరింత అధ్వాన్నం అవుతుంది. ఒకటి రెండు సంవత్సరాలు చదివిన తరువాత వారు దీనిని కొనసాగించడానికి, రిజిష్టర్ చేసుకుని ప్రైవేటు ప్రాక్టీసు పెట్టుకోవడానికి వీలులేకుండా పోతుంది అందువలన ఆలస్యం అయినప్పటికి, అన్ని విషయాలు ఆలోచించి చేయడం మంచిది. దీని విషయంలో మాటికి 99 పాళ్లు ఒప్పుదల వస్తుందని అనుకుంటున్నాను. వస్తుందనికూడా చెప్పగలను. వారి పర్మిషన్ రాగానే D. M. S. కోర్సు introduce చేసి, వారికి శిక్షణ యివ్వడం జరుగుతుందని మనవి

చేస్తున్నాను. తరువాత, నిన్న నారాయణ గారు గుంటూరు హాస్పిటల్ గూర్చి కొన్ని విషయాలు చెప్పారు. 5, 6 రోజుల క్రిందట నేను వెళ్ళినప్పుడు చూచాను. Police grounds acquire చేయడం విషయంలో యిది వరకు ముఖ్యమంత్రి గారు కూడా తమ ఒప్పుదల చూపినట్లు విన్నాను అది 4, 5 ఎకరాలువుంది రోడ్డు కింద sub-way పెడితే సౌకర్యవంతంగా వుంటుంది ఒక institution గా వుంటుంది. దానికొరకు పని చేస్తున్నాం.

అంబులెన్సు విషయం చెప్పారు. ఇంకా చాలామంది సభ్యులు చెప్పారు. అది వాస్తవమే. వీటి ఖరీదులు ఎక్కువగా వుండడంవల్ల అన్ని district hospital కు, general hospitals కు supply చేయలేకపోతున్నాం. ఆర్థిక పరిస్థితి బాగు పడుతున్నప్పుడు నమ్మది నెమ్మదిగా వీటిని supply చేస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఎక్కడ చూచినా అంబులెన్సు రిపేర్సు లేక హాస్పిటల్లో వుంటున్నవి. వీటిని బాగుపర్చడానికి చూస్తారా ?

(శ్రీ వై. శివరామప్రసాద్:—వారు చెప్పినమాట నిజమే. మోటార్ హాస్పిటల్సులో వుంటున్నవి.

చలపతిరావు గారు T B advance cases మాట వుంచితే ప్రాకుతుంది అన్నారు. ఈ విషయంలో డాక్టర్సులో కొంత difference of opinion వుంది. వారిని లోపలవుంచి అప్పుడే వ్యాధి అంకురించిన వారికి అడ్మిషన్ deny చేస్తే వారు suffer అవుతారు. వారిని, వీరినందర్ని admit చేయడానికి హాస్పిటల్సులో చోటు చాలడంలేదు. ఆవిషయం పరిశీలించి ఏవిధానం అవలంబిస్తే బాగుంటుందో దానిని అవలంబిస్తామని మనవి చేస్తున్నాను.

Diet ఎక్కువగా పెట్టాలి అన్నారు. ఇదివరకు మనిషికి ఒక రూపాయి అని వుండేది. ధరలు పెరగడంవల్ల తగినంత రాకుండా వుంది. రెగ్యులర్ గా న్యూట్రిషనల్ డయట్ ఒకటి సెటిల్ చేసే విషయంలో ప్రయత్నాలు జరుగు తున్నవని మనవి చేస్తున్నాను.

ఒక పంచాయితీకి ఒక మిడ్ వైఫ్ ఏర్పాటు చేయాలని కొందరు చెప్పారు. వీరికొరత ఇప్పుడు చాలా వుంది. వీరికి ట్రెయినింగ్ ఉండేది. 2, 3 సంవత్సరాలు ట్రైనింగ్ కావాలి Honorary mid-wives ప్రతి పంచాయితీకి రావడం కష్టం కాబట్టి వీరి ట్రైనింగ్ను introduce చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాం. అందుకు ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను.

హామీగారు లెప్రసీ, టి. బి., మలేరియా వర్కర్స్కు రిస్క్ అలవెన్సు యివ్వాలన్నారు. ఎక్స్-రే దగ్గర పనిచేసేవారికి ఎలక్ట్రిక్ కరెంట్ ఎఫెక్ట్ చేస్తుందని యిస్తున్నారు. సాధారణంగా అన్నిచోట్ల కొంత రిస్క్ వుంటుంది. మీరు చెప్పినది ఇప్పుడు జరగడం లేదని మనవిచేస్తున్నాను. అసలు, ఏదైనా రిస్క్ అనుకోకూడదని ఒక థీరీ వుంది. యూనిఫారమ్స్ సాధ్యమైనంతవరకు సప్లయి చేస్తూనే వున్నాము. ఇదివరకు సప్లయి చేయలేదు, ఇప్పుడు అవి కూడ

సప్లయి చేస్తారా అంటే యూనిఫారమ్స్ అనేది గుడ్డలు దానం చేసినట్లు చేయడం కాదు, అనెఫిక్‌గా వుండడానికి, నీట్‌గా వుండడానికి యివ్వబడుతున్నాయి, కాని గుడ్డల ఖర్చుక్రింద కాదు. వెనుకటి విషయంలో పని జరిగిపోయింది. ఇకముందు యూనిఫారమ్స్ సాధ్యమైనంతవరకు యిస్తామని మనవిచేస్తున్నాను. రామచంద్రారెడ్డిగారు హాస్పిటల్సును, కాలేజీలను సిటీలలోనే ఇంప్రూవ్ చేస్తున్నారుగాని పల్లెటూళ్లను, తాలూకాలను, జిల్లాలను నెగిలెక్ట్ చేస్తున్నారన్నారు. వాటి సంగతి యిందాక మనవిచేశాను. సిటీలలో కాలేజీలను ఇంప్రూవ్ చేయవలసిన అవసరం వుంది సిటీలలో కాలేజీలలో మెడికల్ స్టూడెంట్స్ తయారవుతున్నారు డాక్టరులుగా, వారు నేర్చుకోడానికి కావలసిన ఏర్పాట్లు— టీచింగ్ ప్రొఫెసర్స్, ఎక్విప్‌మెంటు వుండాలి వీటిలో కొరతవుంటే వారికి సరైన అనుభవం వుండదు. అందువల్ల టీచింగ్ హాస్పిటల్స్‌కు, కాలేజీలకు సిటీలలో ఖర్చు చేయవలసివుంటుంది కాని, పల్లెలను అలక్ష్యం చేయాలనే దృష్టితో కాదు. పేషెంట్సును మెడిసిన్స్ కొనుక్కోమంటున్నారన్నారు. తక్కువగా వున్నప్పుడు ఒకప్పుడు కొనుక్కోమన్నారేమోగాని ఇప్పుడు డబ్బు బాగా వుంది కనుక పేషెంట్స్ సొంతంగా మెడిసిన్స్ కొనుక్కోవలసిన అవసరం వుండదని మనవిచేస్తున్నాను. సంగారెడ్డి హాస్పిటలులో ఎక్స్‌రే ఆపరేటర్స్ కావాలని చెప్పారు ఆ ఏర్పాటు కొద్దిరోజులలో జరుగుతుందని మనవిచేస్తున్నాను జనాభా కొంత తగ్గింది కాని అది ఎక్సెసీవ్ డెత్స్‌వలనగాని, ఫామిలీ ప్లానింగువల్ల కాదు అన్నారు. డెత్ రేట్ తగ్గిందనే విషయం అందరికీ తెలిసినదే. జనాభా ఎక్సెసీవ్ డెత్స్‌వల్లనే తగ్గిలేదని మనవిచేస్తున్నాను. శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు జి. సి. ఐ. ఎం స్టూడెంట్సు సంగతి చెప్పారు. దానిని గురించి నేను యిందాకే చెప్పాను. కాలేజీ అడ్మిషన్స్ డన్ బై గ్రూప్స్ అన్నారు. వారు చెప్పినది ఏమిటో జాగ్రత్తగా పరిశీలించాలి. దీనివల్ల ఇతర జిల్లాల వారికి ఎక్కువ కష్టం కాకుండా చూడాలి. అది పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను. లేడీ డాక్టరులు ఆస్పత్రిలలో కొరతగా వున్నారు అంటున్నారు. ఆ సంగతి నిజమే కొన్నాళ్లలో యీ కొరత తీరుతుంది ఇప్పుడుకూడ లేడీ డాక్టరులు పల్లెటూళ్లకు వెళ్లి పని చేయడానికి ఉత్సాహంగా వుండడం లేదని, వారికి తగిన ఫెసిలిటీస్ ఏర్పాటుచేసి అవసరమైనచోట్ల లేడీ డాక్టరులను వేసే ఏర్పాటు జరుగుతుందని మనవిచేస్తున్నాను. తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్స్‌లో చాలచోట్ల వున్నారు. కొద్దిచోట్ల మాత్రం లేరు. ఆంధ్ర తెలంగాణా ఇంక్రిమెంటువల్ల ఎఫెక్ట్ అయినవారికి కాంపెన్సేషను యివ్వాలన్నారు అదేమిటో జాగ్రత్తగా చూడవలసివుంది. డిఫెయిల్స్ నాకు యిప్పుడు బాగా తెలియవు. తెలంగాణా గ్రేడ్స్ ఎక్కువ, ఆంధ్ర గ్రేడ్స్ తక్కువ కొన్నిచోట్లవున్న మాట నిజమే. ఇంటిగ్రేషను జరిగినప్పుడు జరిగిన దానిని పరిశీలించడానికి వీలుంటుందేమో చూస్తాము. ఆయుర్వేద కాలేజి బాగ్‌లింగంపల్లి దగ్గర కట్టమన్నారు. ఇంకొక స్థలంకూడ సెలక్ట్ చేశారు. ఆయుర్వేదిక్ బోర్డువారు చూస్తున్నారు. వీటిని తప్పకుండా పరిశీలించి ఆయుర్వేద కాలేజి కట్టడానికి ఏర్పాటు జరుగుతుందని మనవిచేస్తున్నాను. విజయవాడలో హాస్పిటల్ పెడితే విశాఖపట్టణంలో రష్ తగ్గుతుందన్నారు.

ఇది 100 వరకు విజయవాడ హాస్పిటలులో వంద బెడ్స్ వుంటే దానిని 200 బెడ్స్ చేయడంజరిగింది. దానిని 400 బెడ్స్ హాస్పిటల్ గా చేయాలని కోరికగా వున్నది. నిన్నా, మొన్నా అనుకున్నదేమంటే — కట్టినచోట 400 బెడ్స్ చేయడానికి వీలుంటుందిగాని అది క్రాంప్డ్ గా వుంటుంది ఇదివరకు 80 ఎకరాలు హాస్పిటల్ కట్టాలని ఒకప్పుడు కాలేజి వుండాలని ఉద్దేశం వున్నట్లు వుంది. దానికోసం అక్వయిర్ చేసివుంది. అందులో 24 ఎకరాలు ఎంప్లాయిమెంట్ స్టేట్ ఇన్సూరెన్స్‌వారికి ఒక హాస్పిటల్ కట్టితే — ఎవరికోసం కట్టినా హాస్పిటల్ కోసం ఇంటే మంచిదని యివ్వబడింది. ఇప్పుడు ఒక ఆలోచన వుంది. వారితోకూడ సెగ్రిగేట్ చేసి రెండు మధ్యనవున్న హాస్పిటల్ వారికి ఎక్స్‌ఛేంజి క్రింద యిచ్చి వారు కట్టుతున్న హాస్పిటల్ యిచ్చి, అక్కడే గ్రాడ్యువల్ గా వృద్ధిచేయాలని కొద్ది రోజులలో ఏర్పాటు జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఆయుర్వేద, యునాని బోర్డులు రెండుగా సెపరేట్ చేయాలన్నారు వేరుపర్చడం మంచిదని నేనుకూడ అనుకుంటున్నాను. దానికోసం కూడ ప్రయత్నం చేస్తాము. కొద్ది రోజులలోనే జరుగుతుంది. శాంతాబాయిగారు మిడ్‌వైఫరీ సంగతి చెప్పారు. వారి నియోజకవర్గం కల్వకుర్తిలో ఆస్పత్రి కావాలన్నారు. అది తాలూకా కేంద్రం, అక్కడ హాస్పిటల్ లేకపోవడం విచారకరంగానే వుంది. హాస్పిటికి ప్లాన్స్, ఎస్టిమేట్స్ తయారవుతున్నాయి. సాధ్యమైనంత తొందరలోనే హాస్పిటల్ ఏర్పాటుచేసే పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను. సిద్దయ్య నాయుడుగారు డిస్పెన్సరీలకు release of funds ఆలస్యం అవుతోందని పంచాయితీసమితి వారు రిపోర్టు చేసినట్లు చెప్పారు. ఆడబ్బు వారికి ఇవ్వడంలో ఇక్కడ ఆలస్యం జరగడం లేదని జిల్లాపరిషత్తులకు ఇస్తే పంచాయితీలకు distribute చేయడానికి కొంత time పడుతుందని కనుక ఇపుడు జిల్లా పరిషత్తుకు ఇవ్వకుండా, డైరక్టుగా డబ్బు సమితులకే కేటాయించే ఏర్పాట్లు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. శ్రీ వందేమాతరం రామచంద్రరావు గారు హైదరాబాదు సికింద్రాబాదు సిటీలలో కొంత 'ఇది' జరుగుతోందని చెప్పారు, దానిని గురించి విచారించి తెలుసుకుంటామని ఇందులో ఏమైనా ఆవక తవకలుంటే తగిన చర్యతీసుకుంటామని మనవిచేస్తున్నాను Regional imbalances ఉన్నాయని ఆంధ్ర ఏరియా హాస్పటల్సులో ఎక్కువ పర్సంటేజి ఖర్చు చేస్తున్నారని తెలంగాణాలో తక్కువ ఖర్చు చేస్తున్నారని చెప్పారు, పక్షపాతం చూపించాలని ఎవరి ఉద్దేశం కాదు. ఇదివరకు ఖర్చు చేసిన డబ్బుకు statistics తీసుకున్నారు. మొదటి నుంచి, స్వాతంత్రం రాకముందు నుంచి కూడా, అక్కడ డెవలప్‌మెంటు ఎక్కువగా ఉంటూవచ్చినది కనుక పర్సంటేజి ఎక్కువగా కనిపించ వచ్చును. అక్కడ ఇక్కడ సమానంగానే ఖర్చు చేస్తున్నాము కాని పక్షపాతం చూపెట్టడం లేదని మనవిచేస్తున్నాను. బస్వప్పగారు చెబుతూ రవ్యన్ సిస్టమ్‌ను adopt చేయాలని అడ్వాన్సు అవిధంగా చేయడానికి మనకు తగిన ఆర్థిక పరిస్థితి ఉన్నదో లేదో విచారించాలి. అనలు ఆ రవ్యన్ సిస్టమ్ ఏమిటో తెలుసు కుంటామని మనవిచేస్తున్నాను. డాక్టర్ [illegible] గురించి చెప్పారు, అదినిజమే, కాని సంవత్సరం, రెండు సంవత్స

రాలలో మెడికల్ కాలేజీలవారు బైటకు రాగానే డాక్టర్ల కొరత తప్పకుండా తీరుతుందని ఇప్పటికే చాలావరకు తీరిందని చెబుతున్నాను సభ్యులు మాట్లాడిన విషయాలలో చాలావరకు పాయంట్సు cover చేసాను అని అనుకుంటాను, సభ్యులు చెప్పిన సూచనలను గమనంలో ఉంచుకుని తప్పకుండా హాస్పటల్సు improve చేసేమార్గం వైద్యసౌకర్యాలు బాగా కలిగే మార్గం చూస్తామని మనవి చేస్తున్నాను సభ్యులు cut motions విత్‌డ్రా చేసుకుని ఈ డిమాండును ఏకగ్రీవంగా పాస్ చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— G. C. I. M. స్టూడెంట్సు విషయంలో ప్రభుత్వ సూచన గుర్రంముందు బండి పెట్టినట్లున్నది

Mr. Speaker:— I remember I have admitted under Rule 74 a motion regarding G. C. I. M. students. Tomorrow or day after tomorrow he is giving a statement.

Sri Y. Svarama Prasad:—It is coming on the 17th, Sir.

Sri Pillalamarri Venkateswarlu:— May I request him to clarify, Sir?

Mr. Speaker — He is also sympathetic and he is trying to do some thing for them. All of us are anxious to do some thing for them. After that we will consider, because I have already admitted under rule 74.

(శ్రీ చావిలాల గోపాలకృష్ణయ్య :— Sympathetic గా ఆలోచిస్తామని చెప్పారు. ఆ విషయం స్టూడెంట్సుకు చెప్పి strike మానుకోవాలని appeal చేస్తే బాగుంటుందేమో!

Mr. Speaker :— He is making a statement day after tomorrow.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు.— విజయవాడ హాస్పటల్ గురించి చెబుతూ అక్కడ ప్రస్తుతం ఉన్న హాస్పటల్ E. S. I. కి ఇచ్చి పెద్ద హాస్పటల్, కాలేజి విషయం ఆలోచిస్తామన్నారు. విజయవాడ మూడు లక్షల జనాభాఉన్న పెద్ద పట్టణం, అక్కడ మెటర్నటీ హాస్పటల్ లేదు, ఉన్న దానిని మెటర్నటీ హాస్పటల్‌గా మార్చినట్లయితే బాగుంటుంది. అవిధంగా చేయాలని కోరుతున్నాను.

(శ్రీ వై. శివరామప్రసాద్:— ఒకే ఊరిలో రెండు హాస్పటల్సు రెండు చోట్ల ఉంటే దీనికి ఒక యూనిట్, దీనికి ఒక యూనిట్, రెండింటికి పైనుంచి క్రిందివరకు సిబ్బంది కావాలి, రెండు వేరు వేరుగా ఉంటే పనిబాగా జరుగదని వ్యయం ఎక్కువ అవుతుంది అని రెండూ కలిసి ఒకే compound లో ఉంటే బాగా efficient గా ఉంటుందని మనవిచేస్తున్నాము.

(శ్రీ ఎ సర్వేశ్వరరావు — ఒకటి రెండు విషయాలు మాత్రం drop చేసారు. Professors of Non clinical subject విషయమై చెప్పలేదు. Professors of forensic medicine కు ప్రాక్టీసు లేకుండా allownce ఇస్తున్నారు. రెండవది, కాలేజి విద్యార్థుల ప్రవేశం విషయం స్పష్టంచేయాలి — పాత పద్ధతా, క్రొత్త పద్ధతా అనేది.

(శ్రీ) వై. శివరామప్రసాద్ — Clinical profeseors కు ప్రవేటు ప్రాక్టీసు ఉంటుందనే ఉద్దేశంతో రూ. 600-1000 ల వరకు స్కేలు ఉన్నది Non-clinical professors కు ప్రైవేటు ప్రాక్టీసు ఉండదు కనుక నేడు రూ. 700-110 ల వరకు స్కేలు ఉన్నది. కనుక వేరే non practising allowance ఇవ్వడం లేదు, Forensic medicine ప్రొఫెసరుకు కెమికల్ ఎగ్జామినర్‌కు ఈ category లో ఉన్న వారికి ఇచ్చింది. మిగిలిన వారికి non-practising allowance ఇవ్వడానికి ఆలోచిస్తున్నామని మనవిచేస్తున్నాను. అడ్మిషన్ల విషయమై ఈ సంవత్సరం క్రొత్త పెట్టడంలేదు, పాత examination పద్ధతినే యూనివర్సిటీ standards బట్టి జరుగుతాయని మనవిచేస్తున్నాను.

(శ్రీ) బి వి. ఎల్. నారాయణ (ఒంగోలు) :—Chronic T. B. patients విషయమై మంత్రిగారు చెప్పింది నిజమే, అయితే chronic T. B. patients ను వదలివేస్తే అసలు programme fail అవుతుంది. వారంతా poor people; చాలా బాధపడుతున్నవారు. వారికి బ్లాక్ లెవెలులోనైనా భోజనం సప్లైచేయడానికి ఏర్పాటు చేస్తే బాగుంటుంది లేకపోతే మన programme fail అవుతుంది.

(శ్రీ) వై. శివరామ ప్రసాద్ —తమరు ఒక idea ఇచ్చారు కనుక ఆలోచిస్తాము.

(శ్రీ) డి. సీతారామయ్య —మన రాష్ట్రంలో నాలుగు పెద్ద hospitals లో మాత్రమే dieticians ను appoint చేసారు. తక్కిన teaching hospitals లోను జనరల్ హాస్పటల్సులోను qualified dieticians ను appoint చేయడానికి మంత్రిగారు ఆలోచిస్తారా?

(శ్రీ) వై. శివరామప్రసాదు —ఆలోచిస్తాము.

Mr. Speaker—Very easy way of disposing of... ....

(శ్రీ) వై. శివరామప్రసాద్ —మరేంచేయమంటారు?

Mr. Speaker —No, no; at this stage you cannot say definitely. The best thing is to say that you will consider about it.

(శ్రీ) పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) —సంగారెడ్డి హాస్పటలులో T. B. వార్డు విషయమై రెండు సంవత్సరాలుగా చెబుతున్నారు. అంతకు పూర్వం రెండు సార్లు హామీ ఇచ్చారు. ఎప్పుడు ఇస్తారు? ఎక్కువ death rate వల్ల population increase తక్కువగా కనిపిస్తోంది, In the 4th Five Year Plan Working Paper – Volume I it is stated—

"The State registered the lowest rate of growth during the last decade among the States in India next only to Madras mainly because of its high death rate as compared to many States. The death rate registered for the State during the last decade was 25 per thousand as against 22.8 for All-India."

డాక్టర్ టి వి.యస్. చలపతిరావు :—మంత్రిగారు విజయవాడ హాస్పిటలు గురించి ప్రకటించారు చాలా సంతోషం. దానికి అనుబంధముగా School of tropical medicine దానిగురించి ప్రభుత్వం యొక్క పాలసీ డెసిషన్ ఏదయినా చెబుతారా? Food Adulteration Act క్రింద చాలమంది వర్తకులు చాల కష్టనిష్టురాలకు శిక్షలకు గురిఅవుతున్నారు. నేరంచేసినది ఒక చోట తప్పించుకుంటున్నారు. ఇక్కడ innocent people ను punish చేస్తున్నారు దాని విషయంలో చర్యతీసుకోవాలని మనవి చేశాను. దానిగురించి మంత్రిగారు శలవిస్తారా?

(శ్రీ ఎ. దశావతారం (బొద్దం) :—Dermatology Department ను upgrade చేయాలని represent చేశాను. ఏమిచేశారు?

(శ్రీ సి. సిద్దయ్య నాయుడు :—ముఖ్యమైన విషయం మనవిచేస్తున్నాను. నెల్లూరు జిల్లాలో సబ్ కమిటీలు ఆలస్యముగా form అయినందువల్ల ప్రపోజలు పంపుకోని కారణంవల్ల మా సమితిలో పంపించిన ప్రపోజల్సు రూరలు డిస్పెన్సరీస్ ఓపెన్ చేసేవిషయంలో మాకు అనుమతి యివ్వకుండా మేము late గా చేశామనే పద్ధతిమీద అనుమతి రాలేదు, దానిగురించి మనవి చేశాను. ఇప్పటికైనా పునరాలోచించి 65-66 సంవత్సరంలో డిస్పెన్సరీస్ ఓపెన్ చేయడానికి అనుమతి దయచేస్తారా?

(శ్రీ వై. శివరామ ప్రసాద్ :—దానిగురించి అమలులో ఉంది ఇంకా కొన్ని డిస్పెన్సరీస్‌ను ఓపెన్ చేయడానికి పేర్లు కన్సిడర్ చేస్తామని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Re. 1.

ప్రభుత్వం తాలూకు, జిల్లా కేంద్రాలందు, సమితి కేంద్రములందు నియమించిన వైద్యశాలలందు తగు మోతాదులో మందు సౌకర్యం కల్పగచేయుటలో ప్రతి వైద్యశాలకు డాక్టర్లను పంపుటలో విఫలమైనందుకు విచారాన్ని తెలియజేయుటకు.

To reduce the allotment of Rs.8,58,47,000 for Medical by Re 1

For not increasing the bed strength in Chittoor Headquarters Hospital.

To reduce the allotment of Rs 8,58,47,000 for Medical by Rs. 100

For not arranging conveyance to Ranga Hospital from Tirupathi since this Hospital is very far from Thirupati Town

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Rs. 100.

రాష్ట్రం మొత్తంపై కలరా వ్యాప్తి జోరుగా ఉన్నప్పటికి ప్రివెంటివ్ వ్యాక్సిన్ తగినంతగా ముందు సప్లై చేయలేనందులకు.

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by .. .. Rs. 100

To urge on Government to provincialise Naidupet dispensary in Nellore District during 1965-66.

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Rs. 100.

నెల్లూరు జిల్లా కనిగిరి హాస్పెటలుకు రోగులకు సరిపోవు మందులు సప్లైయి చేయనందుకు.

To reduce the allotment of Rs.8,58,47,000 for Medical by Rs. 100.

నెల్లూరు జిల్లా కనిగిరి తాలూకా తాళ్లూరు గ్రామములో సూపర్ డిస్పెన్సరీ నిర్మించనందుకు.

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Rs. 100

To urge on Government to Provincialise Buchireddi-pallem dispensary in Nellore District during the third plan period

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by .. . . Rs. 100

To urge on Government to introduce the system of Mobile Hospitals in the State, to start with one such Hospital to each District during 1965-66.

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Rs. 100.

ప్రభుత్వ ఆసుపత్రుల సలహా సంఘములు యేవని చేయక నామ మాత్రంగా వున్నందుకు.

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Rs. 100.

ప్రభుత్వ ఆసుపత్రులకు సప్లయికాబడే మందులు, రోగులకు వినియోగ పడక చీకటి మార్కెటులో తరలించబడుచున్నను, ప్రభుత్వము యెట్టి చర్యలు తీసుకొనకున్నందుకు.

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Rs. 100.

For the failure to increase patient Beds in Gooty Hospital of Anantapur District.

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Rs. 100

For not posting Lady Doctor in Gooty Hospital Anantapur District.

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Rs. 100

For not taking over Municipal Hospital of Guntakal, Anantapur District.

To reduce the allotment of Rs 8,58,47,000 for Medical by Rs. 100

విజయవాడలో హాస్పటలు నిర్మాణము గురించి 66–67 బడ్జటులో డబ్బు కేటాయించనందుకు.

To reduce the allotment of Rs 8,58,47,000 for Medical by Rs 100

విశాఖపట్నం కింగ్ జార్జి హాస్పటలులో రోగులకు యిచ్చే భోజనము మానవులు తినేదిగాలేదు ప్రభుత్వం యిచ్చే డబ్బు మేతకయినా, అది సక్రమంగా సరఫరా చేయబడలేదు. డబ్బు వ్యయమవుచున్నది. రోగులకు సక్రమంగా, సకాలమున తిండిలేదు. ఇందుకు ప్రభుత్వం ఏమి చర్య తీసికోనందుకు.

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Rs. 100

To urge the Government to take proper action to serve nourishing and compensatory diet to nurses undergoing training at King George Hospital, Visakhapatnam as they are not properly served with proper diet at present.

To reduce the allotment of Rs. 8,58,47,000 for Medical by Rs. 100.

To urge Government to include

దొరికి మంచి అభివృద్ధికలిగినా, ఆ ప్రాధాన్యతగాని, ఆ ప్రాముఖ్యతగాని వాటికి, ఈ సహకారసంఘాలకు మన రాష్ట్రంలో దొరకడంలేదు పోయిన కొన్ని సంవత్సరాలనుంచి ప్రత్యేకంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడినతరువాత కొద్దిగా ఎక్కువ ప్రాముఖ్యం సహకార సంఘాలకు దొరికినా, ఆ ఎంతో అభివృద్ధి చెందినా, ఈ అభిప్రృద్ధి సంతోషించదగినటువంటి level లో గాని ఇంకా ఎక్కువ గాని జరగలేదు. ముఖ్యంగా ఈ రోజులలో మనకు సహకార సంస్థలు గట్టిగా పనిచేయాలి. మనదేశంలో Co-operative common wealth కావాలి. Socialist pattern of society ఏర్పరచుకోవాలి అనే రోజులలో ఈ సహకార సంస్థలకు ప్రభుత్వ level లో ప్రజల level లో, ప్రతి level లో కూడా చాలా ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం ఉన్నది ముఖ్యంగా ఈ సహకార సంఘాలలో యీ గ్రామ level లో ఉండే వ్యవసాయ పరపతి సంఘాలు ఏవైతే ఉన్నాయో వాటికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం ఉన్నది 1960-61 లో 16 కోట్ల. 60 లక్షలు రూపాయలు యీ పరపతిసంఘాలద్వారా యిస్తే, ఈ సంవత్సరం 22 కోట్లు చిల్లర రూపాయలు ఇవ్వబడినాయి. ఈ అభివృద్ధిచూస్తే కొద్దిగా ఎక్కువగా ఉన్నాకూడా, మనం cost of cultivation చూచినట్లయితే, అప్పటికీ. ఇప్పటికీ ఎక్కువ ఇవ్వడంలేదు రైతులకు ఆ 4 సంవత్సరాలక్రితం ఉన్న 16 కోట్ల 50 లక్షలు రూపాయలుకు, ఈనాటికి 22 కోట్ల రూపాయలుకు లెక్కచేసి చూస్తే cost of cultivation కు యీ డబ్బు చాలదు. అంతేకాకుండా యీ money value యీరోజు యిచ్చే 22 కోట్లుకంటే, 16 కోట్ల, 50 లక్షలకే ఎక్కువ ఉన్నదని చెప్పవచ్చు. ఈరోజు దేశమంతాకూడా మనం [illegible] సమస్యలో అతిముఖ్యమైన సమస్య ఆహారధాన్యాల ఉత్పత్తి సమస్య ప్రభుత్వం irrigation మీద వేరే agricultural Budget పైన కోట్ల రూపాయలు ఈ ఆహారోత్పత్తి పెంచడానికి ఖర్చు పెడుతున్నది కాని, ముఖ్యమైన విషయము, ఈ రోజున రైతు ఎదుర్కొంటున్నటువంటిది పరపతి గాని, డబ్బుగాని సహకార సంఘాల ద్వారా దొరకకపోవడంవల్లనే చాల పెద్ద ఇబ్బందులు రైతులకు వస్తున్నాయి. ముఖ్యంగా ఇప్పుడుకూడ నూటికి, 50, 60 వంతులు డబ్బు షావుకార్ల ద్వారానే దొరుకుతున్నాయి. సహకార సంఘాల ద్వారా ఇచ్చేటటువంటి డబ్బు చాలా సరిపోనటువంటి పరిస్థితి ఉన్నది. ఇప్పటికి ఎకరానికి, 40 రూపాయలు, 50 రూపాయలు ఇచ్చిన, ఆ డబ్బు మాత్రం రైతుకు ఏ విధంగాను సరిపోనటువంటి పరిస్థితి ఉన్నది ఈ విషయం ఆలోచించడానికి 1960-51 లో Reserve Bank వాళ్లు Rural Credit Survey ఒకటి చేయించి 1954 లో దాని report కూడా తెచ్చి వారు కొన్ని సూచనలు చేసినన్నారు. ప్రభుత్వము అమలు పెట్టేదానికని. ఆ సూచనలు ప్రకారం పరపతి సంఘాలు ఏవైతే భూములను mortgage చేసుకోని డబ్బు ఇస్తుందో దానికి బదులు production loans అని ఇచ్చి భూమిని mortgage చేసుకోకుండా వీలైతే పంట చేన్లలో ఉంటుందో ఆ పంటను చూచి డబ్బు ఇవ్వాలని వారు ఒక సిఫార్సు చేసి ఉండిరి. Ford Foundition Committee వాళ్లు కూడా తమ report లో ఇదే విధంగా చేయాలని సిఫార్సు చేసి ఉండిరి. అదే విధంగా మహారాష్ట్రలో

కొన్ని జిల్లాలలో సిఫారసు అమలు పెట్టి వాటిని implementకూడా చేసి ఉన్నారు. ముఖ్యంగా అహ్మద్‌నగర్ district ఇంకా కొన్ని జిల్లాలలో చూస్తే, Central Bank కే 5 కోట్లకు పైగా వాళ్లు ఆ సంవత్సరం co-operation గాని, production loans గాని ఆ రోజులలో ఇచ్చినారు. దాని ప్రకారంగా మనదగ్గర కూడ ఇప్పుడు recoveries గాని, collections గాని బాగలేదంటే ఈ రోజు రైతులు ఏమి చేస్తున్నారంటే మన సహకార సంఘాల ద్వారా ఇచ్చే డబ్బు వాళ్ల అవసరానికి ఏదో 1/10 th, 1/15, $\frac{1}{8}$ th తప్ప అంతకంటే ఎక్కువ ఉపయోగానికి రావడంలేదో. ఎందుకంటే cost of cultivation పెరిగింది.

The House then audjourned till Half past Eight of the Clock on Monday, the 15th March, 1965.

APPENDIX

సహకారశాఖ డిమాండు వివరణ

1965-66

1964-65 లో ఆంధ్రప్రదేశ రాష్ట్రంలోని సహకారశాఖ కార్యకలాపాలను, సహకారోద్యమ ముఖ్యాంశాలను గురించిన వివరణ

దేశంలోని గ్రామీణ ప్రాంతాల పునర్నిర్మాణం, సమతుల్యమైన సత్వర ఆర్థికాభ్యున్నతి ధ్యేయంగా పెట్టుకున్న మన పంచవర్ష ప్రణాళికలు ఉత్పత్తికి తయారింపుకు, క్రయ విక్రయాలకుచెందిన రంగాలలో అభివృద్ధి పథకాలను అమలు పరచడంలో సహకార విధానం అత్యంత ప్రధానమైన పాత్ర వహిస్తుందని స్పష్టపడుతున్నాయి. ఎందుచేతనంటే ప్రజాస్వామిక పద్ధతులద్వారా ఆర్థికాభ్యున్నతిని సాధించడంలో సహకారోద్యమం మిక్కిలి అనువైన సాధనం. అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థలో సహకారశాఖ నిర్వహించే పాత్ర, సహకారాభివృద్ధి కార్యక్రమం యొక్క లక్ష్యం ప్రణాళికలతోపాటు నానాటికి విస్తృతమవుతున్నాయి. దేశమందలి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడంలో సహకారోద్యమం ప్రముఖ స్థానం వహిస్తున్నది. మన ఆంధ్రప్రదేశ్‌లో సహకారోద్యమం ఈ విషయంలో అద్భుతమైన ప్రగతిని సాధించింది. ఈ రంగం బహుముఖ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. ఆర్థిక, సాంఘిక కార్యకలాపాల నిర్వహణకు ఈ సహకార సూత్రం విస్తరింపజేయబడింది. రాబోయే సంవత్సరాలలో ఇదే కార్యసరళి తప్పక కొనసాగుతుంది. మన రాష్ట్రంలో మూడవ ప్రణాళికారంభంనాటికి 89 లక్షల మంది సభ్యులతోను, రూ 180 కోట్ల నిర్వహణ మూలధనంతోను 24,856 సహకారసంఘాలు పని చేస్తూవుండేవి. కాగా ఈవాడు 89 లక్షల మందికిపైగా సభ్యులతోను, రూ.200 కోట్ల నిర్వహణ మూలధనంతోను దాదాపు 80,000 సంఘాలు వివిధ రకాలైనవి పనిచేస్తున్నాయి.

వ్యవసాయ పరపతి

కార్యక్రమం, ప్రగతి

వ్యవసాయ పరపతి రంగంలో చెప్పుకోతగినంతగా ప్రగతి సాధించబడింది. రెండవ ప్రణాళిక చివరనాటికి రాష్ట్రంలోవున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు 14,000. రాష్ట్రంలోని 84 శాతం గ్రామాలకు ఈ పరపతి సంఘాలు ఉపకరించేవి. వీటిలోని సభ్యులసంఖ్య 15.89 లక్షలు అంటే మొత్తం రాష్ట్ర గ్రామీణ జనాభాలో 25 శాతం అన్నమాట ఆయా అదునులలో వ్యవసాయం పనులకోసం (ఫలసాయపు ఋణాలు కాకుండా) వ్యవసాయదారులకు ఇస్తున్న స్వల్ప కాలిక, మధ్యకాలిక ఋణాలు ఏటేటా అధికమవుతున్నాయి ఈ మొత్తం 1955-56 లో రూ. 5 కోట్లు వుండగా 1960-61 నాటికి రూ 16.50 కోట్లకు, 1963-64 నాటికి రూ 22 కోట్లకు పెరిగింది రెండవ ప్రణాళిక కాలం ఆఖరుకు మొత్తం 14,000 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలోను రూ. 408 లక్షలు వాటా మూలధనంగాను, రూ. 87 లక్షలు డిపాజిట్లుగాను వున్నాయి.

పంచవర్ష ప్రణాళికల క్రింద వ్యవసాయోత్పత్తిని అధికం చేయడంలో సాధించ వలసిన ప్రగతి దృష్ట్యా, నాలుగవ ప్రణాళిక ఆఖరయ్యేసరికి వ్యవసాయ దారుల పరపతి అవసరాలను కనీసం 50 శాతం వరకైనా తీర్చాలనేది ఈ సహకార సంఘాల ఆశయం తదనుసారంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో రెండవ ప్రణాళిక చివరనాటికి వున్న 15.89 లక్షల సభ్యత్వాన్ని మూడవ ప్రణాళిక ఆఖరు నాటికి 40 లక్షలకు పెంచాలని మూడవ ప్రణాళిక లక్ష్యిస్తున్నది. అంతేకాదు, సహకార సంఘాలు 1960-61 లో ఇచ్చిన స్వల్పకాలిక మధ్యకాలిక, ఋణాల మొత్తం రూ. 16.50 కోట్లు. మూడవ ప్రణాళిక చివర సంవత్సరంలో ఈ మొత్తాన్ని రూ. 30 కోట్లకు పెంచాలని లక్ష్యం. కాగా మనరాష్ట్రంలో ఈ స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాల క్రింద అవసరమైన వ్యవసాయ పరపతి మొత్తం దాదాపు రూ. 200 కోట్లు అని ఆంచనా వేయబడింది.

27 లక్షల గ్రామీణ కుటుంబాలకు అంటే మొత్తం గ్రామీణ కుటుంబాలలో 45 శాతం మేరకు ఉపయోగపడేటట్లు చేయాలన్నది. 1964-65 సంవత్సరానికి పెట్టుకున్న లక్ష్యం, ఇందుకుగాను ఇంతవరకు 20.62 లక్షల కుటుంబాలకు అంటే దాదాపు 65 శాతం కుటుంబాలకు—ఈ సంఘాలు ఉపయోగిస్తున్నాయి. 1964-65 ఆఖరు నాటికి 90 శాతం గ్రామాలకు, 88 శాతం గ్రామీణ కుటుంబాలకు ఉపకరించగల సుమారు 15,000 సంఘాలు ఏర్పడతాయని ఆశించబడుతున్నది స్వల్ప కాలిక, మధ్యకాలిక ఋణాల క్రింద రూ. 25 కోట్లను జారీచేయాలని లక్ష్యం పెట్టుకోగా ఇంతవరకు రు. 22 కోట్లు జారీచేయడం జరిగింది. ఈ సంఘాలలో వాటామూల ధనం క్రింద రూ. 500 లక్షలు, డిపాజిట్ల క్రింద రూ 171 లక్షలు వున్నాయి. సహకార సంఘాలు తమ కార్యకలాపాలను ప్రగతిశీలతతో విస్తృత పరచుకొనడానికి వీలుగా ఆయా సంఘాలను అనేక విధాలుగా పటిష్టం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

సహకార పరపతిని అభివృద్ధి పరచడానికి తీసుకోబడిన చర్యలు .

రెండవ ప్రణాళికలోవున్న 6,000 సంఘాలనుగాక మూడవ పంచవర్ష ప్రణాళికకాలంలో అదనంగా 4,000 సంఘాలను పునరుజ్జీవింపచేయడానికి ఉద్దేశించ బడింది. సేవా సహకార సంఘాలుగా అవి కట్టుదిట్టమైన రీతిలో పని చేయడానికే ఈ కార్యక్రమం ఉద్దేశింపబడింది

1963-64 లో 1,771 సంఘాలు సేవాకార్యక్రమాలను చేపట్టడానికి సభ్యులకు రసాయినిక ఎరువులు మొదలైన వాటిని పంచడానికి పూనుకున్నాయి. ఈ కార్య క్రమం నిర్వహించే ప్రతి సంఘానికి 5 సంవత్సరాలలో రూ 900 ల సబ్సిడీ ఇవ్వబడుతూవుంది. ఇది ప్రధానంగా ఆయా సంఘాలు సేవకార్యక్రమాలను చేపట్టడానికి, ప్రోత్సాహాన్నివ్వడానికి ఉద్దేశింపబడింది. కన్సైనుమెంటు—పరపతి ప్రాతిపదికపై రసాయనిక ఎరువులను పంపిణీచేయడానికి, వాటిని వస్తురూప ఋణంగా ఇవ్వడానికి సుమారు. 3,200 సంఘాలు చిల్లర వర్తక సంఘాలుగా ఎంపిక చేయబడ్డాయి.

ప్రాథమిక పరపతి సంఘాలలో ప్రభుత్వ వాటా :

పెద్దతరహా సహకార సంఘాలు, గ్రామీణ బ్యాంకులతోసహా గ్రామీణ సంఘాల ఆర్థిక వనరులను పటిష్ఠంచేసే ఉద్దేశంతో వాటి పాటమూలధనానికి ప్రభుత్వం ఇంతవరకు రూ 57.04 లక్షల మొత్తాన్ని చెల్లించింది.

ఆర్థిక సహాయాన్నిచ్చే బ్యాంకుల వనరుల పెరుగుదల :

ఆర్థిక సహాయాన్నిచ్చే సంస్థలుగా ఎపెక్సు, సహకార కేంద్ర బ్యాంకులు ప్రణాళికక్రింద పరపతి లక్ష్యాలను సాధించడంలో ప్రముఖపాత్ర వహిస్తున్నాయి. 1964 జూన్ 30వ తేదీనాటికి మొత్తం నిర్వహణ మూలధనం ఎపెక్సు బ్యాంకులలో రూ. 24 కోట్లకు సహకార కేంద్ర బ్యాంకులలో రూ. 86 కోట్లకు మించివుంది. అవి రూ. 11 72 కోట్ల మేరకు డిపాజిట్ల రూపంలో పొదుపు చేయించగలిగాయి.

ఆర్థి సహాయాన్నిచ్చే బ్యాంకులలో ప్రభుత్వ వాటా, రిజర్వు బ్యాంకునుండి పరపతి పరిమితులు :

ఎపెక్సు, సహకార కేంద్ర బ్యాంకుల వాటా మూలధనానికి (30-6-64 వరకు) ప్రభుత్వం రూ. 2.33 కోట్ల మొత్తం చెల్లించింది. దీనివల్ల తమకు ఋణ సేకరణలోగల గరిష్ఠ శక్తిని పెంపుచేసుకొని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి అధిక పరపతి సౌకర్యాన్ని పొందేటందుకూ, సొంత నిధులను పెంపు చేసుకోడానికీ వీలుంటుంది. 1964-65 లో రెండు కేంద్ర సహకార బ్యాంకుల వాటా మూలధనానికి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 4 లక్షల మొత్తం మంజూరు చేయబడింది. ఎపెక్సు, కేంద్ర సహకార బ్యాంకుల వాటా మూలధనానికి చెల్లింపు చేయడానికిగాను వ్యవసాయ కార్యాలకోసం ఇచ్చే దీర్ఘకాలిక ఋణాలకు చెందిన జాతీయనిధి నుండి అప్పుగా రూ. 75 లక్షలను మంజూరు చేయవలసినదిగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాను కోరాలని సంకల్పించబడింది

ప్యాకేజీ కార్యక్రమం :

సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం (ప్యాకేజి పథకం) అమలులోవున్న పశ్చిమ గోదావరి జిల్లాలో ఉత్పత్తి ప్రణాళికను ఆధారంగా చేసుకొని సకాలంలో తగినంత పరపతి సౌకర్యాన్ని కల్పించడంలోను, మేలురకం విత్తనాలు, రసాయనిక ఎరువులు, తెగుళ్ల మందులు మున్నగువాటిని సరపరా చేయడంలోను, వ్యవసాయ ఫలసాయం స్టోరేజీ, మార్కెటింగులకు పరపతి సౌకర్యాలకు సంబంధం కలుగజేయడంలోను సహకార సంఘాలు ప్రముఖపాత్ర వహిస్తున్నాయి. ఆ ప్రాంతంలో పనిచేస్తున్న కేంద్ర బ్యాంకులు వ్యవసాయదారులకు అవసరమయ్యే నిధులను సమకూర్చడానికి వీలు కలిగించే ఉద్దేశంతో రిజర్వు బ్యాంకు 1964-65 లో రూ. 206 లక్షుల మేరకు స్వల్పకాలిక పరపతి సౌకర్యాలను మంజూరు చేసింది అందులో రూ. 131.15 లక్షులకు ప్రభుత్వం పూచీ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పథకంక్రింద 429 గ్రామాలున్నాయి.

మార్పుచేసిన ప్యాకేజీ పథకం

ఆహారోత్పత్తిని అధికం చేయడానికి, ఆహార నిలవలను తగినంతగా ఏర్పాటు చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ లో 10 జిల్లాలలో మార్పు చేయబడిన ప్యాకేజీ పథకం ప్రవేశ పెట్టబడింది.

ఈ పథకం 1963-64 లో ప్రవేశ పెట్టబడింది. 1963-64, 1964-65, 1965-66—ఈ మూడేళ్లపాటు దీనిని అమలుపరచాల్సి వుంటుంది. ఎంపిక చేయబడిన మొత్తం ప్రాంతాలలో పథకం అమలు జరుపబడుతున్న మొదటి సంవత్సరంలో 40 శాతం వరకు, రెండవ సంవత్సరంలో 70 శాతం వరకు, మూడవ సంవత్సరంలో 100 శాతం వరకు విస్తరింపజేయాలని ఉద్దేశించబడింది ఈ పథకంక్రింద సహకార సంఘాలు సకాలంలో తగినంత పరపతిని కలిగించగలవని ఆశించబడుతున్నది.

పరపతి అవసరాలు :

ఈ పథకం క్రింద పరపతి అవసరాలు మొదటి సంవత్సరం రూ 10.25 కోట్లు, రెండవ సంవత్సరం రూ 17.93 కోట్లు, మూడవ సంవత్సరం రూ 25.62 కోట్లు వుంటుందని వ్యవసాయ శాఖ డైరెక్టరు అంచనా వేశారు. సహకార సంఘాలలో తగినన్ని నిధులు లేనందువల్ల మొదటి రెండు సంవత్సరాలలో ఉద్దేశించిన లక్ష్యాలను సాధించలేక పోవడం జరిగింది. అయినప్పటికి ఈ బ్యాంకులు వాటా మూలధన విరాళాన్ని, ఇతర ఆర్థిక సహాయాన్ని అవసరమైనప్పుడెల్లా ఇవ్వడంద్వారా 1965-66 లో ఈ పథకం క్రింద అవి పూర్తి పరపతి అవసరాల మేరకు సొమ్ము సమకూర్చుకోవడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

పైన తెలిపినట్లుగా 1965-66 సంవత్సరానికి పరపతి అవసరాలు రూ 25.62 కోట్లుగా నిర్ణయించబడింది. ఇందులో రూ. 6.75 కోట్ల మొత్తం మామూలుగా యిచ్చే వడ్డీతగ్గింపు రూ. 2.14 కోట్లు మార్పుచేయబడిన పథకం క్రింద అదనపు మొత్తంగాను సమకూర్చబడుతున్నది. ఆ విధంగా ఈ పథకం క్రింద సమకూర్చవలసిన మొత్తంలో రూ. 16.73 కోట్లు కొరత కనుపిస్తుంది.

ప్యాకేజీ పథకం అమలులోనున్న 10 జిల్లాలలోను పై మేరకు పరపతిని కల్పించడానికిగాను ఆయా జిల్లాలలోని కేంద్ర బ్యాంకులు తమ వాటా మూల ధనాన్ని రూ 8 కోట్లవరకు ఇంకా పెంచుకోవడం అవసరమయింది. బ్యాంకులు తమ డిపాజిట్ల పరిస్థితిని మెరుగుపరచుకోవాలని ఆదేశమివ్వడం జరిగింది.

దీర్ఘకాలిక పరపతి ప్రగతి :

మన రాష్ట్రంలో రెండవ ప్రణాళిక ఆఖరునాటికి 104 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులున్నాయి. 1964-65 ఆఖరునాటికి భూమి తనఖా బ్యాంకులను ఏర్పాటుచేయడానికి వీలుకానట్టి ఏవో కొన్ని ఏజన్సీ ప్రాంతాల్లో తప్ప రాష్ట్రంలోని ప్రతి తాలూకాలోను భూమి తనఖా బ్యాంకు వుంటుందని ముఖ్యమంత్రి, అప్పటి ఆర్థిక, సహకార మంత్రి సభాముఖంగా హామీ యిచ్చారు. ఈ హామీ ప్రకారం ఏవో కొన్ని ఏజన్సీ ప్రాంతాల్లోతప్ప అన్ని తాలూకాల్లోను ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులను ఏర్పాటుచేయడం జరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతం 173 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులున్నాయి. మిగిలిన తాలూకాలు గిట్టుబాటయిన యూనిట్లు కానందున ఆ తాలూకాల్లో ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులను ఏర్పాటుచేయడానికి సాధ్యంకాదని తలంచబడింది. భూమి తనఖా బ్యాంకులు ఏటా యిస్తున్న అప్పులు 1955-56లో రూ 62 లక్షలు వుండగా 1963-64 లో రూ 884 లక్షల వరకు క్రమేణా పెరిగాయి. 1964-65 సంవత్సరానికి రూ. 515 లక్షలు అప్పులు ఇవ్వాలని లక్ష్యంకాగా 1964 నవంబరు 30 వ తేదీ నాటికి రూ. 245 లక్షల మొత్తాన్ని అప్పుగా ఇచ్చింది. ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులకు సంబంధించి 30-6-64 నాటికి రావలసి వున్న మొత్తం అప్పుపైకం రు. 1,528 67 లక్షలు.

ప్రభుత్వంనుంచి పరపతి సౌకర్యాలు :

ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు తమ రుణసహాయ కార్యక్రమాన్ని జయప్రదంగా అమలు జరిపేటట్లు చేయడానికై రాష్ట్రప్రభుత్వం రూ. 42 లక్షల మొత్తాన్ని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 200 లక్షల మొత్తాన్ని ఏటా స్వల్పకాలిక పరపతి సౌకర్యాన్ని అందజేస్తున్నాయి.

డిబెంచర్లకు ప్రభుత్వ గ్యారంటీ :

డిబెంచర్లను జారీ చేయడంద్వారా నిధులను సమకూర్చుకున్న తరువాత ఈ స్వల్పకాలిక ఋణాలు ప్రతియేట తిరిగి చెల్లింపబడుతూ వున్నాయి. అనుమతి పొందిన ట్రస్టీ సెక్యూరిటీలయిన ఈ డిబెంచర్లకు ప్రభుత్వ గ్యారంటీ ఉన్నది. మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయిన నాటినుండి ఇంతవరకు ఆంధ్ర ప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు రూ. 1,272.50 లక్షల మేరకు డిబెంచర్లను జారీచేసింది. 15-2-1965 నాటికి పబ్లిక్ డిపాజిట్లలో వున్న డిబెంచర్ల మొత్తం రూ 1,[illegible] లక్షలు కాగా సింకింగు ఫండుకు జమ అయిన మొత్తం రూ. 391 49 లక్షలు. డిబెంచర్ల విషయంలో ప్రభుత్వం యిచ్చిన గ్యారంటీ రూ. 1,[illegible] లక్షలనుండి రూ. 2,500 లక్షలకు పెంచడం జరిగింది. బ్యాంకు వాటా

మూలధనం రూ. 148 లక్షలక్కుగాను 30-6-64 నాటికి ప్రభుత్వం చెల్లించినది రూ. 66 లక్షలు.

ప్రాజెక్టు ప్రాంతాలలో పూర్తి ఆర్థికసహాయ పథకం :

ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు కార్యక్రమంలో తాను మామూలుగా అప్పులిచ్చే కార్యకలాపాలకుతోడు ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులద్వారాను ప్రాథమిక భూమి తనఖా సహకార సంఘాల ద్వారాను మూసీ, కడం, కె. సి కాల్వ, నాగార్జునసాగర్ మొదలయిన ప్రాజక్టుల క్రింద ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక పథకాలుకూడ చేరివున్నాయి. మూసీ మధ్యతరహా నీటిపారుదల ప్రాజక్టుక్రింద వ్యవసాయదారులకు అవసరమయ్యే స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలన్నింటినీ, తెలంగాణాలోని గ్రామీణ సహకార సంఘాల ద్వారానూ, ప్రాథమిక భూమి తనఖా సహకారసంఘాల ద్వారాను ఇవ్వదలచిన పూర్తి ఆర్థిక సహాయ పథకం పూర్తిచేయబడింది 30,000 ఎకరాల భూమిని సాగుక్రిందికి తేవడానికై 3 సంవత్సరాలపాటు రూ 75 లక్షల మేరకు దీర్ఘకాలిక ఋణసౌకర్యం కలిగించడానికీ, స్వల్పకాలిక ఋణంక్రింద వరుసగా మొదటి మూడు సంవత్సరాలలోను రూ. 8 లక్షలు, రూ. 16 లక్షలు, రూ. 24 లక్షలు ఇవ్వడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. కేవలం మూసీప్రాజక్టు ప్రాంతంలో దీర్ఘకాలిక ఋణ సౌకర్యాన్ని సమకూర్చగలందులకై ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకుకు స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా, ప్రభుత్వ హామీపైన రూ. 25 లక్షల మేరకు నగదు పరపతి సౌకర్యాన్ని మంజూరు చేసింది.

కె. సి కాల్వ, కడం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతాలక్రింది భూములకు సాగునీటి వ్యవస్థ చేయడానికై దీర్ఘకాలిక ఆర్థిక సహాయాన్ని అందజేయాల్సిన పథకాలకు సంబంధించి ఈ మూడు ప్రాజెక్టు ప్రాంతాలక్రింది భూములను అభివృద్ధి పరచే నిమిత్తం భూమి తనఖా బ్యాంకులు అద్యతన భావిలో ఈ క్రింద తెలిపిన విధంగా రూ 1,071 లక్షల మొత్తాన్ని అందజేయవలసి వుంటుందని తలచబడుతున్నది.

	ఆర్థిక సహాయం అందజేయవలసిన ప్రాంతం (ఎకరాలలో)	మొత్తం రూపాయలు (లక్షలలో)
1. నాగార్జున సాగర్ ప్రాజెక్టు— గుంటూరు, నల్గొండ జిల్లాలలో 5.79 లక్షల ఎకరాలు	2.90 లక్షలు	831
2. కడం (ఆదిలాబాదు జిల్లా) 0.65 లక్షల ఎకరాలు	0.25 లక్షలు	75
3. కె సి కాల్వ (కర్నూలు జిల్లా) 0.98 లక్షల ఎకరాలు	0.50 లక్షలు	165

ఆంధ్రప్రదేశ రాష్ట్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకు బొంబాయిలోని అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషను సహాయంతోను, రాష్ట్ర ప్రభుత్వం సహాయంతోను ప్రత్యేక డిబెంచర్ల రూపంలో నిధులను సేకరించడలచింది. పై తెల్పిన పథకాలు 1964 సంవత్సరం మధ్యభాగంనుంచి త్వరితగతిని అమలు పరచబడుతున్నాయి. మామిడితోటలు, కొబ్బరితోటలు మున్నగువాటి పెంపకానికి గాను దీర్ఘకాలిక ఋణాలు ఇచ్చేనిమిత్తం ఈ దిగువ వివరించిన మరో పది పథకాలను గురించి ప్రభుత్వం, అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషను పరిశీలిస్తున్నవి :—

1. జూలేరు ప్రాజెక్టు పథకం	...	రూ. 4,50,000
2. మధ్య పెన్నారు పథకం	...	రూ. 72,00,000
3. చీపురుపల్లి తాలూకాలో మామిడితోటలను పెంచే పథకం	...	రూ. 6,00,000
4. విశాఖపట్నం జిల్లాలో కొబ్బరితోటల అభివృద్ధికి సంబంధించిన పథకం	...	రూ. 7,00,000
5 తోటవారిపాలెం పంపింగు పథకం	...	రూ. 8,08 200
6. నూజివీడు తాలూకాలో మామిడి తోటలు పెంచే పథకం	...	రూ. 7 83,500
7. గన్నవరం తాలూకాలో 100 బోరు బావులను త్రవ్వే పథకం	...	రూ. 10,80,000
8. రామడుగు పథకం	...	రూ. 7,50,000
9. రామభద్రునిపల్లి పథకం (కడప్పాలు జిల్లా)..		రూ. 1,61,000
10. ఖమ్మం చిన్నతరహా నీటిపారుదల పథకం . .		రూ. 9,00,000

రాష్ట్రంలో సమకూర్చిన నీటిపారుదల సౌకర్యాలను ఎట్టి ఆలస్యం జరగకుండా చక్కగా వినియోగం చేసుకునేట్టు చూడడానికై ఇతర ప్రాజక్టు ప్రాంతాలలో కూడా భూములను సేద్యార్హం చేసుకోగలందుకుగాను ఋణాలను ఇచ్చే అవకాశాలను గురించి బ్యాంకు పరిశీలిస్తున్నది. అందుచేత రాష్ట్రంలో వ్యవసాయ రంగంయొక్క భావి పురోభివృద్ధి విషయంలో భూమి తనఖా బ్యాంకులు ప్రముఖ పాత్రను వహిస్తాయి.

మార్కెటింగు, ప్రాసెసింగు సౌధారణ ప్రగతి

సహకార సంఘాల సభ్యుల వ్యవసాయ ఫలసాయానికి సంబంధించి తగిన క్రయవిక్రయ సౌకర్యాలను కల్పిస్తేనే తప్ప సహకార పరపతిని విస్తరింపజేసే ఏ కార్యక్రమంగాని విజయవంతం కాజాలదు. మూడవ ప్రణాళికా కాలంలో క్రొత్తగా 40 సంఘాలను ఏర్పాటుచేయాలని సంకల్పించగా ఇంతవరకు 37 సంఘాలను ఏర్పాటుచేయడం జరిగింది దానితో సంఘాల సంఖ్య 283 కు పెరిగింది. రాష్ట్రంలోని ముఖ్యమైన మండీలు పేటా కూడలి కేంద్రాలు అన్నీ

ఈ సంఘాల క్రిందికి వచ్చాయి. 1963–64 లో ఆదిలాబాదు, వరంగల్, నల్గొండ, ఖమ్మం, మెదక్ లలో 5 జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు ఏర్పాటు చేయబడడంతో రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక జిల్లా సహకార మార్కెటింగు సంఘం చొప్పున మొత్తం 20 జిల్లాలలోను 20 జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు పనిచేస్తున్నాయి.

ఆర్థిక సహాయం :

సహకార మార్కెటింగు పద్ధతిని పెంపొందించడానికై ప్రభుత్వం 200 మార్కెటింగు సంఘాల వాటా మూలధనానికి రూ. 48 లక్షల మొత్తాన్ని చెల్లించింది. 676 గోదాములకును, 114 ప్రాసెసింగు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికిని ఆర్థిక సహాయాన్ని సమకూర్చింది 1964–65 లో రూ. 2.60 లక్షలు ఖర్చు కాగల మరో నాలుగు బియ్యపు మిల్లులను ఏర్పాటుచేయడానికి ఆర్థిక సహాయం అందజేయబడింది 1964–65 లో 22 గోదాములకు రూ. 5.20 లక్షల మొత్తం సహాయంగా ఇవ్వడం జరిగింది. మార్కెటింగు సంఘాలు తమ స్వంత నిధులను అధికం చేసుకుని తద్వారా ఇంకా ఎక్కువ మొత్తంలో రుణం సేకరించడానికి అర్హతను పొందేటట్లు చేయడానికిగాను 1964–65 లో ఆ సంఘాలకు రూ. 2.00 లక్షల మొత్తం వాటా మూలధనంక్రింద ఇవ్వడానికి సంకల్పించబడింది. ఈ మొత్తాన్ని ఇవ్వడంలో, చిన్నతరహా ఉత్పత్తిదార్లనుండి వ్యవసాయ ఫలసాయాన్ని నేరుగా కొనుగోలు చేస్తున్న సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వడానికి కూడా సంకల్పించబడింది. కేంద్ర కార్యాలయంలోను, ప్రధాన ప్రాంతీయ కేంద్రాలు మూడింటిలోను అవసరమైన మార్కెటింగు సిబ్బందిని నియమించుకునే నిమిత్తం 1964–65 లో ఆంధ్ర కో–ఆపరేటివ్ మార్కెటింగు ఫెడరేషన్‌కు రూ. 20,000 లు నిష్కండీగా మంజూరు చేయబడింది.

సహకార మార్కెటింగు పద్ధతి అభివృద్ధికోసం 1965–66 లో మార్కెటింగు సంఘాలు తమ స్వంత నిధులను పెంపొందింపజేసుకొనే నిమిత్తం రూ. 2.00 లక్షల ప్రభుత్వ వాటా మూలధనాన్ని ఇవ్వడానికిని, నాలుగు ప్రాసెసింగు యూనిట్లను నెలకొల్పే నిమిత్తం రూ 3.25 లక్షల వాటా మూలధనాన్ని అదనంగా సమకూర్చడానికిని సంకల్పించబడింది.

త్వరితగతి కార్యక్రమం :

సహకార రంగంలో స్టోరేజీ సదుపాయాలను అధికంచేసి, తద్వారా వీలైనన్ని ఎక్కువ సరళరా కేంద్రాలనుంచి రైతులకు రసాయనిక ఎరువులవంటి వ్యవసాయ అవసరాలను అందజేయడానికి వీలుగా ప్రభుత్వం, త్వరితగతి కార్యక్రమం క్రింద ఒక్కొక్క ప్రధాన గోదాముకు రూ. 25,000 ల చొప్పున 24 ముఖ్య గోదాముల నిర్మాణానికి, ఒక్కొక్క గ్రామీణ గోదాముకు రూ. 12,500 చొప్పున 200 గ్రామీణ గోదాముల నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది ఈ విధంగా వీటన్నింటిమీద పెట్టుబడి రూ. 31 లక్షలు. సంఘాలను ఎంపిక చేసుకోవడం, గోదాముల నిర్మాణానికై స్థలాలు నిర్ణయించడం వాటి స్కెచ్‌లు రూపొందించడం ఎగ్జిక్యూటివ్ పనులకు తుదిరూపం ఇవ్వబడింది.

పీటి నిర్మాణంపని (స్థానిక పరిపాలన) చీఫ్ ఇంజనీరుకు అప్పగించబడింది. గోదాముల నిర్మాణాన్ని 31-9-1965 నాటికి పూర్తిచేయడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం జి సి ఐ షీట్లను ప్రత్యేకంగా కేటాయించింది.

మార్కెటింగు కార్యకలాపాలు

కేంద్ర ప్రతిపాదిక పథకాల క్రిందను, రాష్ట్ర ప్రభుత్వ పథకాల క్రిందను ఏర్పాటు చేయబడిన వాడకందార్ల సహకార స్టోర్లకు సరఫరాచేసే నిమిత్తం మామూళ్ళ కాలంలో ఉత్పత్తి కేంద్రాలనుండి బియ్యం, పప్పుధాన్యాలు, మిర్చి, వగైరా అవసర వస్తువులను సేకరించే పనిని ప్రభుత్వం 1963-64 లో ఆంధ్ర సహకార మార్కెటింగు ఫెడరేషనుకు అప్పగించింది ఈ మార్కెటింగ్ ఫెడరేషను స్టోర్లకు రూ. 20 లక్షలకు పైగా విలువచేసే బియ్యం వగైరా వస్తువులను సరఫరా చేసింది 1964 జూన్ నుండి 1964 డిసెంబరు వరకు గడ్డు కాలంలో హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలకు అవసరమైన బియ్యం బఫర్ స్టాకులను సేకరించి సరఫరాచేసే పనిని కూడా ప్రభుత్వం ఆంధ్ర సహకార మార్కెటింగు ఫెడరేషనుకే అప్పగించింది ఈ సందర్భంలో ఫెడరేషను రూ. 40 లక్షలకు పైగా విలువచేసే బియ్యాన్ని ఖరీదు చేసింది.

ఇంతేకాకుండా రాష్ట్రంలోని ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలు, జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు 1963-64 లో రూ. 200 లక్షలకు మించి విలువచేసే వ్యవసాయ ఫలసాయాన్ని తామే స్వయంగాను, ఏజెన్సీ పద్ధతి ద్వారాను ఖరీదు చేశాయి. సభ్యులకు రూ. 200 లక్షలకుపైగా ఫలసాయ రుణాలుకూడా ఇవ్వబడినాయి

ఆంధ్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషను ఈ సంవత్సరం కేంద్ర ఆహార మండలికి 60,000 టన్నుల బియ్యాన్ని సరఫరా చేయడానికి అంగీకరించింది. జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలద్వారా రైతులనుండి వడ్లను కొనుగోలుచేసి ఫెడరేషను కిరాయకు తీసుకొన్న బియ్యపు మిల్లులలోగాని స్వంత బియ్యపు మిల్లులలోగాని వాటిని మరబట్టించి బియ్యం సరఫరాచేస్తుంది. ఈ పనిని చేపట్టే నిమిత్తం సహకార సంఘాలకు అడ్వాన్సుల రూపంలో అందజేయడానికి ప్రభుత్వం రూ. 100 లక్షల మొత్తాన్ని మంజూరుచేసింది.

వడ్ల ప్రాసెసింగు :

రాష్ట్రంలో సాగుచేయబడే ప్రధాన పంటలలో వరి ప్రముఖ స్థానాన్ని వహిస్తుంది. వడ్లను ప్రాసెసింగు చేయడమనేది మార్కెటింగు దృష్ట్యా అత్యవసర మైన విషయం మూడవ ప్రణాళికా కాలంలో ఇంతవరకు 10 బియ్యపు మిల్లులను ఏర్పాటుచేయడానికి ఆర్థికసహాయం చేయడం జరిగింది.

సహకార రంగంలో బియ్యం మరబట్టే సౌకర్యాలను అధికం చేయడానికై అదనంగా బియ్యపు మిల్లులను నెలకొల్పే నిమిత్తం క్రొత్తఢిల్లీలోని జాతీయ సహకార అభివృద్ధి మండలి ఆర్థిక సహాయంచేయడానికి సమ్మతించింది. ఈ ఆర్థిక సహాయం ప్రణాళికలో నిర్ణయించిన మొత్తానికి అదనంగా వుంటుంది. గుంటూరు

జిల్లాలోని పొగాకు ఉత్పత్తిదారుల సహాయార్థం ప్రభుత్వం ఒంగోలు తాలూకాలో అమలుపర్చే నిమిత్తం ఒక పైలటు పథకాన్ని మంజూరు చేసింది ఈ పథకం ప్రకారం పొగాకు పండించే రైతులకు ఎకరాకు రూ 200 నుంచి రూ. 250 వరకు ఉత్పత్తి రుణాలు ఇవ్వబడతాయి. ఈ రుణాలు వ్యవసాయ పరపతి సంఘాలద్వారా ఇస్తారు. పొగాకు సేకరణ, పూలింగు, గ్రేడింగు, అమ్మకాల పనిని చేపట్టే గుంటూరుజిల్లా పొగాకు ఉత్పత్తిదార్ల సంఘముద్వారా రైతులు పొగాకు అమ్మడానికి ఒప్పందాలు చేసుకోవడం జరుగుతుంది గోదాముల నిర్మాణం, లారీల కొనుగోలు సిబ్బందికయ్యే వ్యయం వగైరాలకోసం ప్రభుత్వం రూ. 1 లక్ష మొత్తం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ పథకం అమలు పరచబడుతున్నది.

జిల్లా మార్కెటింగ్ సహకార సంఘాలు, ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలు రసాయనిక ఎరువులను సరఫరాచేసే పనిని కొనసాగిస్తూవేవున్నాయి జరుగుతున్న సంవత్సరంలో ఇంతవరకు అవి 2 49 లక్షల మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులను పంపిణీచేశాయి.

సహకార వ్యవసాయం

ప్రస్తావన :

మూడవ పంచవర్షప్రణాళికకు సంబంధించి సవరించిన సహకార వ్యవసాయ కార్యక్రమం ప్రకారం పైలట్ ప్రాజెక్టు ప్రాంతంలో 100 సంఘాలను, పైలట్ ప్రాజెక్టులకు చెందని ప్రాంతాలలో 100 సంఘాలను వ్యవస్థీకరించడానికి వుద్దేశించ బడింది.

మూడవ పంచవర్ష ప్రణాళిక ఆరంభంలో రాష్ట్రంలో 18 సహకార వ్యవసాయ సంఘాలు వున్నాయి.

1962-63, 1963-64 సంవత్సరాలకుగాను ఏర్పాటుచేసిన కార్యక్రమం ప్రకారం 16 పంచాయతీ సమితులకు విస్తరింపచేసేటట్లుగా 10 జిల్లాలలో 10 పైలటు ప్రాజెక్టులను ప్రారంభించటానికిని 1963-64 అంతానికి ప్రతి పైలటు ప్రాజెక్టులో 5 సంఘాలను నిర్వాటుచేయడానికిని ఉద్దేశించబడింది. మూడవ ప్రణాళికాంతానికి వీటిసంఖ్యను 10 కి పెంచాలని కూడా ఉద్దేశించబడింది. 1964-65 కు నిర్ణయించుకున్న లక్ష్యం ప్రకారం పైలటు ప్రాజెక్టులలో 30 సహకార వ్యవసాయ సంఘాలు, పైలటు ప్రాజెక్టుకు చెందని ప్రాంతాలలో 20 సంఘాలను ప్రారంభించాల్సివుంది. ఇంతేకాకుండా పైలటు ప్రాజెక్టు పథకాన్ని మరో 6 జిల్లాలకు విస్తరింపజేయాల్సివుంది.

1964-65 లో ఇంతవరకు పైలట్ ప్రాజెక్టుప్రాంతాలలో 4 సంఘాలు, పైలటు ప్రాజెక్టుకు చెందని ప్రాంతాలలో 12 సంఘాలు వ్యవస్థీకరింపబడినాయి పైలటు ప్రాంతాలలో మరో 6 సంఘాలు, పైలటు ప్రాజెక్టులకు చెందని ప్రాంతాలలో 7 సంఘాలు వ్యవస్థీకరింపబడుతున్నాయి.

30-11-1964 తేదీనాటికి రాష్ట్రంలో 119 సహకార వ్యవసాయ సంఘాలు (10 పైలటు ప్రాజెక్టులలో 46 సంఘాలు, పైలటు ప్రాజెక్టుకుచెందని ప్రాంతాలలో 73 సంఘాలు) వున్నాయి వాటిలో 5091 మంది సభ్యులు వున్నారు. వాటి చెల్లించిన వాటా మూలధనం సుమారు రూ. 2 50 లక్షలు. జమచేసిన భూములుగాని కౌలుకు తీసుకొన్న భూములుగాని మొత్తంమీద యీ సంఘాల క్రింద 18,000 ఎకరాల భూమివుంది.

ఇంతవరకు 50 సంఘాలు వ్యవసాయ పనులను ప్రారంభించాయి. వచ్చే సాగుకాలంలో మరికొన్ని సంఘాలు వ్యవసాయ పనులను ప్రారంభిస్తాయి. 1962-63 లో రూ. 24,200 మొత్తం, 1963-64 లో రూ. 2,71,700 మొత్తం 29 సహకార వ్యవసాయ సంఘాలకు ఆర్థికసహాయం చేయబడింది.

1965-66 లో సహకార వ్యవసాయాన్ని మరింత శీఘ్రంగా అభివృద్ధిపరచే నిమిత్తం మిగతా 4 జిల్లాలకును సహకార వ్యవసాయ పైలటు ప్రాజెక్టు పథకాన్ని విస్తరింపజేయాలని తలపెట్టబడింది. ఈ ఏడు 20 పైలటు ప్రాజక్టు లన్నింటిలోను 45 సంఘాలను వ్యవస్థీకరించాలని సంకల్పించబడింది. వ్యవసాయ సంఘాల ఆర్థిక సహాయం నిమిత్తం 1965-66 బడ్జెటు అంచనాలలో రూ 5.48 లక్షలు కేటాయించబడింది. ఇందులో రాష్ట్ర ప్రణాళికా మొత్తంలోనిది కాక కేంద్రప్రభుత్వం ఇచ్చినవాటా రూ. 4.00 లక్షలుకూడా చేరుతుంది.

1965-66 లో రాష్ట్రంలోని పైలటు ప్రాజెక్టులకు చెందని ప్రాంతాలలో 20 సహకార వ్యవసాయ సంఘాలు వ్యవస్థీకరించడానికి తలపెట్టబడింది. పైలటు ప్రాజెక్టులకు చెందని ప్రాంతాల వ్యవసాయ సంఘాలకు ఆర్థికసహాయం నిమిత్తం 1965-63 బడ్జెటు అంచనాలలో రూ 2 48 లక్షల మొత్తం కేటాయింపు చేయబడింది. ఇందులో రాష్ట్రప్రణాళికా మొత్తంలోనిదికాక కేంద్రప్రభుత్వం ఇచ్చిన వాటా రూ. 1 78 లక్షలు కూడా చేరుతుంది.

ప్రభుత్వ బంజరు భూములు :

ఉప్పల్ సంఘం సూచించిన ప్రకారం 250 ఎకరాలు, అంతకుమించిన ఖండాలలో భూములను ప్రభుత్వం సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలకు కేటాయించింది. 19 బ్లాకులలో విస్తరించివున్న సంఘాలకు చెందిన 1,826 మంది భూమిలేని వ్యవసాయ కూలీలకు సుమారు 9,398 ఎకరాల భూమి లభ్యమైంది. భూవసతిలేని వారితో 22 సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలను నెలకొల్పటానికి నిర్ణయమైంది. ఈ పథకంక్రింద సహకార పద్ధతిమీద సమిష్టి సాగుచేసుకోటానికి రెవిన్యూ అధికార్లు భూములను కేటాయిస్తారు. ఇంతవరకు 10 బ్లాకులలో 14 సంఘాలు నెలకొల్పబడ్డాయి. అందులో ఇప్పటికి 12 సంఘాలు నెల్లూరు, అనంతపూరు, కరీంనగరు జిల్లాలలో రిజిష్టరుచేయబడ్డాయి. మిగతా 10 సంఘాలు త్వరలోనే ప్రారంభం కాగలవని ఆశింపబడుతున్నది.

భూమిలేని బీద వ్యవసాయ కూలీలతో కూడిన ఈ సంఘాల సభ్యులకు వాటా మూలధనం క్రింద ఒక్కొక్కరికి 75 రూపాయలు మంజూరు చేయటానికి వుద్దేశించబడింది. ఇందుకోసం 1964-65 లో రూ 56,000 లు, 1965-66 లో రూ 10,000 లు ఖర్చు చేయటానికి సంకల్పించబడింది.

అమలాపురం ప్రాంతంలోని ఫీల్డు లేబరు సహకార సంఘాలను సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలుగా పునర్వ్యవస్థీకరించడానికి ప్రత్యేక పథకాలు .

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం ప్రాంతంలోని లంకభూములకు చెందిన 202 ఫీల్డు లేబరు సహకార సంఘాలను 1965-66 లో 135 సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలుగా పునర్వ్యవస్థీకరించటానికి ఒక ప్రతిపాదన వున్నది ఈ సంఘాలకు ఆర్థిక సహాయం చేయగలందులకై 1965-66 సాలుసరి ప్రణాళికలో రూ. 1 69 లక్షలు కేటాయించటానికి సంకల్పించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామదాన, భూదాన సహకార సంఘాలకు కేంద్ర పరితి పాదిత ఆర్థిక సహాయ పథకం :

గ్రామదాన భూదాన ప్రాంతాలలోని సహకార సంఘాలకు ఆర్థిక సహాయం చేయటానికై 1963 లో భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక కేంద్ర ప్రతిపాదిత పథకాన్ని రూపొందించి, యిప్పుడు ఏర్పాటై వున్న యీకముందు ఏర్పాటు కాగలవని భావించబడిన సంఘాలను దృష్టిలోవుంచుకొని పథకాలను తయారు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. భూమిని సంఘాలకు అప్పగించడం జరుగగలదనే వుద్దేశంతో గ్రామదాన, భూదాన సహకార సంఘాలు 48 రిజిస్టరు చేయబడ్డాయి. అయినప్పటికీ దానంగా ఇవ్వబడిన భూములు సంఘాలకు బదిలీ చేయడం జరగలేదు. సంఘాల వశమైన భూమి విలువను ఆధారంచేసుకొని రుణం యివ్వబడుతుంది. భూములింకా వశంకాని కారణంగా సంఘాలు రుణాలు పొందే అవకాశం లేకపోతుంది. భూములను సంఘాలపరం చేయటానికి రిజిస్ట్రేషను రుసుం వగైరాల చెల్లింపునుంచి సంఘాలను మినహాయించవలసిన అవసరం వుందని ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలి సూచించింది. దానం చేయబడిన భూముల హక్కులను సంఘాలకు దత్తంచేసే దాన పత్రాల విషయంలో రిజిస్ట్రేషను శాసనంక్రింద చెల్లించవలసిన రిజిస్ట్రేషను రుసుములు, రుణాది సంబంధ సర్టిఫికేట్ల రుసుములు చెల్లించనవసరంలేకుండా పూర్తిగా మినహాయిస్తూ ప్రభుత్వం వుత్తరువులు జారీచేసింది.

సహకార వ్యవసాయములో శిక్షణ:—

సహకార వ్యవసాయ సంఘాలకు చెందిన అధికారేతర కార్యదర్శులకు, సహకార వ్యవసాయానికి సంబంధించిన సిద్ధాంతాలను గురించి, కార్య విధానాలను గురించి 1963 జూను మొదటి తేది నుంచి ఆరు నెలలపాటు శిక్షణ గరపగలందులకై రాజేంద్రనగరులోని గ్రామసేవకుల శిక్షణ కేంద్రంలో సహకార వ్యవసాయ శిక్షణ విభాగం ఒకటి ప్రారంభించబడింది సంఘాలు పంపిన 89 మంది అభ్యర్థులు 1963 నవంబరు 30 నాటికి తమ కోర్సును పూర్తి చేశారు. రాజేంద్రనగరులోని గ్రామ సేవకుల శిక్షణ కేంద్రంలో వసతిలేని కారణంగా శాశ్వతికంగా ఈ శిక్షణ విభాగం పనిని 1963 డిసెంబరు నుంచి హాయిదా

చేయడం జరిగింది ఈ శిక్షణ విభాగంకోసం రాజేంద్రనగరులో శాశ్వాశ్వతిక కట్టడాలను నిర్మించటానికి సంబంధించిన పథకాన్ని ప్రభుత్వం మంజూరుచేసింది. ఈ నిర్మాణపుపని పబ్లికువర్క్స్ (భవనాల విభాగం) చీఫ్ ఇంజనీరుకు అప్పగించ బడింది శిక్షణ విభాగంకోసం 1965 ఏప్రిల్ 1 నాటికి భవనాలు పూర్తి కాగలవని అంచించబడుతున్నది.

గ్రామదాన సర్వోదయ, భూదాన అభివృద్ధి సహకార సంఘాలకు చెందిన అధికారేతర కార్యదర్శులకు ఒక్కొక్క బృందంలో 40 మంది అభ్యర్థులుండేవిధంగా రెండు బృందాలకు ఆగుమాసాలపాటు సహకార వ్యవసాయంలో శిక్షణ గరపటా నికై కడపలో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించటానికి సంబంధించిన పథకాన్ని కూడా ప్రభుత్వం మంజూరుచేసింది. ఈ శిక్షణ కేంద్రం త్వరలోనే ప్రారంభించ బడుతుంది.

ఈ శిక్షణ కేంద్రాలు రెండింటిని నిర్వహించటానికి బోధనా సిబ్బంది ఖర్చులు, స్టయిపెండ్లు, అభ్యర్థులకు తదితరులకు ప్రయాణభత్యంకోసం 1965-66 బడ్జెటు అంచనాలలో భారత ప్రభుత్వంవాటా సుమారు రూ. 90,000 లతో సహా రూ. 1.30 లక్షలు కేటాయించబడింది.

సహకార వ్యవసాయానికి సంబంధించిన మూలసూత్రాలను వ్యవసాయ దార్లకు తెలియపరచటానికై 1964-65లో రూ 8,510 ల ఖర్చుతో 27 గ్రామ స్థాయి శిబిరాలను నిర్వహించటానికి ప్రభుత్వం మంజూరుచేసింది.

వాడకందార్ల సహకార సంఘాలు

ప్రజా ప్రాహుళ్యం కోసం కేంద్ర ప్రతిపాదిత పథకం :

సాధ్యమైనంత మేరకు అత్యవసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే ఉద్దేశంతోను, వాడకపు వస్తువులు సరస ధరలతో సమానంగా పంపిణీ అయ్యేట్లు చూసే ఉద్దేశంతోను పెద్దపెద్ద నగరాలలోను, 50,000 పైబడి జనాభా వున్న పట్నాలలోని ప్రజల సౌకర్యంకోసం కేంద్ర సహకార స్టోర్లను ఏర్పాటుచేసే నిమిత్తం ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించింది.

వ్యవస్థ :

అనుకున్న విధంగా 16 వాడకందార్ల కేంద్ర సహకార స్టోర్లను ఏర్పాటు చేయడం జరిగింది

సభ్యత్వం, వాటా మూలధనం :

కేంద్ర సహకార స్టోర్లలో 1964 మార్చి అంతానికి 14 573 మంది సభ్యులు వున్నారు. ఈ సంఖ్య 1964 నవంబరు ఆఖరయ్యేసరికి 30,826 కు పెరిగింది. పోతే స్టోర్ల నిర్వహణ మూలధనం 30-6-64 నాటికి రూ. 86.75 లక్షలు వుండగా 1964 నవంబరు ఆఖరయ్యేసరికి రూ 43 40 లక్షలకు పెరిగింది. స్టోర్ల అమ్మకాలు ప్రారంభించినప్పటినుండి 1964 నవంబరు అంతమయ్యేసరికి రూ. 215.82 లక్షల వ్యాపారం చేశాయి. 1964 నవంబరులో స్టోర్లు చేసిన మొత్తం నెలసరి

అమ్మకాలు రూ. 25.70 లక్షలు ఈ స్టోర్ల సంఘాలు నానాటికి తమ వ్యాపారాన్ని ఎక్కువ చేసుకుంటున్నాయి.

ప్రభుత్వోద్యోగులకోసం వాడకందార్ల సహకార సంఘాలు :

జిల్లా కేంద్ర పట్టణాల్లోను, విజయవాడలోను ప్రభుత్వోద్యోగుల కోసం వాడకందార్ల స్టోర్లను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం 1962-63 లో ప్రయోగాత్మకంగా ఒక పైలట్ పథకాన్ని మంజూరుచేసింది 1963-64 హైదరాబాదు నగరంలోని మల్లేపల్లి, మలక్‌పేట, ఎర్రమంజిల్ లలో ప్రస్తుతమున్న ప్రభుత్వోద్యోగుల సహకార స్టోర్లకు ఈ పథకంపు సౌకర్యాలు విస్తరించబడ్డాయి.

ప్రస్తుతం ప్రభుత్వోద్యోగుల వాడకందార్ల సహకార సంఘాలు 24 వున్నాయి. 1-12-64 నాటికి ఈ స్టోర్లలో 61,069 మంది సభ్యులున్నారు. కాగా వీటికి చెల్లించిన వాటా మూలధనం రూ. 3.66 లక్షలు. స్టోర్లు సగటున నెలకు రూ. 28 లక్షలవరకు అమ్మకాలు జరుపుతున్నవి. పోతే స్టోర్లు అమ్మకాలు ప్రారంభించినప్పటి నుంచి యింతవరకు రూ. 234 లక్షల మేరకు అమ్మకాలు జరిపాయి.

పారిశ్రామిక కార్మికులకోసం పథకం :

కేంద్ర కార్మిక, ఉపాధి వ్యవహారాల మంత్రిత్వశాఖ 250 కు మించి పని చేసే పబ్లికు, ప్రయివేటు రంగాలందలి సంస్థలలోని పారిశ్రామిక కార్మికులకోసం వాడకందార్ల స్టోర్లను ఏర్పాటు చేయటానికి ఒక పథకాన్ని రూపొందించింది.

మన రాష్ట్రంలో 250 అంతకెక్కువమంది పనిచేస్తున్న సంస్థలు 61 వున్నాయి. ఇంతవరకు 13 సంస్థలు వాడకందార్ల సహకార స్టోర్లను ఏర్పాటు చేసుకున్నాయి. మిగిలిన సంస్థలకు సంబంధించికూడ వాడకందార్ల సహకార స్టోర్లను ఏర్పాటు చేయటానికి లేబరు కమీషనరు తగుచర్యలు తీసుకుంటున్నారు 1964-65 ఆఖరయ్యేసరికి రాష్ట్రంలో 250 మందికి మించి పనిచేస్తూవుండే సంస్థ లన్నిటిని ఈ పథకం క్రిందికి తీసుకరావటానికి సంకల్పించబడింది.

సహకార చక్కెర ఫ్యాక్టరీలు

చెరుకు ఉత్పత్తిదార్లే యజమానులుగా వుంటే కారే నిర్వహించుకునే చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పడంలో సాధించిన విజయం సహకార ప్రపంచంలో చెప్పుకోతగ్గ విశేషం. "సహకార చక్కెర ఫ్యాక్టరీలు, భారతదేశపు దిజ్మండలంపై వెలుగొందే వేగు చుక్కల్లా వున్నాయని సామాజికాభివృద్ధి, సహకార శాఖల కేంద్ర మంత్రి శ్రీ డే అన్నారు. సహకార చక్కెర ఫ్యాక్టరీలను దేశంలో విస్తృతంగా నెలకొల్పడమనేది యిటీవలే ప్రారంభమైనప్పటికీ ఈ రంగంలో ఆంధ్ర దేశమే ప్రధాన స్థానాన్ని పొందింది పటికోప్పాకలోని సహకార చక్కెర ఫ్యాక్టరీ దేశంలోని అన్నిటికంటే అతి పురాతనమైనది.

ఈనాడు రాష్ట్రంలో 8 సహకార చక్కెర ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి. వీటి మొత్తం దినసరి శక్తి 6,350 టన్నులు. అందులో ప్రణాళిక క్రింద ఆమదాల వలస, చోడవరం, పాలకొల్లు, చిత్తూరు, నిజామాబాదులలో ఒక్కొక్కటి 1,000 టన్నుల దినసరిశక్తి గల ఐదు ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి. పోతే ప్రణాళిక

క్రిందగాక పటికొప్పాక, అనకాపల్లి, తునిలలో పనిచేసే మిగతా మూడు ఫ్యాక్టరీల దినసరి శక్తి వరుసగా 1,000, 500, 350 టన్నులు. 1962-63 లో గానుగాడిన చెరుకు 2 62 లక్షల టన్నులుకాగా చక్కెర ఉత్పత్తి 2.60 లక్షల బస్తాలు. 1963-64 లో గానుగాడిన చెరుకు 6 62 లక్షల టన్నులుకాగా చెక్కర వుత్పత్తి 6.13 లక్షల బస్తాలు. 1963-64 లో గానుగాడిన చెరకు, వుత్పత్తి అయిన చక్కెర అంతకుముందు ఏడాది అంటే 1962-63 లో గాను గాడిన చెరకు, వుత్పత్తి అయిన చక్కెరకన్నా రెండురెట్లు అధికంగా వున్నది. ప్రయివేటు ఫ్యాక్టరీలతోసహా రాష్ట్రంలోని మొత్తం ఫ్యాక్టరీల వుత్పత్తిలో సహకార ఫ్యాక్టరీల భాగం 1962-63 లో 15% నుంచి 26% కు పెరిగింది. ఫ్యాక్టరీలు సమర్థవంతంగా పనిచేయటానికై 1964-65 లోను ఆ తదుపరి సంవత్సరాల విషయంలోను అనేక చర్యలు తలపెట్టబడ్డాయి. అందులో ఈ క్రిందవి ప్రధానంగా పేర్కొనదగినవి :

I: వాటా మూలధనాన్ని ఎక్కువ చేయడం, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచటం.

II. కాలహరణాన్ని, వుత్పత్తి చేయడంలో కలిగే నష్టాలను సాధ్యమైనంతవరకు తగ్గించడం ద్వారా క్రషింగు పనిని మెరుగుపరచడం.

III. గానుగాడు కాలం ఎక్కువగా వుండేటట్లుగాను. చక్కెర ఎక్కువగా దిగుబడి అయ్యేట్టుగాను చేయడంకోసం స్వల్పకాలపు చెరకు, దీర్ఘకాలపు చెరుకు రెంటి విషయంలోను నాణ్యతను అభివృద్ధి పరచడం.

IV. నీటి పారుదల సౌకర్యాలను కల్పించడం, రవాణా సౌకర్యాలను ఎక్కువ చేయడం.

V. ఉత్పత్తి వ్యయాన్ని, సాధారణ ఖర్చులను తగ్గించడం.

Vi అర్హమైన కమిటీలను నియమించడం ద్వారా సాంకేతిక సిబ్బందిని ఎంపికచేయడం.

Vii ఎరువుల పంపిణీ, తెగుళ్ళ నివారణ.

Viii పంట పొలాలలో రైతులకు ఎక్కువగా సహాయపడడం.

1964-65 లో 1,000 టన్నుల దినసరి శక్తి గలిగిన ప్లాంట్లు ఒక్కొక్కదాని లక్ష్యం 1.75 లక్షల టన్నులుగా నిర్ణయించబడింది. తక్కువ శక్తి గలిగిన ప్లాంట్ల విషయంలో వాటి లక్ష్యం అందుకు అనుగుణంగా తగ్గించబడింది. సహకార చక్కెర ఫ్యాక్టరీల స్పెషలు ఆఫీసరు ఈ విషయంలో సాధించబడే ప్రగతిని జాగ్రత్తగా గమనిస్తూ వుంటారు. ఇంతవరకు ఈ ఫ్యాక్టరీలన్నీ సక్రమంగానే పనిచేస్తున్నాయి 15-2-65 నాటికి గానుగాడిన చెరకు 6.01 లక్షల టన్నులు కాగా వుత్పత్తి అయిన చక్కెర 4.40 లక్షల బస్తాలు. సీజను ప్రారంభంలో చక్కెర దిగుబడి చాలా తక్కువగా వున్నది. సీజను నడచేకొద్దీ పరిస్థితి మెరుగు కాగలదని ఆశించబడుతున్నది.

చెరకు ధర చెల్లింపు, స్టోర్సు మొదలైన వాటి కొనుగోలు కోసం పెట్టుబడి మూలధనానికి అవసరమైన నిధులను ఫ్యాక్టరీలు ఎక్కువ చేసుకోగలందులకై 6 సహకార చక్కెర ఫ్యాక్టరీలకోసం రూ. 160 లక్షల మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకో లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ హైద్రాబాదుకో హామీ వుండడం జరిగింది.

కొత్త ఫ్యాక్టరీల నిర్మాణం :

సహకార రంగంలో మరికొన్ని చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పటానికి వుద్దేశించబడింది. లైసెన్సులను జారీచేసే విషయం కేంద్ర ప్రభుత్వంవద్ద పెండింగులో వున్నది

ప్రస్తుతమున్న యూనిట్ల విస్తరణ.

ఆమఖాలవలస, చిత్తూరులలోని సహకార చక్కెర ఫ్యాక్టరీల ప్రస్తుతపు దినసరి శక్తి 1000 టన్నుల నుంచి 1,600 టన్నులకు పెండడానికి అవసరమైన లైసెన్సులను జారీచేయడం జరిగింది.

ఇతర సహకార సంఘాలు

సమాజంలోని బడుగు వర్గాల వారి సంక్షేమం కోసం గతంలో తగినంత కృషి జరగలేదని సాధారణంగా భావించబడుతూ వుండేది అందువల్ల సమాజంలోని వివిధ బడుగు వర్గాలవారి అవసరాలకు తగినట్లుగా చర్యలు తీసుకోబడ్డాయి. వాటిలో ముఖ్యంగా చేర్కొదగింది-లేబరు కాంట్రాక్టు సంఘాలు, రిక్షా నడిపే వారి సంఘాలు, రజకుల సహకార సంఘాలు, టెక్స్టల సహకార సంఘాలు, టాక్సీడ్రైవర్ల సహకార సంఘాలు, సహకార ముద్రణాలయాలు, సరుకు రవాణా సంఘాలు, పాటిబెల్లం ఉత్పత్తిదార్ల సంఘాలు, వీటన్నిటిని పటిష్ఠం చేయడం, వ్యవస్థీకరించడం.

లేబరు కాంట్రాక్టు సంఘాలు :

లేబరు కాంట్రాక్టు, కన్స్ట్రక్షను సంఘాలకు సంబంధించి 1962 లో వాగ పూరులో జరిగిన అఖిల భారత సదస్సులో లేబరు కాంట్రాక్టు సహకార సంఘాలకు వివిధ మినహాయింపులకు సిఫారసుచేస్తూ తీర్మానంచేయబడి, ఆ తీర్మానాలను అమలుపరచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. ఎందుచేతనంటే సమాజంలోని బడుగు వర్గాల వారికి లాభదాయకమైన ఉద్యోగాలను కల్పించడంలో లేబరు కాంట్రాక్టు సంఘాలను ఏర్పాటుచేసే కార్యక్రమం విశిష్ట పాత్ర వహిస్తుంది.

ఈ సంవత్సరంలో 18 ప్రైమరీ లేబరు కాంట్రాక్టు సహకార సంఘాలు, ఒక సమాఖ్య సంఘం ఏర్పాటు చేయబడినాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 284 ప్రైమరీ లేబరు కంట్రాక్టు సహకార సంఘాలు, రెండు సమాఖ్య సంఘాలు పని చేస్తున్నాయి.

1964-65 లో ప్రైమరీ లేబరు కాంట్రాక్టు సహకార సంఘాలకు, జిల్లా స్థాయి సమాఖ్య సంఘానికి నిర్వహణ మూలధన రుణాలు, వాటా మూలధన రుణాలు, మేనేజీరియల్ సబ్సిడీ, పరికరాలను కొనడం కోసం సబ్సిడీ రూపంలో రూ. 6.80 లక్షల మేరకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

ఈ సంఘాలను పెంపొందింపజేయడం కోసం 1965-66 వార్షిక ప్రణాళికలో రూ. 6.78 లక్షల మొత్తం కేటాయించబడింది. మరో ప్రైమరీ లేబరు కాంట్రాక్టు సహకార సంఘాలను, ఒక జిల్లా స్థాయి సమాఖ్య సంఘాన్ని ఏర్పాటు చేయడానికి తలపెట్టబడింది.

రిక్షాలు నడిపేవారి సహకార సంఘాలు.

రిక్షాలు నడిపేవారి సహకార సంఘాలను ఏర్పాటుచేసే పథకం ప్రప్రథమంగా 1962-63 లో ప్రవేశపెట్టబడింది. ఆ సంవత్సరంలో నాలు సంఘాలు ఏర్పాటు చేయబడినాయి. ఆర్థిక సహాయం క్రింద రూ 0.74 లక్షల మొత్తం కేటాయించబడింది.

1963-64 లో మరో ఐదు సంఘాలు ఏర్పాటుచేయబడినాయి. రూ 2.96 లక్షల మేరకు ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.

1964-65 లో రూ 2.58 లక్షల కేటాయింపు చేయబడింది. ఆరు క్రొత్త సంఘాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించడం జరిగింది తదనుసారంగా ఈ సంవత్సరంలో ఆరు క్రొత్త సంఘాలు ఇదివరకే ఏర్పాటు చేయబడినాయి. రూ. 2.58 లక్షల మేరకు ప్రభుత్వంవారు వీటికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. అంతేకాక, ఒక్కొక్క సంఘానికి సహకార సంఘాల బ్యూనియరు ఇనస్పెక్టరును కూడ నియమించడం జరిగింది ఆ సంఘాలు ఆ ఇనస్పెక్టరు జీత భత్యాలకయ్యే ఖర్చును భరించాల్సిన అవసరం లేదు.

1965-66 వార్షిక ప్రణాళికలో రూ. 1.21 లక్షల మొత్తాన్ని కేటాయించడానికి ఉద్దేశించబడింది. ఆరు క్రొత్త సంఘాలస్థాపన లక్ష్యంగా నిర్ణయించాలని సంకల్పించబడింది.

రజకుల సహకార సంఘాలు :

రజకుల సహకార సంఘాలను ఏర్పాటుచేసే పథకం మొదట 1964-65లో చేపట్టబడింది.

వార్షిక ప్రణాళికలో రూ. 0.68 లక్షల మొత్తం కేటాయించబడింది. మూడు సంఘాలను ఏర్పాటుచేయడానికి నిర్ణయించబడింది. తదనుసారంగా మూడు సంఘాలు ఏర్పాటుచేయబడినాయి. రూ. 0.68 లక్షల మొత్తం మేరకు ప్రభుత్వంవారు ఆర్థిక సహాయాన్ని మంజూరుచేశారు. 1965-66 లో మూడు సంఘాలు స్థాపన లక్ష్యంగా నిర్ణయించడానికి సంకల్పించబడింది. క్రొత్తగా

ఏర్పాటు చేయబోయే క్రొత్త సంఘాలకు, ఇదివరకే ఏర్పాటైవున్న సంఘాలకు సంబంధించి 1965-66 లో రూ. 0 81 లక్షల మొత్తాన్ని ఖర్చుచేయడానికి ఉద్దేశించబడింది.

బెస్తల సహకార సంఘాలు .

(ఏ) 1964-65 లో సెంట్రల్ డెల్టా బెస్తల కేంద్ర సహకార సంఘం (కోవసీమ) కు వాటా మూలధన విరాళం క్రింద రూ. 1 50 లక్షల మొత్తం మంజూరుచేయబడింది. అందుకుగాను 1965-66 బడ్జెటులో రూ. 2.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

(బి) మాచర్లలో ఒకటి, హైదరాబాదులో ఒకటి మొత్తం రెండు బెస్తల ఎపెక్స్ సహకార సంఘాలలో పనిచేస్తున్న సిబ్బంది ఖర్చును భరించడానికి; బెస్తల సహకారసంఘాలకు బుణం క్రింద రూ. 18,000 ల మొత్తాన్ని మంజూరు చేయడానికిగాను 1964-65 వార్షిక ప్రణాళికలో రూ. 0.86 లక్షల మొత్తం కేటాయించబడింది.

1965-66 లో రెండు బెస్తల ఎపెక్స్ సహకార సంఘాలతోనూ పనిచేసే సిబ్బంది ఖర్చులను భరించడం కోసం 1965-66 వార్షిక ప్లానులో రూ. 16,000ల మొత్తాన్ని కేటాయించడానికి సంకల్పించబడింది.

టాక్సీడ్రైవర్ల సహకార సంఘాలు .

టాక్సీడ్రైవర్ల సహకార సంఘాలను ఏర్పాటుచేసే పథకం 1964-65 లో చేపట్టబడింది. ఇంతవరకు ఒక సంఘం ఏర్పాటుచేయబడింది. 1964-65 లో దానికి రూ 1.97 లక్షల మేరకు ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.

1965-66 లో మరో సంఘాన్ని ఏర్పాటుచేయడానికి తలపెట్టబడింది. ఏర్పాటు చేయబోయే క్రొత్త సంఘానికి, 1964-65 లో ఇదివరకే ఏర్పాటుచేయ బడిన సంఘానికి ఆర్థిక సహాయం క్రింద 1965-66 బడ్జెటులో రూ. 1.99 లక్షల మొత్తం కేటాయించబడింది.

సహకార ముద్రణాలయాలు :

1964-65 వార్షిక ప్రణాళికలో 4 సహకార ముద్రణాలయాలకు ఆర్థిక సహాయం చేయడం కోసం రూ. 0.52 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ మొత్తంలో రూ. 33,000 లు మంజూరుచేయడం జరిగింది. మిగిలిన రూ. 18,000 లమొత్తాన్నికూడ ఆ సంవత్సరంలో ఖర్చుపెట్టడానికి సంకల్పించడం జరిగింది.

1965-66 లో మరో రెండు సహకార ముద్రణాలయాలను ఏర్పాటు చేయడానికి తలపెట్టబడింది. అంతేకాక 1964-65 లో ఆర్థిక సహాయంపొందిన సంఘాలకు మేనేజీరియల్ సహాయం కొనసాగించడానికికూడ ఉద్దేశించబడింది.

ఇందుకుగాను 1965-66 బడ్జెటులో రూ. 0.34 లక్షల మొత్తం కేటాయించ బడింది.

సరకు రవాణా సహకార సంఘం :

భారత ప్రభుత్వంవారు తలపెట్టిన పై లెటు పథకంలో సూచించిన అంశాల పైనను, కేరళ సరకు రవాణా సహకార సంఘాన్ని దృష్టిలో ఉంచుకొని సరుకు రవాణా సహకార సంఘాన్ని ఏర్పాటుచేసే పథకాన్ని 1965-66 లో చేపట్టడానికి ఉద్దేశించబడింది. ఇందుకుగాను 1965-66 బడ్జెటు అంచనాలలో రూ. 1000 ల నామమాత్రపు కేటాయింపు చేయడానికి సంకల్పించబడింది.

గీత పనివారల సహకార సంఘాలు :

తెలంగాణా ప్రాంతంలోని గీత పనివారికి సహాయం చేసే ఉద్దేశంతో, తెలంగాణా ప్రాంతంలోని గీత పనివారల సహకార సంఘాలకు నిర్వహణ మూలధనం రుణాలక్రింద ప్రభుత్వం వారు 19-12-1964 తేదీగల ఆహార వ్యవసాయ శాఖవారి మిస్. నెం. 2919 జి.ఓ. లో రూ. 5.00 లక్షల మొత్తాన్ని మంజూరుచేశారు. నిరుపేదలైన గీతపనివారు ఈ సంఘాలలో సభ్యులుగా ఉంటారు. ఈ రుణాలను బహిరంగంగా వేలం వేయకుండా, సగటు గుత్తనుబట్టి కల్లు గీయడానికిగాను వారికి ఎక్సైజు కాంట్రాక్టులు ఈయడం జరిగింది. ఆ సంఘాలు ఎక్సైజు శాఖకు బయానా పైకం, మొదట చెల్లించే డిపాజిట్లు, చెట్ల పన్నులు మొదలగు వాటిని చెల్లించడానికి వీలు కల్పించడం కోసం 5.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

1965-66 లో కూడ యింతే మొత్తాన్ని కేటాయించడానికి సంకల్పించ బడింది.

సహకార శిక్షణ, విద్య

సహకార శిక్షణ :

1964-65 లో రూ. 7.00 లక్షల కేటాయింపుతో నాలుగు అనధికారసంస్థల ద్వారాను, సహకార శాఖకుచెందిన ఒక సంస్థద్వారాను ఈ పథకంయొక్క అమలు కొనసాగుతున్నది. శిక్షణకాలం నాలుగు అనధికారసంస్థలలోను 11మాసాలుకాగా హైదరాబాదులోని కేంద్ర సహకార సంస్థలలో ఒకసంవత్సరం. మొత్తం నాలుగు సంస్థలలోనుబోధించే పాఠ్యాంశాలు పవంచే ప్రిన్సిపిల్స్ఆఫ్ కో-ఆపరేషన్ కో-ఆపరేటివ్ లా, బ్యాంకింగ్, రూరల్ ఎకానమిక్స్, ఆడిటింగ్, బుక్-కీపింగ్, పంచాయతీరాజ్, సెక్రటేరియట్ ప్రాక్టీసు. ఐదు సంస్థలలోని బోధనా సిబ్బంది, ఇతర సిబ్బంది ఖర్చును సంస్థలు భరించ నవసరము లేకుండా ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సంబంధించి ఏటేటా అయ్యే వ్యయంలో సగం మొత్తాన్ని

భారత ప్రభుత్వం భరిస్తుంది 1964-65 లో మొత్తం ఐదు సంస్థలలోను కలిసి 687 మంది జూనియరు సిబ్బంది శిక్షణ పొందుతున్నారు.

సభ్యుల విద్యా పథకం :

సహకారోద్యమంలో అనధికార్ల విద్యా పథకం 40 సంచార యూనిట్ల ద్వారా రాష్ట్రంలో 1964-65 లో కూడ అమలు పరచడం జరుగుతున్నది. ప్రతి యూనిటు ఒక ఎడ్యుకేషను ఇన్స్పెక్టరు అజ్మాయిషీలో ఉంటుంది.

1964-65 లో 11,842 మంది అనధికార్లు శిక్షణ పొందారు. 1964-65లో ఆ పథకానికి రూ 1.75 లక్షల మొత్తం కేటాయించ బడింది. డిప్యూటీ రిజిస్ట్రారు-అభివృద్ధి అధికారి, ఆయన సిబ్బంది, 40 మంది ఎడ్యుకేషనల్ ఇన్స్ట్రక్టర్ల ఖర్చును పూర్తిగా భారత ప్రభుత్వమే భరించింది.

ఈ పథకంకోసం 1965-66 లో రూ. 2 77 లక్షల మొత్తం కేటాయించ బడింది. సంచార యూనిట్లను 40 నుండి 60 కి పెంచడానికి సంకల్పించబడింది. సభ్యులు విద్యా పథకం శాలూకు సమాచారాన్ని ప్రచురించడంకోసం కేటాయింపుకూడ చేయబడింది

రాష్ట్ర సహకార యూనియనుకు సహాయం .

1964-65 లో ఆంధ్రరాష్ట్ర సహకార యూనియనును హైదరాబాదు కేంద్ర సహకార యూనియనును పటిష్టం చేయడంకోసం మేనేజీరియల్ సబ్సిడీ క్రింద మొదటి యూనియనుకు రూ. 13,000 లు, రెండవ యూనియనుకు రూ. 10,000 లు మంజూరు చేయడం జరిగింది.

నిధుల కొరతవల్ల 1965-66 లో ఈ పథకాన్ని విరమించడం జరిగింది.

సదస్సులు, అధ్యయన పర్యటనలు, బహుమతులు

రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోను సహకార సదస్సులను ఏర్పాటు చేయడంకోసం ఆంధ్రరాష్ట్ర సహకార యూనియనుకు, హైదరాబాదు కేంద్ర సహకార యూనియనుకు రూ. 17.000 ల మొత్తం కేటాయించ బడింది. సహకార కార్యకర్తలు అనేక సంగతులను స్వయంగా చూసి తెలుసుకొనడం కోసం 1964-65 లో రూ. 34,000 ల కేటాయింపుతో అంతర్ జిల్లా, అంతరాష్ట్ర పర్యటనలు నిర్వహించ బడుతున్నాయి.

1964-65 లో ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలుకూడ నిర్వహింప బడుతున్నాయి. గెలుపొందిన వారికి బహుమతుల నీయడంకోసం రూ 9,000 ల మొత్తం కేటాయించ బడింది.

ఆడిట్ విస్తరణ

1964, ఆంధ్రప్రదేశ సహకార సంఘాల చట్టపు నిబంధనల క్రింద సహకార సంఘాలను ఆడిటు చేసే చట్టబద్ధమైన విధి చీఫ్ ఆడిటరుది. ఆయన రిజిస్ట్రారుయొక్క సాధారణ పర్యవేక్షణ, నియంత్రణల క్రింద పని చేస్తారు. ఆయన 1964 నవంబరులో పదవి స్వీకారం చేశారు. 1965-66 లో చెప్పుకోదగ్గ అభివృద్ధి సాధించబడుతుందని భావించ బడుతున్నది.

ఏకీకృత సహకార సంఘాల చట్టం అమలు

1964, ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల చట్టం (1964 లో 7 వ చట్టం) దానిక్రింద చేయబడ్డ నియమావళి 1-8-1964 నుంచి అమలులోకి వచ్చాయి.

సహకార శాఖ డిమాండు :

సహకారశాఖ డిమాండు మొత్తం రూ. 2,20,78,000 లు. ఆ డిమాండు స్థూలంగా ఈ దిగువ వర్గీకరించబడింది :—

1.	సహకార పరపతి, మార్కెటింగు, వ్యవసాయ, పశుగణ వగైరాల అభివృద్ధి చేసేత పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన మూడవ పంచవర్ష ప్రణాళిక పథకాలు	రూ. 1,82,22,500
2.	హెడ్ క్వార్టర్స్ సిబ్బంది, జిల్లా సిబ్బంది, రిజిస్ట్రేషను సదుపాయాలు మొదలైనవాటి కయ్యే ప్రణాళికేతర వ్యయం	88,55,500
		2,20,78,000

ఇతర డిమాండ్లక్రింద సహకార సంఘాలకు కేటాయింపు :

పై మొత్తంకాక, సహకార సంఘాలకు వాటా మూల ధనం విరాళాల రూపంలో సహాయం చేయడానికి పెట్టుబడి ఖర్చు, అప్పులు, అడ్వాన్సులకు సంబంధించిన ఇతర డిమాండ్ల క్రిందకూడా కేటాయింపు చేయబడింది.

సహకారోద్యమం ప్రజాయత్తమైన ఉద్యమం. ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ఈ ఉద్యమం ప్రముఖపాత్ర వహించవలసి వున్నది. సహకారోద్యమానికి సంబంధించిన సమస్త సాధన సంపత్తులను సమీకరించి జాతి శ్రేయస్సు కోసం వాటిని వినియోగించుకొనేటందుకు సహకార సంస్థల కృషిని సక్రమంగా సమన్వయ పరచడం ఎంతైనా అవసరం

APPENDIX

NOTE ON THE WORKING OF THE CO-OPERATIVE DEPARTMENT AND THE MAIN TRENDS OF THE CO-OPERATIVE MOVEMENT IN ANDHRA PRADESH DURING 1964-65

The Five-Year Plans, which seek to rebuild rural India and secure balanced and rapid economic development have emphasized the paramount importance of Co-operative method for implementation of developmental schemes in the field of production, marketing and processing. This is because the Co-operative Movement offers the most suitable agency for economic development along democratic lines. The role of co-operation in a developing economy and the objective of co-operative development programme have been steadily enlarged with each plan. The Co-operative movement has come to occupy a prominent place in the social and economic regeneration of our country and the co-operative movement in Andhra Pradesh has made striking progress in this regard and has progressively assumed a multiphased and multisided character. The Co-operative principle has been extended to the organisation of economic and socio-economic functions and activities. This trend will necessarily persist in the coming years. There are today in Andhra Pradesh nearly 30,000 co-operative societies of all types with a membership exceeding 39 lakhs with a working capital of about Rs. 200 crores as against 24,856 co-operative societies, 33 lakhs of members and working capital of the order of Rs. 130 crores at the beginning of the Third Five Year Plan.

Agricultural Credit.

Programme and progress.

The progress made in the field of agricultural credit has been significant. At the end of the 2nd Plan there were 14,000 primary agricultural credit societies in the State covering 84% of the villages with a membership of 15 89 lakhs representing 25% of the total rural population in the State. The short and medium term loans issued to agriculturists for seasonal agricultural operations (excluding produce loans was progressively stepped up from about Rs. 5 crores in 1955-56 to 16 50 crores in 1960-61 and Rs. 22 crores by 1963-64. The share capital and deposits held by all the 14,000 primary agricultural credit societies at the end of the 2nd Plan period amounted to Rs. 408 lakhs and Rs. 87 lakhs respectively

